సాహితి
గత వారం మొత్తాలపై సమీక్ష
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 255, పేజీలు : 10+4 వెల : 6.50

**రామమందిరం ప్రాణప్రతిష్ఠ రోజున అయోధ్య రావొద్దు: ట్రస్టు**

**హాలీవుడ్ హీరో మైఖేల్ డగ్లస్‌కు సత్యజిత్‌రే అవార్డు**

5లో



## విద్యాసంస్థలకు నేటి నుంచి దసరా సెలవులు

### 3,295 అధ్యాపక పోస్టుల భర్తీ: మంత్రి బొత్స

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించినట్లు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 14వ తేదీ నుంచి ఈనెల 25వరకు ఈ శెలవులు కొనసాగుతాయన్నారు. రాష్ట్రంలో 3,295 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తున్నామని తెలిపారు. మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాత్మకమార్పులు తీసుకుని ≫2



## 26 నుంచి ఉత్తరాంధ్ర మంత్రుల బస్సు యాత్ర

**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరా ంధ్రలో తొలివిడత బస్సు యాత్ర అక్టోబర్ 26 నుంచి 9వరకు ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం నుంచి మొదలవుతుందని విజయనగరం జిల్లా గజపతినగరంలో 27న, 28న భీమిలి, 30న పాడేరులో, 31న శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో బస్సు యాత్ర సమావేశం జరుగుతుందని వైసీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి తెలిపారు. రాజ్యాధికారం అన్ని వర్గాలకు అందించాలన్న ధ్యేయతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని అన్ని ప్రధాన పదవులు వెనుక బడిన వర్గాలకు కేటాయించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, చంద్రబాబు ఆరోగ్యం గురించి ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని బాబు కుటుంబ సభ్యుల సూచనలు కోర్టు పరిగణలోకి తీసుకుంటే ఆచరిస్తాం అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక బస్సుయాత్ర 26న ఇచ్ఛాపురం, 27న గజపతి ≫2



## ఇక వైఎస్సార్ రంగస్థల పురస్కారాలు

### ఎన్టీఆర్ పురస్కారాలు కొనసాగుతాయి: పోసాని

**విజయవాడ.అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నాటక రంగం ప్రోత్సహానికి, అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న రంగస్థల సమాజాలకు. పరిషత్‌లకు ఈ ఏడాది నుంచి వైఎస్సార్ రంగస్థల పురస్కారం కింద రూ.5లక్షల నగదు బహుమతిని ఇవ్వాలని సీఎం జగన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఏపీ చలనచిత్ర, నాటక. టీవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాటకరంగ కళాశాలల కుఅందించే పురస్కారాలు కొనసా ≫2

## దేశంలో కరోనా తాజా కేసులు-37

5లో



శుక్రవారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతున్న కోస్తాజిల్లాల జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్

# చంద్రబాబు పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు..

రోజుకు 3సార్లు వైద్య పరీక్షలు

భద్రతా లోపాలున్నాయనే వార్తలు నమ్మొద్దు

హైప్రొఫైల్ ఖైదీకి ఇచ్చే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

ఆయన కదలికలు సీసీటీవీలో రికార్డు

దుష్ప్రచారం చేసే వారిపై తగిన చర్యలు

కోస్తా జిల్లాల జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్య, భద్రత విషయంలో అప్రమత్తంగా ఉంటూ అన్ని చర్యలు తీసుకుంటున్నామని కోస్తా జిల్లాల జైళ్ల శాఖ డిఐజీ రవికిరణ్ స్పష్టం చేశారు. శుక్రవారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన పలు అంశాలను వివరించారు. చంద్రబాబు నాయుడుకు సంబంధించి భద్రత విషయంలో ఎటువంటి అనుమానాలు అక్కర్లేదన్నారని డిఐజీ రవికిరణ్ పేర్కొన్నారు. మొదటి నుంచి హైప్రొఫైల్ ఖైదీకి ఇచ్చే అన్ని సౌకర్యాలు చంద్రబాబుకు ఇస్తున్నామని స్పష్టం చేశారు. 24/7 చంద్రబాబు నాయుడుకు ఒక హెడ్ వార్డర్, ఆరుగురు వార్డర్లతో స్నేహ బరాక్ వద్ద భద్రత ఏర్పాటు చేశామన్నారు. వీరంతా నిరంతరం అందుబాటులో ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడుకు వచ్చే ఆహారం, ఇతర అంశాలను తనిఖీ చేసి అందించేందుకు ఒక జైలర్ స్థాయి అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. బయట నుంచి వచ్చిన భోజనాన్ని పరీక్షించి మరీ లోపలికి పంపుతున్నామని స్పష్టం చేశారు. ఎస్పీ సలహా, సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చంద్రబాబు ఆరోగ్యపరిస్థితి బాగానే ఉందని వెల్లడించారు. జైలులో ఉన్న ≫2

# అందరికి 'ఆరోగ్య సురక్ష'



రాష్ట్రంలో ఇప్పటి వరకు 5216 సురక్ష క్యాంపులు

ఎటువంటి వ్యాధి చికిత్సకైనా ప్రభుత్వం భరోసా

ప్రకాశం జిల్లాలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్

విజయవాడ, గుంటూరు, విశాఖలో పిల్లల ఆస్పత్రులు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అంటే అవగాహన లేని వ్యక్తి ఉండకూడదని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆరోగ్యశ్రీ చికిత్సల కోసం వెళ్లే రోగులకు ప్రయాణ చార్జీలు కుడా ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి ఫోన్లోను ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్లోడ్ చేయాలన్నారు. దీంతో పథకం పర్యవేక్షణ సులభతరం అవుతుందన్నారు. ఎటువంటి ప్రాణాంతక వ్యాధికి చికిత్స అవసరమైన అది జగనన్న ప్రభుత్వం అందిస్తోందనే భరోసా ప్రతి ఒక్కరి ఇవ్వాలన్నారు. క్యాన్సరో, గుండె జబ్బో, బోన్ మ్యారోనో మరేదైనా ప్రమాదకరమైన వ్యాధికైనా ప్రభుత్వం ఎంత ఖర్చయిన భరించి వైద్యం అందిస్తుందన్నారు. మన రాష్ట్రంలోనే కాక, పక్క రాష్ట్రాల్లోని ఆస్పత్రులను అందుబాటులో ఉంచుతుందన్నారు. వైద్యఆరోగ్యశాఖపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి విశేషస్పందన లభిస్తోందన్నారు. ఈ నెల 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 1,22,69,512 కుటుంబాలపై ఆరోగ్యసిబ్బంది సర్వే చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తంగా 3,17,65,600 మంది ఆరోగ్య సిబ్బంది కవర్ చేసినట్లు వివరించారు. జగనన్న ఆరోగ్యసురక్ష పరిధిలో క్యాంపులకు స్పెష లిస్టు వైద్యులను పంపే విషయంలో మరింత శ్రద్ధను వహించాలన్నారు, ప్రతి క్యాంపుకు తప్పని సరిగా నలుగురరు వైద్యులు వెళ్లాలన్నారు. అందులో ఇద్దరు స్పెషలిస్టులు ఉండేలా చూడాలన్నారు. దీనికి తగినట్లుగా స్పెషలిస్టులను అందుబాటులో ఉంచేలా చూసుకోవాలన్నారు అలాగే పరీక్షలు చేసేటప్పుడు మరింత నిర్ధారణ కోసం అదనపు పరీక్షలు కుడా చేసి, సరైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 5216 ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో తీవ్ర ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించామన్నారు. వారికి అవసరమైన వైద్యం చేయిస్తామన్నారు. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తామన్నారు. రోగికి నయం అయ్యేంత వరకు విలేజీ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికి చేయూతనిస్తామన్నారు. ఇందులో ప్రజాప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తామన్నారు, మొత్తం 5 ధశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. మొదటి దశలో వాలొంటీర్లు. గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళ్ళి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు. రెండో దశలో ఏఎన్ఎంలు, సీహెచ్‌దవోలు, ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్ళి పరీక్షలు చేయడానికి వెళ్తారు. ఆరోగ్యశ్రీపై అవగాహన కల్పిస్తారన్నారు. మూడో దశలో వాలంటీర్లు. గృహసారధులు, ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాటు, తేదీ. వివరాలు తెలియ చేస్తారన్నారు. నాలుగో దశలో క్యాంపులను ఏర్పాటు చేసామన్నారు, వీటికి మంచి స్పందన వచ్చిందన్నారు. ఐదో దశలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి నయం అయ్యేంత వరకు చేయూత నిస్తా రని వివరించారు. ఏఎన్ఎం/సిహెచ్ఓల ఇం టింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషదాలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధుల ≫2

## టిడిపివి ప్రయోజనం లేని వ్యూహాలు

### -ఎంపి విజయసాయిరెడ్డి

6లో

# లోకల్, నాన్‌లోకల్ మధ్య యుద్ధం

పురందేశ్వరి, పవన్ అంతా ఎన్ఆర్ఎలే

చంద్రబాబు ఇంట్లో కంటే జైల్‌లోనే ఆరోగ్యంగా ఉన్నారు: మంత్రి అమర్‌నాథ్



**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, జననేత నేత పవన్ కళ్యాణ్, ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ , టీవీ 5 యాజమాన్యాలు నాన్ రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఏ) అని, వీరంతా పక్క రాష్ట్రాల్లో ఉంటూ, ఈ రాష్ట్రం పై అనుక్షణం విషం చిమ్ముతున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమరనాథ్‌లు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేసే క్రమంలో సీఎంతో సహా పలువురు అధికార్లకు అవసరమైన నివాసగృహాలు సమకూర్చేందుకు ప్రభుత్వం కమిటీని నియమించిందని, అప్పటినుంచి కొన్ని పత్రికలు, చంద్రబాబునాయుడు మీడియా ఛానల్స్ ఉత్తరాంధ్రపై విషం చిమ్ముతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవి ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. ఈనాడు పుట్టింది విశాఖలోని వ్యాపార కార్యకలాపాలను విస్తరించింది ఈ ప్రాంతంలోనే, తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా రామోజీరావు వ్యవహరిస్తున్నారని, అమరావతిలో ఆయన పెట్టిన పెట్టుబడులు ఎక్కడ దెబ్బ తింటాయో అన్న బాధతో ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారని ఆరోపించారు. అధికార వికేంద్రీకరణతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని సీఎం భావిస్తుంటే, రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో లోకల్, నాన్‌లోకల్ మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. నాలుగున్నరేళ్లుగా చంద్రబాబు ఎప్పుడైనా ఈ రాష్ట్రంలో ఉన్నారా? ప్రతిపక్ష నాయకుడిగా ఈ రాష్ట్రంలో ఉండాల్సిన బాధ్యత ఆయనకు లేదా? మంత్రి ప్రశ్నించారు. పోనీ 2014ఆయన సీఎంగా ఉన్నప్పుడు కూడా రాష్ట్రంలో లేరని 300 కోట్ల రూపాయలతో జూబ్లీ హిల్స్‌లో నిర్మించిన ప్యాలెస్‌లోనే కాలం గడిపారన్నారు. రాష్ట్రానికి చెందినవారైతే కుప్పంలోనే అయినా ఆయన ఇల్లు కట్టుకునే వారు కదా? అని ఆయన అన్నారు. దీన్ని బట్టి ఆయన నాన్ రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఏ) అని చెప్పడానికి ఇంకేం కావాలని మంత్రి ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాల నుంచి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో నివాసం ఉన్నారా? చంద్రబాబుకు అవసరం వచ్చినపుడు ఏపీకి వస్తారని, ఆయనకు రాజకీయంగా ఉపయోగపడేందుకు అప్పుడప్పుడు చుట్టపుగా ఏపీకి వచ్చి తిరిగి వెళ్లిపోతున్నారన్నారు. గాజువాక నుంచి పోటీ చేసినపుడు తాను గెలిచినా ఓడినా గాజువాక ప్రజలతో ఉంటానని చెప్పిన పవన్ కళ్యాణ్ ఓడి పోయాక ఎన్నిసార్లు గాజువాక వచ్చారని ఆయన ప్రశ్నించారు. పురందేశ్వరీ ఈ ≫7



## 'క్వాష్'పై సుప్రీం విచారణ 17కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్‌లో తెలుగుదేశం పార్టీ నేత నారా చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ నెల 17కి వాయిదా వేసింది. ఈ కేసులో శుక్రవారంకూడా భారత అత్యున్నత న్యాయస్ధానంలో సెక్షన్17ఏ చుట్టూనే చంద్రబాబు, సీఐడీ తరపు న్యాయవాదుల నడుమ వాదనలు తీవ్రస్థాయిలో సాగాయి. చంద్రబాబుపై రాజకీయ కక్షసాదింపు చర్యతోనే సీఐడీ కేసు నమోదు చేసిందని ఆయన తరపున న్యాయవాది సిద్దార్ లూథ్రా వాదించారు. సవరించిన చట్ట నిబంధనల నుంచి ఈ కేసులో చంద్రబాబుకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందని స్పష్టం చేసారు. ఈ కేసులో న్యాయస్థాన ం నిర్ణయం కీలకమైందని, తాత్సర్యం చేయకుండా తీసుకోవాలన్నారు. స్కిల్ కేసు విచారణకు ఫైబర్‌నెట్ కేసుతో సంబంధం ఉందన్నారు. మరో కేసులో చంద్రబాబును 16న విజయవాడ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టేందుకు వారెంట్ తీసుకున్నారని కోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. కేసులపై కేసులు పెట్టి తమను సర్కస్ చేయిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇక్కడ కూడా 17ఏను ఛాలెంజ్ చేస్తున్నారా? అని లూథ్రాను జస్టిస్ త్రివేది ప్రశ్నించగా అవును 17ఏ ప్రతి చోటా వర్తిస్తుందని లూథ్రా తెలిపారు. అంటే నేరశోధన నివేదికలు, ఇతరంశాలు, ఆధారాలున్నా, 17ఏని వర్తించి కేసులు క్వాష్ చేయాలనే వాదన సరైనదేనా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. 17ఏ సెక్షన్ ఇదే చెబుతుందనే స్థిర అభిప్రాయంతో ఉన్నారా అని ధర్మాసనం న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్‌బేలా ఎం, త్రివేది ప్రశ్నించారు. సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు విన్పిస్తూ ≫2

## అంగళ్లు ఘటనలో బాబుకు ముందస్తు బెయిలు

2లో

నవరాత్రి బ్రహ్మోత్సవాలకు

# తిరుమల సిద్ధం

**రేపటి నుంచి వాహనసేవలు, నేడు అంకురార్పణతో శ్రీకారం**



**తిరుమల, అక్టోబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి నవరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సకల ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం ఇప్పటికే తిరుమలగిరులను సర్వాంగసుందరంగా విద్యుద్దీపాలతో, పుష్పాలతో అలంకరించారు. భక్తులను స్వాగతిస్తూ స్వాగత తోరణాలు సిద్ధం చేశారు. వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తొలి ఘట్టంగా శనివారం రాత్రి అంకురార్పణతో మొదలుకానున్నాయి. సకలదేవతలను ఆహ్వానిస్తూ తిరుమలేశుని సర్వసేనాధిపతి విశ్వక్సేనులవారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూ ఆలయంలోనికి చేరుకుంటారు. దీంతో నవరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం పడుతుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, అవరోహణం ఉండవు. తొలివాహనంగా ఆదివారం రాత్రికి పెద్దశేషవాహన సేవతో మొదలై చివరగా అక్టోబర్ 23వతేదీ సోమవారం ఉదయం చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఆలయ మాఢవీధుల్లో భక్తుల మధ్య భగవంతుని వాహనసేవలు నిర్వహిస్తుండటంతో దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు తిరుమ లకు చేరుకో నున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి ధర్మ కర్తల మండలి ఛైర్మన్ భూమన కరుణా కర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అధికారయంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢ వీధుల్లో ఉండే భక్తులకు గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాలు, మజ్జిగ, వైద్యసేవలు అన్నీ అందుబాటులో ఉంచారు. నేటి సాయం త్రం జరిగే అంకురార్పణతో మొదలవుతున్నాయి. సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఆలయానికి నైరుతిమూలలో వున్న వసంతమండపానికి ఛత్రఛామర మంగళవాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమనున్న సేకరించి మృత్సంగ్రహణంచేస్తారు. ప్రదక్షిణగా ఆలయం లోనికి చేరుకుంటారు. నవధాన్యాలతో అంకురార్పణం జరుగుతుంది. బ్రహ్మోత్స ≫2

## ఉత్తరాంధ్ర, సీమ అభివృద్ధికి కమిటీ

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** దసరా నుంచి ఏపీ సీఎం జగన్ కార్యనిరా ్వక వ్యవస్థను ప్రారంభించే అవకాశాలు లేవు. సీఎం జగన్ తాత్కాలికంగా ఒకటి, రెండు రోజులు లాంఛనంగా మజిలీ చేసి పరిపాలనా వ్యవహారాలు మాత్రమే చక్కబెట్టే అవకాశం ఉందని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. న్యాయపరమైన అంశాల దృష్ట్యా ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం ఈ విషయంలో కొంత అవగాహనతో ముందుకు వెళ్ళాలని నిర్ణయించుకుంది. ఇదే సందర్భంలో ఉత్తారంధ్ర. రాయలసీమ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కీలక వ్యవహారించాలని స్థిరంగా నిశ్చయించింది. ఇందులో భాగంగా ముగ్గురు ఉన్నతాధికారులతో ఒక కమిటీ ఉత్తరాంధ్ర , రాయలసీమఅభివృద్ధి ప్రధానంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏర్పాటు చేసారు. విశాఖలో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటుగా, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యదర్శులు, హెచ్‌వోడిలు, ప్రత్యేక అధికారులు ఇక నుంచి ఉత్తరాంధ్ర జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఆయా కీలకశాఖల అనుబంధ కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. ఇందులో భాగంగానే ట్రాన్సిట్ అకామిడేషన్‌ల గుర్తింపు కోసం ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ ≫7



శుక్రవారం గాజాపై ఇజ్రాయెల్ బాంబుదాడి దృశ్యం

# 'భాస్వర' బాంబులు!

గాజాపై దాడులను ముమ్మరం చేసిన ఇజ్రాయెల్

ఆరు రోజుల్లో ఆరువేలుపైగా బాంబులు ప్రయోగం

బందీలను నరికి చంపుతున్న హామాస్ దళాలు

పోరు తీవ్రతపై ఆందోళనలో పలు దేశాలు

**టెల్‌అవీవ్, అక్టోబరు 13:** గాజాపై వైమానిక దళం భీకర దాడులు చేస్తోంది. ఆరు రోజుల వ్యవధిలో ఆరువేలకు పైగా బాంబులు గాజాపై జారవిడిచినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. ఇప్పటివరకు గాజాలోని 3,600 హమాస్ స్థావరాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ వైమానిక దళం ఒక ప్రకటనలో పేర్కొంది. ఆరురోజుల్లో నాలుగువేల టన్నుల బరువున్న ఆరువేల బాంబులను గాజాపై జారవిడిచినట్లు తెలిపింది. మరోవైపు యుద్ధంలో ఇజ్రాయెల్ వైస్ పాస్ఫరస్ బాంబులు ఉపయోగిస్తోందని ≫2



బాగ్దాద్‌లోని తహ్రీర్ స్క్వేర్ వద్ద ఇజ్రాయెల్ వ్యతిరేక ఆందోళనకారులు భారీగా జరిపిన ప్రదర్శన దృశ్యం

# సుప్రీం విచారణ 17కు వాయిదా

చట్టాని రద్దు చేసినా, వెనక్కి తీసుకున్నప్పటికీ నేరం జరిగినప్పుడు ఉన్న చట్టమే వర్తిస్తుందన్నారు కొత్త చట్టం అమలులోకి రాకముందే నేరం జరిగింది కాబట్టి సవరణ చట్టం ఈ కేసుకు వర్తించ దన్నారు.చట్టసవరణ ముందు కేసు కాబట్టి 17ఏ వర్తించదని రోహత్గీ వాదించారు.17ఏ అనేది పుట్ట కముందే నేరం జరిగింది. కాబట్టి ఈ కేసుకు చట్టసవరణ వర్తించదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.17ఏ అన్నదిఅవినీతి రక్షణ కాకూడదన్నారు.అవినీతి పరులను రక్షించేందుకు 17ఏ సాధనం కాకూడద న్నారు.2018లో చట్ట సవరణ జరిగింది కాబట్టి 2014,2015 కేసులను బెనిఫిట్ పొంగా కింద పరి గణించలేము కదా?అన్నారు.సెక్షన్ 19 మాదిరిగా 17ఏ సంపూర్ణంగా కేసు నమోదుకు నిరోధం కల్పిం చలేదన్నారు.ఈ చట్టం వచ్చింది భవిష్యత్తులో నిజాయితీ పరులైన అధికారులు ఇబ్బంది తలెత్తకుండా ఉండటం కోసమని గమనించాలన్నారు. ఈ కేసులో వాద,ప్రతివాదనలను విన్నకోర్టు విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది.

## అంగళ్లు ఘటనలో బాబుకు ముందస్తు బెయిలు

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో అంగళ్లు ఘటనలో విపక్షనేత చంద్ర బాబుకు భారీ ఊరట లభించింది.హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా అంగళ్లు అల్లరు ఘటనకు కీలక బాధ్యుడంటూ ఆ జిల్లా ముదివేడు పోలీసులు చంద్రబాబుపై కేసు నమోదు చేసారు.అంగళ్లు అల్లర్ల కేసులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణ నిన్న పూర్తయింది. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది..ఇసాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి" ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. తీర్పును శుక్రవారం ప్రకటించింది. చంద్రబాబు అంగళ్ళలో ఉద్రేకపూరిత ప్రసంగం చేసి,కార్యకర్తలను రెచ్చగొట్టారని ప్రభుత్వ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హైకోర్టులో వాదించారు.చంద్రబాబు ప్రోద్బలంతోనే ఆయన అను చరులు అల్లరులు సృష్టించారని ఆరోపించారు.ఈ దాడిలో పలువురు గాయపడినట్లు వివరిం చారు.పిటిషనర్ ఈ కేసులో పోలీసులపైకి సైతందాడులకు పురికొల్పారని తెలిపారు.సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరిట ఆగస్టు4న అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్యటించారు. అంగళ్లు మీదుగా ఆయన వెళ్తున్నప్పుడు టీడీపీ,వైకాంగ్రెస్ శ్రేణుల నడుమ పరస్పర కవ్వింపు చర్యలు చోటు చేసుకున్నాయి.ఇవి తీవ్రఘర్షణలకు దారితీసాయి.ఈ ఘటనలో ఉభయపక్షాల కార్యకర్తలతో పాటు, పోలీసులు గాయపడ్డారు.ఈ ఘటనకు సంబంధించి పరస్పర ఫిర్యాదులను అనుసరించి కేసులు నమో దయ్యాయి.చంద్రబాబుతో సహా టీడీపీకి చెందిన 179 మంది నేతలపై కురబలకోట మండలం ముది వేడు పోలీసులు కేసులు నమోదు చేసారు.ఇందులో చంద్రబాబును ఏ-1 నిందితునిగా చేర్చారు. కేసులో కొందరు నిందితులకు బెయిల్ లభించింది.చంద్రబాబు ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం గత నెల 26న హైకోర్టులో పిటిషన్ వేసారు.ఇందుకు సంబంధించి గురువారం జరిపిన విచారణలోను చంద్రబాబు తరపు న్యాయవాది పోసాని వెంకటేశ్వరరావు వాదిస్తూ చం ద్రబాబుపై అధికార పార్టీ నేతలే దాడిజేసి,వాళ్ళే కేసుపెట్టారని కోర్టుకు తెలిపారు.ఇందుకు సంబంధించి కొన్ని వీడియో క్లిపింగ్స్‌ను ఆయన న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరు పక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు తీర్పు నిన్న రిజర్వు చేసింది,నేడు చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ బెయిల్ మంజూరు చేసింది.

# అందరికి 'ఆరోగ్య సురక్ష'

తో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు, బాలింతలు తగిన బరువులేని పిల్లలు,క్షయ,కుష్టు సంక్రమించని,సంక్రమితో బాధ పడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా,మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాల న్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయా లని ఆదేశించారు.ముఖ్యంగా శిశువులు,బాలలు, యుక్త వయస్సుల్లోని బాలికలు, మహిళలు, గర్భిణీలు,బాలింతలు ఎటువంటి రక్తహీనతకు గురికాకుండా తగు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయాలని సీఎం జగన్ ఆదేశించారు..అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్థులను గుర్తించి, వారికి కూడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు రక్తహీనతతో ఉన్నవారిని గుర్తించాలన్నారు.వారికి పౌష్టికాహా రాన్ని అక్కడే అందించేలా ఎస్ఓపీ రూపొం దించాలన్నారు. పుట్టుకతో వివిధ రోగాలతో బాధపడుతున్న వారికి 251 మందిని శిబిరాల్లో గుర్తించామని అధికారులు అన్నారు.దివ్యాంగులకు సర్టిఫికెట్లు ఇచ్చే విధానంలో మార్పులురావాలన్నారు.నిపుణులైన వైద్యులు ఆరోగ్య సురక్షా శిబిరాలకు వస్తున్నప్పుడు అక్కడే వీరికి సర్టిఫికెట్లు జారీ చేసేలా ఆలోచన చేయాలన్నారు.తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నెట్వర్క్ ఇచ్చే కార్యక్రమం,వారికి అవసరమైన ఖరీదైన మందులు అందించే కార్యక్రమం కూడా జరగాలని సీఎం జగన్ అన్నారు.నాకు మందులు అందడంలేదన్న మాట రోగుల నుంచి రాకూడదన్నారు.ఆరోగ్యశ్రీ హెల్ప్‌డెస్కులు రోగులకు సంపూర్ణ సేవలు అందించే విధంగా చూడాలని సీఎం జగన్ సూచించారు.అన్ని ఆస్పత్రుల్లో సీసీ కెమెరాలు తప్పని సరిగ్గా ఏర్పాటు కావాలని సీఎం జగన్ ఆదేశించారు.రోగుల పట్ల మనం సానుకూల దృక్పథంతో ఉండాలన్నారు. తిరుపతి తరహాలోనే చిన్న పిల్లల కోసం అత్యాధునిక ఆస్పత్రిని విజయవాడ- గుంటూరు,విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రకాశం జిల్లాలో కూడా కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటుకు చర్యలు తీసుకో వాలని సీఎం జగన్ ఆదేశించారు.వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(ఎఫ్‌ఏసీ) అజయ్‌జైన్,వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి(కోవిడ్-19) మంజుల డీ హోస్మణి,ఆరోగ్య ,కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె.నివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చంద్రబాబు పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు..

వైద్యాధికారులు రోజుకు మూడు సార్లు ఆయనకు వైద్య పరీక్షలు చేయిస్తున్నారన్నారు. చంద్రబాబు జైల్లోకి వచ్చినప్పుడు 66కిలోలు ఉండగా, ప్రస్తుతం 67 కిలోల బరువుకు చేరుకున్నారని వివరించారు. చంద్రబాబు బరువు తగ్గారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు.చంద్రబాబు ఆరోగ్యంపై ఎలాంటి భయాలు అవసరం లేదన్నారు. కొంత డీహైడ్రేషన్‌కు గురై చర్మ సంబంధిత సమస్యలు తలెత్తిన మాట వాస్తవమేనని, అయితే వెంటనే డెర్మటాలజిస్టులు రప్పించి చికిత్స అందించామన్నారు. తాగునీరు, భోజనం విషయంలో నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏ మందులు ఇస్తున్నారనేది డాక్టరు, పేషెంట్‌కు మధ్య ఉండే ప్రైవేట్ అన్నారు. చంద్రబాబు నాయుడు రోజూ వినియోగిస్తున్న మందులనే వాడుతున్నారన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై దుష్ప్రచారం తగదన్నారు. జైల్లో 2వేల మంది ఖైదీలు ఉంటారన్నారు. వారిలో ప్రతీ ఒక్కరి ఆరోగ్యంపై బాధ్యత తమపైనే ఉందన్నారు. వాటర్ పొల్యూషన్ కారణమైతే అందరికీ రావాలి కదా అని ప్రశ్నించారు. స్టెరాయిడ్స్ అంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామన్నారు. హెల్త్ బులిటెన్స్ రోజూ విడుదల చేస్తామన్నారు. చంద్రబాబుకు నిబంధనల ప్రకారం ఏసీ, కూలర్స్ ఇవ్వలేమన్నారు. ఏసీ వసతి జైల్లో మ్యాన్యువల్లో లేదని తెలిపారు. దోమ తెర ఇచ్చామన్నారు. కోర్టు నుంచి ఏం ఆర్డర్ వస్తే వాటి ప్రకారం నడుచుకుంటామని వెల్లడించారు. మా ఎటువంటి ఒత్తిళ్లు లేవని స్పష్టం చేశారు. చంద్రబాబుకు భద్రతా లోపాలు ఉన్నాయన్న వార్తలు నమ్మొద్దన్నారు. చంద్రబాబు దగ్గరకు వేరే ఏ ఖైదీని అనుమతించడం లేదని డీఐజీ రవికిరణ్ స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రతీ మూమెంట్ సిసిటీవీలో రికార్డవుతుందన్నారు. చంద్రబాబు ఉంచిన బ్యారెక్ చాలా విశాలంగా ఉందని తెలిపారు. జైలులోకి డ్రోన్ వచ్చిందన్న వార్త పూర్తిగా అవాస్తవమేనన్నారు. ఊహించని రీతిలో తప్పుడు వార్తలు రావడంతో స్పష్టతనిస్తున్నామన్నారు. ఇకపై ఎవరైనా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే తప్పుడు వార్త_లు ప్రచారం చేసిన వారిని హెచ్చరిస్తున్నామని డిఐజీ పేర్కొన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన జి-20 పార్లమెంటరీ స్పీకర్ల సదస్సుకు హాజరైన ప్రతినిధులు

# ఇక వైఎస్సార్ రంగస్థల పురస్కారాలు

గుతాయన్నారు.నంది నాటక అవార్డు ఫైనల్స్ నవంబరు మాసాంతంలో గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతాయన్నారు. ఈ ప్రదర్శనలకు రాష్ట్ర వ్యాప్తంగా 38 నాటకాలు,నాటికలను ఎంపిక చేసినట్లు తెలిపారు.కళాకారులకు గుర్తింపు కార్డుల జారీకి ఈ నెల 15 నుండి ఆన్‌లైన్ దరఖాస్తుకు అవకాశం కలిస్తున్నామన్నారు.రాష్ట్రంలో రంగస్థల కళాకారులకు అండగా నిలిచింది దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అన్నారు.ఆయన నంది నాటకోత్స వాలను ఘనంగా నిర వ్వహించారన్నారు. నాటకోత్స వాలంటే హైదరాబాద్ రవీంద్రభారతీకి వచ్చే పరిస్థితులను మార్చి ప్రతి జిల్లా కేంద్రంలో ఈ ఉత్స వాలను అందుబాటులోకి తెచ్చారన్నారు.కళాకారులకు అండగా నిలిచిన ఘనత చరిత్రలో ఆయన పేరిట లిఃంచి ఉంటుందన్నారు.అందుకే ఆయన పేరిట ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కళాకారులకు అండగా ఉంటామని,వారందరికి గుర్తింపు కార్డులు,పలు సదుపాయాలు కల్పిస్తామని పోసాని కృష్ణమురళి వెల్లడించారు.ఇందుకోసం వారి నుంచి సభ్యత్వ రుసుముగాని కమీషన్ తీసుకోమని స్పష్టం చేసారు.నంది నాటక అవార్డులకు ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉత్తమ కళాకారులను ఎంతో పారదర్శకంగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సా ర్ రంగస్థల పురస్కారం కింద రూ.5లక్షల నగదు బహుమతిని ఇస్తామన్నారు. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా సినిమా, బుల్లితెర కళాకారులకు,సాంకేతిక నిపుణులకు ఐడీ కార్డులు ఇస్తామన్నారు.దాని వల్ల బయటవారికి ఆర్టిస్టుల ఎంపిక సులభతరమవుతుందన్నారు., సినిమా రంగంలో మా అసోషియేషన్ ఉందని కానీ, అక్కడ సభ్యత్వం కావాలంటే డబ్బులివ్వాలన్నారు.ఇతర అసోషియేషన్‌లోను డబ్బులు తీసుకుంటారన్నారు.కానీ ఇక్కడ ఒక్క రుపాయి కుడా కమీషన్ తీసుకోమన్నారు. జూనియర్ ఆర్టిస్టులు ఎంతో కష్టపడుతున్నా వారి డబ్బు సగంఏజెంటే తింటున్నాడన్నారు. డైరెక్టర్ ఆన్‌లైన్‌లో సెర్చ్ చేస్తే కళాకారుల వివరాలన్ని వస్తాయన్నారు.మధ్యవర్తిత్వంలేకుండా సినిమాలు చేయాలన్నారు.వారికి ఇంకా ఎటువం టి రాయితీలు ఇవ్వాలన్నదే ఆలోచిస్తున్నామన్నారు.

# తిరుమల సిద్ధం

వాలు జరిగే తొమ్మి దిరోజులు అన్ని ఆర్జిత సేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. **రేపు తొలివాహనం 'పెద్దశేష వాహనం':** నవరాత్రి బ్రహ్మోత్స వాల్లో మొదటిరోజు ఆదివారం తొలివా హనంగా ఏడుతలల శేషునిపై ఉభయనాంచారులతో కలసి విహరించనున్నారు. స్వామివారినినిత్యం కొలిచి సేవించే వారిలో శేషుడు ఒకడు. స్వామికి క్షీరసాగరంలో ,పరమపదంలో శయనమంది రంగా ,పడకగా, ఆసనంగా ,పాదుకలుగా, వస్త్రంగా ,గొడుగుగా ఆయా అవసరాలకు తగినట్లు రూపాంతరం చెంది కైంకర్యం చేసే మూర్తి. విశేష జ్ఞాన బలముకలిగినవాడు. ఈ శేషవాహనం దాస్యభక్తికి నిదర్శనం.

## వారం - వర్జ్యం

తేది : 14-10-2023, శనివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
**అమావాస్య** రా.11.24, హస్త
సా.4.23, వ.రా.1.00-2.43,
దు.ఉ.6.00-6.47
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు. వాహన యోగం.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**మిథునం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. ఆదాయం తగ్గుతుంది.

**కర్కాటకం :** అరుదైన ఆహ్వానాలు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

**సింహం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కన్య :** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. కొత్త విషయాలు తెలుసుకొంటారు.

**తుల :** వృత్తివ్యాపారాలు లాభిస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం :** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**ధనుస్సు :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వస్తు లాభం.

**మకరం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విరోధాలు తొలుగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** వ్యాపారాలు లాభిస్తాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:13/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 472315
2nd Prize Rs.7000/- 61994
3rd Prize Rs.3500/-
07801 16484 21867 23357 31072
68305 80233 89139 94340 95215
4th Prize Rs.200/-
1948 2463 2837 3770 4271 5261 7014
7430 8577 9443
5th Prize Rs.100/-
1808 2454 2530 4342 6559 6643 7941
8514 8796 9185
6th Prize Rs.50/-
0153 1646 3001 4335 5795 7478 8849
0168 1764 3046 4638 5817 7529 9109
0249 1772 3246 4651 6057 7545 9127
0276 1775 3304 4787 6070 7677 9294
0325 1827 3599 4813 6390 7707 9746
0630 1833 3605 4821 6401 7868 9783
0727 2035 3642 4906 6658 8008 9818
0909 2083 3740 4922 6756 8283 9911
1020 2101 3755 5015 6795 8285 9913
1021 2152 3947 5018 6949 8333 9973
1108 2190 3986 5185 6983 8588
1229 2242 3997 5192 7104 8604
1245 2283 4135 5298 7188 8751
1339 2417 4150 5596 7234 8774
1618 2623 4168 5601 7272 8788

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 652829
2nd Prize Rs.7000/- 36708
3rd Prize Rs.3500/-
09531 27843 29477 52872 56148
58181 59543 75412 83084 87928
4th Prize Rs.200/-
0349 0791 1960 3428 3475 3993 5703
6033 6139 9902
5th Prize Rs.100/-
0891 2091 2139 3483 3949 3965 6364
6910 7205 9819
6th Prize Rs.50/-
0110 2203 3486 4700 5928 7386 9133
0232 2217 3549 4701 6075 7609 9335
0369 2261 3656 4729 6165 7673 9367
0508 2359 3664 4895 6172 7824 9415
0773 2406 3708 4984 6224 8307 9519
0786 2523 3739 5010 6254 8473 9695
0949 2616 3758 5088 6528 8483 9842
1055 2665 3968 5122 6693 8494 9898
1096 2843 3977 5185 6738 8529 9911
1243 2938 4078 5382 6749 8615 9985
1441 3056 4175 5491 6785 8840
1522 3155 4253 5630 6902 8927
1590 3263 4380 5729 7107 8960
1804 3281 4478 5810 7254 8970
1927 3358 4524 5825 7346 8995

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:13/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 932241
2nd Prize Rs.7000/- 94069
3rd Prize Rs.3500/-
12061 20799 39851 41810 69956
70877 72695 91165 93333 95867
4th Prize Rs.200/-
0281 1869 4932 5296 5795 6095 6906
7819 8924 9834
5th Prize Rs.100/-
0602 0817 1690 1925 3093 4021 4379
6222 7790 9051
6th Prize Rs.50/-
0302 2092 3377 5238 6284 7575 8520
0480 2263 3484 5298 6354 7580 8598
0637 2266 3548 5326 6444 7587 8685
0674 2269 4012 5372 6462 7646 8879
0744 2282 4079 5434 6706 7671 9024
0903 2293 4094 5508 6763 7686 9394
0996 2428 4207 5519 6764 7842 9501
1074 2463 4221 5770 6839 8109 9510
1249 2573 4431 5916 7100 8126 9583
1295 2608 4574 5936 7123 8137 9590
1450 2717 4635 5973 7124 8183
1589 2791 4640 6043 7126 8256
1683 2972 4809 6075 7364 8437
1708 2994 4991 6189 7546 8441
1767 3336 5199 6225 7549 8451

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 268493
2nd Prize Rs.7000/- 99711
3rd Prize Rs.3500/-
25647 31531 55794 74681 74925
78508 81852 85373 90021 90512
4th Prize Rs.200/-
1151 1761 2355 3998 4242 4389 4546
6809 8583 8597
5th Prize Rs.100/-
1682 1919 3039 3355 4087 6784 7443
8344 8704 8963
6th Prize Rs.50/-
0087 2206 3414 4982 6027 7691 9329
0163 2434 3667 4991 6066 7752 9361
0241 2644 3934 5091 6191 7839 9625
0311 2732 4293 5210 6480 8094 9708
0590 2812 4314 5215 6505 8126 9806
0776 2846 4326 5378 6546 8283 9808
0841 2914 4407 5427 6571 8343 9835
1053 2925 4505 5493 6576 8624 9861
1183 3007 4550 5527 6705 8644 9895
1194 3137 4552 5687 6995 8709 9993
1473 3185 4588 5705 7140 8842
1805 3242 4593 5738 7417 9076
1820 3318 4646 5874 7541 9094
1897 3353 4961 5911 7555 9251
2018 3372 4981 6012 7620 9264

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:13/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 521507
2nd Prize Rs.7000/- 07648
3rd Prize Rs.3500/-
19074 22859 46882 59292 63549
65791 76869 88670 89044 90846
4th Prize Rs.200/-
1720 2147 6582 7300 7580 8147 8996
9221 9238 9393
5th Prize Rs.100/-
0046 0673 3800 4926 5788 5893 6906
8014 9184 9537
6th Prize Rs.50/-
0205 2243 3657 4765 6468 7431 8433
0597 2245 3681 4813 6475 7463 8609
0657 2401 3775 4993 6509 7516 8626
0664 2481 3806 5156 6524 7660 8857
0946 2513 3861 5448 6624 7753 8869
1285 2531 3895 5560 6690 7791 8929
1538 2844 3938 5826 6729 7801 8937
1552 2929 4048 5847 6758 7976 9343
1679 2990 4171 5924 6910 8076 9724
1876 3056 4182 6047 7061 8209 9986
1932 3101 4259 6078 7126 8311
1957 3194 4325 6134 7156 8328
2016 3254 4364 6237 7291 8330
2206 3333 4732 6387 7327 8414
2227 3562 4757 6463 7354 8426

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 417476
2nd Prize Rs.7000/- 22305
3rd Prize Rs.3500/-
01345 01945 23172 35010 36850
63010 66688 70215 93472 95987
4th Prize Rs.200/-
0671 2151 2267 3527 6120 6429 6954
7434 7661 9449
5th Prize Rs.100/-
0510 4314 4415 4578 5864 6797 6808
7676 8169 9364
6th Prize Rs.50/-
0040 2098 3766 5353 6900 7789 9305
0222 2321 3774 5366 6903 7956 9328
0302 2388 3785 5466 6995 7989 9491
0448 2441 3805 5526 7062 8085 9517
0479 2732 3806 5570 7069 8142 9581
0855 2928 4019 5681 7198 8206 9691
0903 2967 4214 5926 7206 8374 9696
0953 3044 4232 6082 7306 8507 9717
0981 3063 4529 6094 7334 8535 9775
1018 3253 4536 6140 7365 8614 9802
1216 3305 4538 6281 7377 8737
1512 3327 4764 6515 7446 8841
1612 3650 4792 6741 7573 8971
1853 3743 4834 6844 7618 9042
1931 3750 5107 6899 7665 9258

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:13/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 584324
2nd Prize Rs.7000/- 20473
3rd Prize Rs.3500/-
05274 06225 23091 25981 40316
44917 45826 53870 83835 97738
4th Prize Rs.200/-
0065 0906 1629 2397 5173 5840 6611
7058 7519 7833
5th Prize Rs.100/-
0452 0535 1933 1974 3292 3520 4373
5462 5514 8826
6th Prize Rs.50/-
0000 1280 3158 4503 5627 6986 8784
0005 1304 3185 4573 5847 7208 8828
0026 1366 3493 4671 6048 7209 8940
0308 1541 3565 4723 6072 7293 8950
0400 1763 3592 4797 6166 7312 9100
0450 1813 3615 4842 6186 7425 9110
0459 1992 3664 4914 6355 7596 9267
0626 2275 3705 5016 6377 7780 9499
0676 2499 3737 5017 6541 8114 9586
0739 2755 3841 5051 6708 8139 9639
0810 2850 4115 5111 6823 8195
1023 2984 4284 5247 6868 8206
1051 3008 4345 5487 6877 8547
1100 3049 4392 5532 6881 8766
1167 3094 4496 5595 6949 8769

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 685295
2nd Prize Rs.7000/- 23658
3rd Prize Rs.3500/-
11495 13848 17796 34290 39752
47552 79580 81847 93083 94782
4th Prize Rs.200/-
0064 0449 0677 2187 3419 4251 6229
6523 6815 9827
5th Prize Rs.100/-
0880 1367 1545 1617 1744 2254 5710
6681 8505 8835
6th Prize Rs.50/-
0152 0985 2483 3975 5729 7748 9082
0183 1104 2592 4185 5842 7850 9091
0199 1272 2769 4274 5857 7899 9169
0213 1450 2981 4316 5860 7965 9190
0404 1558 3050 4759 6275 7992 9194
0427 1680 3180 4888 6289 8032 9223
0447 1886 3308 4905 6404 8071 9327
0542 1917 3323 4946 6406 8093 9461
0589 1923 3409 5000 6411 8251 9562
0650 2030 3418 5088 6468 8389 9767
0848 2044 3567 5275 6693 8402
0862 2057 3594 5405 6719 8493
0927 2111 3607 5451 6860 8610
0957 2204 3611 5534 7315 8811
0971 2318 3630 5606 7588 9035

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:13/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 823210
2nd Prize Rs.7000/- 75631
3rd Prize Rs.3500/-
01238 02765 04779 30942 41168
42641 55704 62653 75825 78332
4th Prize Rs.200/-
2273 2453 3474 5800 5916 7093 7415
8603 9148 9672
5th Prize Rs.100/-
0484 1286 1687 2217 2485 3020 6548
7095 8571 9572
6th Prize Rs.50/-
0007 1134 2865 4149 5777 7668 8678
0318 1145 2951 4271 5786 7730 8993
0364 1223 3088 4276 5835 7769 9123
0381 1310 3107 4564 6161 7792 9161
0382 1374 3258 4680 6198 7854 9325
0388 1456 3275 4717 6260 7928 9526
0392 1536 3344 4771 6434 7947 9779
0439 1567 3555 4839 7012 7956 9905
0503 1573 3619 5044 7146 8006 9922
0517 1584 3688 5072 7173 8172 9925
0633 1686 3794 5343 7302 8350
0695 2318 3951 5408 7442 8408
0751 2384 4079 5546 7455 8442
0805 2423 4122 5579 7476 8598
0999 2642 4129 5749 7498 8676

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 152377
2nd Prize Rs.7000/- 42475
3rd Prize Rs.3500/-
09456 13045 23752 41826 45099
47498 48086 69910 82824 95507
4th Prize Rs.200/-
0449 1696 2587 3606 4815 5064 6094
7711 9402 9746
5th Prize Rs.100/-
0471 2103 5276 5866 6458 6783 6920
7157 7434 9929
6th Prize Rs.50/-
0071 0990 2745 4116 5902 7523 9148
0109 1111 2879 4264 5991 7569 9519
0179 1237 2884 4442 6145 7598 9552
0214 1313 2972 4454 6203 7654 9592
0222 1347 2973 4503 6317 7716 9629
0234 1424 3030 4582 6325 7836 9703
0369 1427 3209 4899 6339 7861 9787
0437 1472 3408 4970 6383 8001 9852
0455 1489 3519 5213 6647 8049 9876
0510 1583 3563 5258 6678 8121 9999
0563 1636 3795 5567 6701 8261
0583 1995 3842 5624 6703 8316
0604 2021 3887 5805 6819 8467
0750 2314 3952 5815 6991 8604
0981 2434 3994 5825 7377 8759

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:13/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 742139
2nd Prize Rs.7000/- 18410
3rd Prize Rs.3500/-
29633 31427 53160 64188 64314
64795 64895 75380 86615 97140
4th Prize Rs.200/-
1780 1925 2984 5020 5991 6170 7780
8001 8593 9681
5th Prize Rs.100/-
0726 1933 2552 3083 3703 4297 6022
6806 7010 7337
6th Prize Rs.50/-
0069 1863 2851 4765 6434 7690 8724
0140 2094 2918 4819 6620 7781 8897
0556 2112 2951 4836 6815 7806 9186
0605 2157 2978 4862 6836 7815 9281
0713 2159 3070 5053 6873 7837 9410
1080 2231 3584 5276 6903 7838 9451
1117 2356 3880 5298 6971 7860 9526
1163 2389 3997 5346 6986 7873 9660
1309 2402 4042 5754 7072 7991 9672
1477 2559 4060 5861 7149 8170 9797
1672 2624 4130 6006 7192 8353
1733 2634 4379 6053 7248 8384
1748 2642 4442 6280 7449 8412
1812 2799 4578 6326 7588 8420
1850 2834 4628 6342 7658 8623

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 241916
2nd Prize Rs.7000/- 52939
3rd Prize Rs.3500/-
17627 28397 39831 41646 52305
63491 64812 74829 85587 96900
4th Prize Rs.200/-
0760 1942 2387 5728 6600 7529 8758
8860 9195 9570
5th Prize Rs.100/-
0369 0390 2923 5443 5835 7083 7735
8441 9478 9698
6th Prize Rs.50/-
0052 1554 2918 5099 6166 7381 8760
0180 1633 3456 5104 6197 7418 9146
0270 1678 3487 5107 6237 7572 9177
0398 1707 3536 5262 6280 7622 9273
0465 1797 3645 5281 6282 7668 9358
0480 2058 3775 5313 6369 7816 9399
0491 2162 3934 5483 6574 7928 9410
0811 2219 4050 5484 6609 8169 9735
0888 2311 4376 5534 6723 8203 9769
1004 2461 4453 5605 6767 8331 9915
1025 2472 4498 5619 6786 8336
1099 2596 4525 5685 6813 8346
1137 2654 4655 5807 6837 8476
1443 2714 4784 5814 6968 8572
1451 2816 4899 6071 7003 8603

# 'భాస్వర' బాంబులు!

న్యూయార్క్‌కు చెందిన హ్యూమన్ రైట్స్ వాచ్ అనే సంస్థ ఆరోపించింది. ఇవి పౌరులపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ సైన్యం మాత్రం గాజాలో వైట్ పాస్ఫరస్ బాంబులు ప్రయోగించలేదని తెలిపింది. అక్టోబరు 10న లెబనాన్‌పై, 11న గాజాపై ఇజ్రాయెల్ ప్రయోగించిన ఆయుధాలకు సంబంధించిన విడియోలకు పరిశీలించామని, వాటిలో వైట్ పాస్ఫరస్ ఆనవాళ్లు ఉన్నాయని హ్యూమన్ రైట్స్ వాచ్ తెలిపింది. గతంలో 2008-09లో గాజాపై ఉపయోగించిన వైట్ పాస్ఫరస్ బాంబులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నామని 2013లో ఇజ్రాయెల్ ప్రకటించింది. తాజాగా మరోసారి ఇజ్రాయెల్ వీటిని గాజాపై ప్రయోగించిందని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది.

**హమాస్ చేతుల్లో ఉత్తర కొరియా ఆయుధాలు?**

హమాస్ ఉగ్రవాదులు ఉపయోగిస్తున్న ఆయుధాలు ఉత్తర కొరియా సరఫరా చేసిందనే వార్తలు వచ్చాయి. అయితే వీటిని ఉత్తరకొరియా ఖండించింది. ఇజ్రాయెల్‌పై రాకెట్లతో మెరుపుదాడి మొదలుపెట్టిన హమాస్ ఉగ్రవాదులు.. వందల మందిని పొట్టనబెట్టుకున్న విషయం విదితమే. దీంతో గాజా కేంద్రంగా ఉన్న హమాస్‌పై ఇజ్రాయెల్ ప్రతిదాడులు చేస్తున్నప్పటికీ.. తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. ఈ క్రమంలో హమాస్ వినియోగిస్తోన్న ఆయుధాలు ఉత్తర కొరియా సరఫరా చేసిందనే వార్తలు వచ్చాయి. పలువురు సైనికరంగ నిపుణులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. అయితే.. వీటిని ఉత్తర కొరియా ఖండించింది. సంక్షోభం నిందను మూడో దేశంపై తోసేసేందుకు అమెరికా చేసిన యత్నాల్లో ఇదో భాగమని పేర్కొంది. ఇజ్రాయెల్‌పై జరుపుతోన్న దాడులకు హమాస్ మిలిటెంట్లు ఉత్తర కొరియా ఆయుధాలను ఉపయోగిస్తున్నారంటూ కొందరు సైనిక నిపుణులు ఇటీవల ఆరోపించారు.

**'చేతులకు సంకెళ్లు వేసి చంపేశారు'**

గత శనివారం ఇజ్రాయెల్‌లోకి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు.. వందల మందిని బందీలుగా చేసుకుని వారిని అతిదారుణంగా చంపేశారని ఐడీఎఫ్ ప్రకటించింది. 'మహిళలు, పిల్లల చేతికి సంకెళ్లు వేసి వారి నుదిటిపై కాల్పులు జరిపి చంపేశారు. చిన్నారుల తలలు నరికి చంపినట్లు మా వద్ద ఆధారాలున్నాయి' అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు (ఐడీఎఫ్) అధికార ప్రతినిధి జొనాథన్ క్రానికస్ ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇజ్రాయెల్‌లో బ్లింకెన్**

అమెరికా విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్ గురువారం ఇజ్రాయెల్ చేరుకున్నారు. గురువారం రాత్రి ఆయన అధ్యక్షుడు ఇసాక్ హెర్జాగ్‌తోనూ, ఇతర నేతలతోనూ భేటీ అయ్యారు. శుక్రవారం వెస్ట్‌బ్యాంకులో పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్‌తో, ఆ తర్వాత జోర్డాన్ రాజుతోనూ భేటీ అయ్యారు. పాలస్తీనా యుద్ధంలో తమ దేశానికి చెందిన 25 మంది ఇప్పటి వరకూ మరణించారని అమెరికా ప్రకటించింది. వెస్ట్‌బ్యాంకులో ఇద్దరు పాలస్తీనా వాసులు మరణించారని ప్రభుత్వం ప్రకటించింది. గురువారం పాలస్తీనా మృతుల అంత్యక్రియల సందర్భంగా ఇజ్రాయెలీలు కాల్పులు జరిపారని తెలిపింది.

# 26 నుంచి ఉత్తరాంధ్ర మంత్రుల బస్సు యాత్ర

నగరం, 28 భీమిలి, 30న పాడేరు, 31న ఆముదాలవలస, నవంబర్ 1 పార్వతీపురం, నవంబర్ 2 మాడుగుల, నవంబర్ 3 నరసన్నపేట, నవంబర్ 4 ఎస్.కోట, నవంబర్ 6న గాజువాక, నవంబర్ 7న రాజాం, నవంబర్ 8 సాలూరు, నవంబర్ 9 అనకాపల్లిలో జరుగునని తెలిపారు. చివరి నాలుగు నెలలు టీడీపీకి రానున్న ఎన్నికల్లో గెలిచే పార్టీ వైఎస్సార్ సీపీదేనని ఈ రోజు నుంచే జగన్మోహన్ రెడ్డి విశాఖ కేంద్రంగా పాలన చేయాలన్న కోరిక మాలో ఉందని, ఇక్కడ పుట్టి పెరిగిన మాకు సెంటిమెంట్ ఉంటుందని, విశాఖ కేంద్రంగా పాలనను ఉత్తరాంధ్ర ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని, జగన్మోహన్ రెడ్డి వాస్తవాలే మాట్లాడారని, వ్యక్తి గత దూషణలు చేయలేదని, లోకేష్ అమిత్‌షాను కాదు అమితాబ్‌ను కలిసినా మాకు అభ్యంతరం లేదని చట్టప్రకారం చంద్రబాబుపై చర్యలు తీసుకున్నారని వ్యక్తిగతంగా కాదని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, సీదరి అప్పలరాజు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, ధర్మాన కృష్ణదాస్, పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు, జెడ్పీ ఛైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, పేడాడ రమణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలకు నేటి నుంచి దసరా సెలవులు

వచ్చామన్నారు.ప్రాథమిక విద్యాస్థాయి నుంచే టోఫెల్‌ను ప్రవేశపెడితే సరైన అవగాహన లేని విపక్ష నాయకులు,ప్రసార మాధ్యమాలు విష ప్రచారం చేస్తున్నాయన్నారు..పేద విద్యార్థుల అభ్యున్నతిని అడ్డుకునే దిశలోనే అక్కసుతో వారు ఈ ప్రచారం చేస్తున్నారన్నారు.విద్యార్థుల భవిష్యత్తు దిశ ఇది మంచి కార్యచరణ అన్నారు.సీఎం జగన్ ఆలోచనలన్ని పేద విద్యార్థుల కోసమేనన్నారు.ఏపీలో విద్యాసంస్కరణల్లో సీఎం విజన్ నచ్చి.బైజూస్ సంస్థ కార్పోరేట్ సామాజిక బాధ్యతగా ఉచితంగా కంటెంట్ అందించేందుకు ముందుకు వచ్చిందన్నారు.బైజూస్ ఒప్పందంలో ఎక రూపాయి ఆర్థిక లావాదేవిలకు అవకాశంలేదన్నారు.ఆ తరువాత5.18లక్షల ట్యాబ్‌లలో బైజూస్ కంటెంట్‌ను ఇన్‌స్టాల్ చేసి విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ఉచితంగా అందించామన్నారు.దీని వలన 35లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం జరుగుతుందన్నారు.విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధనతో పాటు ప్రాథమిక స్థాయి నుంచే స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాన్ని పెంచేలా టోఫెల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం అంతర్జాతీయ సంస్థ ఈటీఎస్(ఎడ్యుకేషనల్‌టెస్టింగ్ సర్వీసు)తో ఒప్పందం చేసుకుని ప్రభుత్వ పాఠశాల్లోని 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు టోఫెల్ ప్రైమరీ.జూనియర్ శిక్షణను ఇస్తున్నామన్నారు. ప్రైమరీలో 6.31లక్షలు,జూనియర్‌లో 14.39లక్షల మంది విద్యార్థులు కలిపి మొత్తం 20.70లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామన్నారు ఒక్కో విద్యార్థికి ఆన్‌లైన్ టెస్ట్ ఫీజు కింద రూ.7.50లను మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తో_ందన్నారు.ఉన్నత విద్యాసంస్థలు, ట్రిపుల్‌ఐటి, విశ్వవిద్యాలయాల్లో అన్ని స్థాయిల అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు.

## షార్ బ్రహ్మప్రకాష్ హాలులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

### అప్రమత్తమైన సిబ్బంది
### నిమిషాల్లోనే మంటలు ఆర్పివేత

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 13 ప్రభాతవార్త:** శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలోని బ్రహ్మప్రకాష్ హాలులో శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. పలు సమావేశాలు, పిల్లలచే అవగాహన కార్యక్రమాలు ఈ బ్రహ్మప్రకాష్ హాలులో జరిపే వారు. గతంలో ఇది మీడియా సెంటర్‌గాను చాలాకాలం కొనసాగింది. ఈ హాలు కింద షార్ గ్రంథాలయం కూడా ఉంది. అయితే శుక్రవారం అక్కడ ఎటువంటి కార్యక్రమాలు జరగని సమయంలోనే ప్రొజెక్టర్ రూములో పొగ కనిపించడంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. క్షణాల్లో అక్కడికి చేరుకొని పొగలు కమ్మిన చోట మంటలను అదుపులోకి తెచ్చారు. ఇది కేవలం స్వల్ప ప్రమాదమే అని షార్ వర్గాలు వెల్లడించాయి.

# చంద్రబాబుకు ఏమన్నా జరిగితే జగన్‌రెడ్డిదే బాధ్యత

## తక్షణమే సూపర్‌స్పెషాలిటీ వైద్యం అందించాలి: నందమూరి బాలకృష్ణ



**అమరావతి, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** అభివృద్ధిలో చంద్రబాబును ఎదుర్కొనలేక అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేసినా కూడా జగన్‌రెడ్డి పగ చల్లారినట్టు లేదని టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. చంద్రబాబును ప్రజల నుంచి దూరం చేసేందుకు తాడేపల్లి ప్యాలెస్ వేదికగా కుట్ర చేస్తున్నారని అన్నారు. 73ఏళ్ల చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న చంద్రబాబును 34 రోజులుగా జైలులో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బంది పెట్టడమే కాకుండా ఆయన్ని అనారోగ్యం పాలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని బాలయ్య పేర్కొన్నారు. డాక్టర్ల పేరుతో జైలు సూపరింటెండెంట్ హెల్త్ రిపోర్టు ఇవ్వటం జగన్‌రెడ్డి కుటిల రాజకీయం భాగం కాదా;?అని ప్రశ్నించారు. ఒక తెల్ల కాగితంపై మీ ఇష్టమొచ్చినట్టు రాసుకుని సంతకం పెట్టే అథారిటీ జైలు అధికారికి ఎవరిచ్చారన్నారు. సొంత పార్టీ ఎంపి రఘురామరాజును శారీరకంగా హింసించి దొంగ రిపోర్టులు ఇచ్చినట్టే చంద్రబాబు విషయంలో చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు జగన్‌రెడ్డిలా అవినీతి చేసి జైలు కెళ్లలేదని, జగన్‌రెడ్డిలా ముద్దాయి కాదన్నారు. జైల్లో పెట్టేశాం, మా ఇష్టమొచ్చినట్టు చేస్తామంటే కుదరదు అన్నారు. చంద్రబాబు వ్యక్తిగత సిబ్బందితో వైద్యం చేసేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నెల రోజుల్లో 5 కిలోల బరువు తగ్గటం ఆందోళన కలిగిస్తోందన్నారు. మరో 2 కిలోలు బరువుతగ్గితే ఈ ప్రభావం కిడ్నీలపై పడే అవకాశం ఉందన్నారు. విరిగిన ఎముకలు ఎక్స్‌రేలో కన్పించకుండా మ్యానేజ్ చేసే పనులకు జగన్‌రురెడ్డి కొదవేలేదన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై ప్రజల్లో ఎమోషన్స్ రాకుండా ఉండటం కోసం ఎంతకు దిగజారేందుకైనా జగన్‌రెడ్డి సిద్ధమన్నారు. తక్షణమే చంద్రబాబు వ్యక్తిగత వైద్యులను అనుమతించాలని, ఎయిమ్స్ లాంటి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించి, మెరుగైన వైద్యంఅందించాలని కోరారు. చంద్రబాబుకు ఏమైనా జరిగితే జగన్‌రెడ్డిదే బాధ్యత అని అన్నారు.



పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, అభివృద్ధిపై జరిగిన సమావేశంలో వై.శ్రీలక్ష్మి

## పారిశుద్ధ్య కార్మికుల ఆత్మగౌరవం పెంచే దిశగా అడుగులు

### రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో సమానత్వాన్ని తీసుకుని రావడంతో పాటు,పారిశుద్ధ్య కార్మికుల ఆత్మగౌరవం పెంచే దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి తెలిపారు.తాడేపల్లిలోని పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, అభివృద్ధిపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు విడుదల చేసారు. రాష్ట్రంలోని పారిశుద్ధ్య,సఫాయి కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు.పారిశుద్ధ్య పనుల్లో ఇకపై యంత్రాల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన తడి,పొడి చెత్త విషయంలో ప్రజలు సహకారం సరిగా లేకపోవడం వల్ల చెత్తను వేరుచేసేందుకు పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరోనాపై వచ్చినట్లుగానే పారిశుద్ధ్య నిర్వహణ పట్ల కార్మికుల విషయంలో కూడా ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని శ్రీలక్ష్మి తెలిపారు.మాన్యువల్ స్కానింగ్‌లో యంత్రాలను వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు.స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండీ గంధం చంద్రుడు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75ఏళ్ల తరువాత కూడా స్కావెంజర్ల వ్యవస్థ కొనసాగడం బాధాకరమన్నారు.రాష్ట్రంలోని సఫాయి కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ సామాజిక పరిశుభ్రత అనేది ఎవరి ఇండ్లను వారు పరిశుభ్రంగా ఉంచడం పై ఆధారపడి ఉంటుందన్నారు.కొంతవరకుయినా ఇంటివారే బాధ్యతగా ఉన్నప్పటికీ, వ్యవస్థాగతంగా, సామాజికంగా చేయాల్సిన కృషి ఎంతో ముఖ్యమైనదని ఆయన చెప్పారు.

# దసరా ఉత్సవాలకు ముస్తాబవుతున్న దక్షిణ కైలాసం

## కనకాచలంపై ఏర్పాట్లు పరిశీలించిన చైర్మెన్ అంజూరు, మహిళా భక్తులకు సుదర్శనం లక్ష్యం



కనకాచలంపై ఏర్పాట్లును పరిశీలిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 13 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా మహోత్సవాలకు ముస్తాబౌతుంది.ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు ఓ వైపు దేవస్థానం మరో వైపు ప్రైవేటు వ్యక్తులు వివిధ దేవి దేవాలయాల్లో నిర్వహణకు సిద్ధం చేస్తున్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయాధికారులతో కలసి ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయం వద్ద 9 రోజుల పాటు జరిగే నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లును పరిశీలించారు. అలాగే ముత్యాలమ్మగుడివీధిలోనూ, ఏడుగంగమ్మలు నిల్చుస్థలంలోని అమ్మవారి ఆలయంలో ఏర్పాట్లును పర్యవేక్షించారు. దేవస్థానం సారథ్యంలో ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయంలోనూ, ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయం ఆనవాయితి. అలాగే బాల జ్ఞానాంబ ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు.ఇక మహిళా భక్తుల భాగస్వామ్యంతో కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ అమ్మవారికి పూజలు అభిషేకాలతో పాటు పొంగళ్ళు పెట్టే సంప్రదాయం అమలులో ఉంది.అలాగేఆలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో భారీ ఎత్తున అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు.ఇందుకు ఆలయాన్ని శనివారం నుంచే ఏర్పాట్లు చేపట్టారు.కాగా పట్టణ నడిబొడ్డులోని కొత్తపేట శీతలాంబ ఆలయంవద్ద పదిరోజుల పాటు రాష్ట్ర స్థాయి కళాకారులను ఆహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది.ఈ మేరకు ఇక్కడ భారీ ఎత్తున సెట్టింగ్‌లు ఏర్పాటు చేసారు.ఇక పట్టణానికి దక్షిణాన వెలసిన దక్షిణ కాళి మాత ఆలయంలో పూజలతో పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందుకు దక్షిణ కాళి మాత ఆలయం ముస్తాబౌతుంది. పుణ్యక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాలను 12రోజులు నిర్వహిస్తే దసరా మహోత్సవాలను 9రోజుల పాటు నిర్వహిస్తారు. ఎటు చూసినా చక్కటి చలువ పందిళ్ళతో ముస్తాబు చేసారు.

**ముస్తాబౌతున్న వాసవి అమ్మవారి ఆలయాలు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని బహదూరుపేట, కొత్తపేట, బజారువీధుల్లో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవార్ల ఆలయాలు ఉన్నాయి. ఇక్కడ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఇప్పటికే ఈ ఆలయం వద్ద పెద్ద పెద్ద చలువ పందిళ్లు విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసారు. ఉత్సవాల్లో ఏరోజు ఏ రోజు ఏ అలంకారం చేయాలో ఖరారు చేసారు.ఈ ఆలయాల్లో పాలకమండలితో పాటు వాసవి మహిళా సంఘం వాసవి యువజన సంఘం సంయుక్తంగా కార్యక్రమాలను విజయవంతం చేయటానికి ప్రణాళికలు రూపొందించారు.

**కనకాచలంపై ప్రత్యేక ఏర్పాట్లు:** దసరా ఉత్సవాలు శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబం ధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వేలాది మంది మహిళా భక్తులు పాల్గొంటారు. ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లును శుక్రవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం అధికారులతో కలసి పరిశీలించారు.ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మెట్లకు కూలింగ్ పేయింటింగ్ వేయించారు. కొండపైనే కాకుండా మార్గమధ్యలో మండపం వద్ద కూడా మంచినీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొండపైకి వచ్చే భక్తులు దర్శనానికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాల న్నారు. ముఖ్యంగా మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని దేవస్థానం సిబ్బందికి ఆదేశించారు.

అంతేకాక పొంగళ్ళు పెట్టుకునే భక్తులకు అభిషేకాల్లో పాల్గొనే వారికి సాధారణ దర్శనం చేసుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేయాలని అంజూరు శ్రీనివాసులు సూచించారు. ఆయనతో పాటు ఎఇఓ లోకేష్‌రెడ్డి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎఇఇ వేణుగో పాల్‌రెడ్డి బాలాజి,వెంకటస్వామి, ఆలయార్చకులు తులసీ శర్మ సుదర్శనం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోడికత్తి ఘటనపై లోతైన విచారణ

### హైకోర్టులో జగన్ పిటిషన్, 17కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి :** సీఎంజగన్ కోడికత్తితో హత్యాయత్నం సంఘటనలో దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణను ఈ నెల17కు వాయిదా వేసింది.విశాఖలో కోడికత్తితో తనపై శ్రీనివాస్ అనే యువకుడు దాడి చేసిన ఘటనపై లోతైన విచారణ జరపాలంటూ సీఎం జగన్ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.విశాఖ విమానాశ్రయంలో తనపై కోడికత్తితో దాడి ఘటన కేసులో లోతైన దర్యాప్తు కోసం చేసిన అభ్యర్ధనను ఎన్ఐఏ కోర్టు తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ సీఎం జగన్ హైకోర్టును ఆశ్రయించారు.కోడికత్తితో తనపై జరిగినద దాడిలో కుట్రకోణం ఉందని,లోతైన దర్యాప్తు జరపాలని విజయవాడలోని ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ వేసారు.అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఎన్ఐఏ అభియోగపత్రం దాఖలు చేసిందని పిటిషన్‌లో జగన్ పేర్కొన్నారు.నిందితుడు శ్రీనివాసరావుకు నేర చరిత్ర ఉన్నా ఆ విషయాన్ని పట్టించుకోకుండా క్యాంటిన్ నిర్వాహకుడు విధుల్లోకి తీసుకున్నారన్నారు. కుట్ర కోణం తేల్చేందుకు మరింత లోతైన విచారణ జరపాలని కోరారు.ఎన్ఐఏ కోర్టు జూలై 25న ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.ఈ నేపథ్యంలో ఆయన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను చేపట్టింది. పిటిషన్ నెంబరు ఇవ్వాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల17కు వాయిదా వేసింది.





## శ్రీవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

**తిరుమల,అక్టోబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం స్వామివారి అభిషేకసేవలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సతీమణి దుర్గాస్టాలిన్, ప్రతాప్‌సిరెడ్డి, ఏపి ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రంలో 77వేల ఎకరాల్లో పేదలకు ఇండ్లు: మంత్రి పెద్దిరెడ్డి

**పుంగనూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి పాలకుల వైభవచరిత్రలు తిరగరాస్తున్నారని, దేశ చరిత్రలో ఛత్రపతిశివాజీ, అశోక్ సామ్రాట్టు, సాహితీసమరాంగణ శ్రీకృష్ణదేవరాయల వంటి పాలకుల కాలంలో మాత్రమే సాధ్యమైన ఊర్ల,నగరాల నిర్మాణం ఇపుడు దేశంలోనే నెంబర్‌వన్ ముఖ్యమంత్రిగా కీర్తించబడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి సుసాధ్యం చేసి చూపిస్తున్నారని రాష్ట్ర అటవీ,ఇంధన,భూగర్భగనుల శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశంసించారు. శుక్రవారం ఆయన పుంగనూరులో జగనన్ననగర్,టిడ్కో గృహాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలనా దక్షతలను కొనియాడారు. తన సుదీర్ఘమైన రాజకీయజీవితంలో ఇంతటి ధీశాలి అయిన ముఖ్యమంత్రిని రెండోదఫా చూస్తున్నానన్నారు. తనప్రీతిపాత్రమైన దివంగత వైఎస్సార్ తరువాత ఆయన కుమారుడు అత్యుత్తమ పాలకుడుగా ఆవిర్భవించారన్నారు. ప్రజలకు ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం సాయం చేయడం సాధరణమని, అయితే, ఏకంగా నగరాల సదు పాయాలతో అపార్ట్‌మెంట్ల సముదాయాలు నిర్మించి ఏకంగా ఊర్లనే సృషించాలననే ఆలోచన ఆయన మస్తిష్కంలోనుంచే ఉద్భవించిందనా న్నరు. అనుకున్నదే తడవుగా రాష్ట్రంలో టిడ్కోగృహముదాయాలు, జగనన్న కాలనీలు నిర్మించేందుకు 77 వేల ఎకరాలను ప్రభుత్వం సిద్ధంచేసి,30.75లక్షల మంది మహిళలకు వారిపేర్లమీద పట్టాలు ఇచ్చిందన్నారు. పట్టాలు ఇవ్వడంతో బాధ్యత తీరిపోలేదని,ఇందులో టిడ్కో ఇండ్లకు పేదలను ఎంపికచేసి ప్రభుత్వమే ఇండ్లనిర్మాణాలు పూర్తిచేసి వారి కాలనీలకు అనేక సదుపాయాలు కల్పించడం ఆయన పాలనా దక్షతతకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఇంత భారీ ఎత్తున ఇండ్లనిర్మాణాలు సాగుతుంటే, దీనిని ఆపాలని చంద్రబాబు కోర్టుకు వెళ్లి తీవ్ర యత్నంచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. మాటలు చెప్పిన ప్రభుత్వాలు దేశంలో,రాష్ట్రంలో కాలగర్భంలో కలసిపోయాయన్న విషయాన్ని చంద్రబాబు గుర్తించుకోవాలన్నారు. ఇక రాష్ట్రంలో ఆయనకు ఇంకేమీ పని ఉండబోదని, వారి మామ వద్దనుంచి లాక్కున పార్టీ పరిస్థితి కూడా దయనీయమైపోయిందన్నారు. రాష్ట్రంలో పేదల ఆరోగ్య,విద్య, వైద్య, సదుపాయాలు, ఇండ్లు, ధృవీకరణలు, మహిళల సంక్షేమం, పేదలకు ఇండ్లు,పేదల ఆర్థిక పరిపుష్టి, వృద్దుల పెన్షన్‌లు వంటి విషయాలలో రాష్ట్రం ఆదర్శంగా ఉందన్నారు. ఇదే విధంగా రాష్ట్రంలో గృహనిర్మాణాలలో చిత్తూరు జిల్లా ప్రధమస్థానంలో ఉందన్నారు. ఈసందర్భంగా పుంగనూరులో 1536 ఇండ్లను ప్రజలకు అంకితం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎంపి ఎన్.రెడ్డెప్ప, పలమనేరు శాసనసభ్యుడు వెంకటేగౌడ, జడ్పీఛైర్మన్ గోవిం దప్పగారి శ్రీనివాసులు, జడ్పీసిఇఓ ప్రభాకర్‌రెడ్డి, హౌసింగ్ పిడి పద్మనాభం, టిడ్కో ఇఇ వెంకటముని, రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి,రాష్ట్ర జానపదకళల అకాడమీ కొండవీటి, పిఎంకే అర్బన్ అథారిటీ ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్.రాష్ట్ర మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా,ఎంపిపి అక్కిసాని భాస్కర్‌రెడ్డి,నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి జింకాచలపతి,వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అమ్ము,ఆర్టీసి మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి,జిల్లా వైకాపా కార్యదర్శి ప్రభు, మున్సిపల్ కమిషనర్ నర్సింహప్రసాద్,తహసీల్దార్ సీతారాం, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జగనన్ననగర్ పైలాన్ ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి


## జగన్ సర్కార్ రాక్షసత్వం: దేవినేని ఉమ



**అమరావతి, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు విషయంలో జగ న్‌రెడ్డి సర్కార్ రాక్షసంగా వ్యవహరిస్తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. నేడు చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తే, అనేక అనారోగ్య సమస్యలతో ఆయన బాధపడుతుంటూ ఈ ప్రభుత్వం కనీస వైద్యసేవలు కూడా అందించకుండా కాలయాపన చేయటాన్ని ఏమనాలి అని ప్రశ్నించారు. చర్మసంబంధిత సమస్యలు తలెత్తి చంద్రబాబు ఇబ్బంది పడుతుంటే సాదాసీసా చర్మవైద్యుల్ని ఆయన వద్దకు పంపించి ఏవో మందులిచ్చే ప్రయత్నం చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవటం ఎంతమాత్రం సరైన పద్ధతి కాదన్నారు. మాజీ సిఎం దేశం గర్వించే నాయకుడైన చంద్రబాబు విషయంలో జగన్‌సర్కార్ వ్యవహరిస్తున్న తీరుని తీవ్రంగా తప్పపడుతున్నామని అన్నారు. తప్పుడు కేసులో చంద్రబాబును జైలుకు పంపి, 34 రోజులు అవుతున్నా, న్యాయస్థానాల్లో ఎలాంటి ఆధారాలు చూపలేకపో యారన్నారు. ఒకవైపు ఎండలు పెరిగి ఉక్కపోతతో ఆయన డీహైడ్రేషన్‌కు గురై చర్మసంబంధిత సమస్యలతో జైల్లో బాధపడుతుంటే తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్ ప్రకారం పనిచేసిన జైలు అధికారులు సమస్యను చిన్నదిగా చూపే ప్రయత్నం చేశారన్నారు. చంద్రబాబు వ్యక్తిగత వైద్యులను జైలులోకి అనుమతించి, వారితో ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. వారి సూచనలు, సలహాల ప్రకారమే ఆయనకు వైద్యసేవలు అందేలా చూడాలన్నారు. ఆయన వ్యక్తిగత వైద్యు లు సూచించిన మందులనే వాడాలన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని గెలిపించడమే లక్ష్యం

### పిసిసి కమిటీ ప్రధాన కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు



**తిరుపతి, అక్టోబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు,బలహీనవర్గాల ప్రజలకు అం డగా నిలబడి వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్‌పార్టీని రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో గెలిపించుకునే స్థాయిలో పనితీరుసాగిస్తానని రాష్ట్ర కాం గ్రెస్‌పార్టీ (పిసిసి)ప్రధానకార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు తెలిపారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారని, క్షేత్రస్థాయిలో పార్టీలో కార్యకర్తలు,నేతలను కలుపుకుని వెళ్ళి పనిచేయడమే తన ముందున్న బాధ్యత అన్నారు. ఎన్నికలు జరగనున్న కీలకసమయంలో జాతీయకాంగ్రెస్‌పార్టీ నాయకురాలు సోనియాగాంధీ,యువనేత రాహుల్‌గాంధీ, జాతీయఅధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, పిసిసి ఎస్‌సి విభాగం ఛైర్మన్ సాకే శంకర్‌లు తనకీ పదవిని అప్పగించడం తన పనితీరు, సామర్థ్యం మరింతగా నిరూపించుకోవాల్సి ఉందన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగాకార్యకర్తలు, నేతలతో కలసి సమీక్షసమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకుని ముందుకు వెళతామన్నారు. కాంగ్రెస్‌పార్టీలో తొలి నుంచి పలు రకాలుగా సేవలుక గుర్తింపుగా నేడు ఎంతో ప్రాధాన్యత,కీలకమైన పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించడం పార్టీ పట్ల విశ్వాసం ఉంటుందన్నారు. పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తిరుపతికి చెందిన గౌడపేరుచిట్టిబాబును నియ మిస్తూ ఆ పార్టీ ఎంపి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. 2001లో కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు పార్టీలో కార్య కర్తగా రాజకీయప్రస్థానం ప్రారంభించిన గౌడపేరు చిట్టిబాబు గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రోత్సాహంతో అనేక పదవులు చేపట్టారు. 2007లో తిరుపతి పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 2009లో పిసిసి ఎస్‌సి కో ఆర్డినేటర్‌గా, 2015 నుండి 2022 వరకు ఉమ్మడి చిత్తూరుజిల్లా ఎస్‌సి విభాగం ఛైర్మన్‌గా సమర్ధవంతంగా పనిచేశారు. 2022లో పిసిసి ఎస్‌సి విభాగం కో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి పార్టీలో అందరినీ కలుపుకుని పనిచేస్తున్నారు. తనకీ బాధ్యత రావడానికి కాంగ్రెస్ పార్టీలో అధినేతలు తనపై నమ్మకం ఉంచడం ప్రదానమన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత కేంద్రానిదే


### చంద్రబాబుపై అత్యాచారం కేసు తప్ప అన్ని సెక్షన్లూ పెట్టారు
### కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు



మీడియాతో మాట్లాడుతున్న అశోక్‌గజపతి రాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సి న బాధ్యత కేం ద్రానిదేనని కేంద్రమాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. రాష్ట్రంలో సీఎంగా జగన్ బాధ్యతలు తీసుకున్నాక ప్రజల హక్కులు హరిస్తున్నారని మండి పడ్డారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు అనంతరం రాజమహేంద్రవరంలోనే ఉంటున్న ఆయన సతీమణి భువనేశ్వరిని అశోక్ గజపతి రాజు కుటుంబ సభ్యులతో వచ్చి పరామర్శించారు. అనంతరం అశోక్ గజపతి రాజు మీడియాతో మాట్లాడారు. చంద్రబాబును అరెస్టు చేసిన రోజున ఆయనపై రేప్ కేసు తప్ప అన్ని సెక్షన్లు చూపించారు. అక్రమంగా జైల్లో పెట్టిన వ్యక్తికి కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వరా చంద్రబాబు పట్ల ఈ ప్రభుత్వం అమా నుషంగా వ్యవహరిస్తోందని ఇది సైకో వ్యవహారం కాక మరేమిటి చంద్రబాబు నాయుడు ఎందులోనూ దోషి కాదు. ధర్మం ప్రకారం చంద్రబాబు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే నాయకుడు ప్రజాస్వామ్య కృషికి పాటుపడే వ్యక్తి ప్రజాస్వామ్య వ్యతిరేకులు అడ్డు తగులుతున్నారన్నారు. దేశంలో పార్లమెంట్ కూడా ఉంది. ప్రతిపక్ష నేతలను లోపలేసి పార్లమెంట్ నడుపుతున్నారా ఏంటి ఈ తమాషాలు. చంద్రబాబు పర్యటనలో దాడులు చేస్తున్నారు. ఎన్‌ఎస్జీ సిబ్బందికి కూడా గాయాలవుతున్నాయి. వైసిపి మంత్రులు చట్ట విరుద్ధంగా రోడ్లపై చొక్కాలిప్పుతున్నారు. డాన్సులు కూడా వేస్తున్నారు. కానీ వారిపై కేసులుండవు. రాష్ట్రంలో జరిగే పరిస్థితులు కేంద్రం ఎన్ని రోజులు గమనిస్తుందో గమనించనీయండి. పరిస్థితులు గమనించి రాజ్యాంగాన్ని అమలు చేయడం కేంద్రం ధర్మం. ధర్మాన్ని రాగద్వేషాలకు అతీతంగా అమలు చేస్తామని పదవులు తీసుకునేటప్పుడు ప్రమాణం చేశారు. ధర్మాన్ని అమలు చేయాలనే అడుగుతున్నాం. జైల్లో సదుపాయాలు ప్రభుత్వమే ఇవ్వాలి. ఒక వ్యక్తిని జైల్లో పెట్టేది కరోనా అంటించి, డీహైడ్రేషన్ అవ్వడానికా. హత్యలు చేసిన వాళ్లకు మంచినీళ్లు ఇస్తున్నారు. చంద్రబాబుకు డీహైడ్రేషన్ అంటే బాడీలో ఫ్లూయిడ్స్ తగ్గినట్లే. న్యాయం కోసం పోరాడాలి. మేం తప్పకుండా పోరాడుతాం. ప్రజాస్వామ్య బద్ధంగా గతంలో పెద్దలు పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారు. మేం ఎవరి బెదిరింపులకూ లొంగం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ప్రమాణం చేసి పదవులు తీసుకున్నాం. పదవులు పట్టుకుని వేలాడటానికి కాదు. కేంద్రమంత్రిగా నేను రాజీనామా చేసినప్పుడు రాష్ట్రానికి చట్ట రీత్యా రావాల్సి న 18 అంశాలు రాలేదని రాజీనామా చేసి దండం పెట్టి బయటకు వచ్చాం. మన దురదృష్టం ప్రకారం ప్రజలకు సీఎంగా సైకో వ్యక్తి తగిలారు. రాష్ట్రం గంజాయితో నిండిపోయింది. ఏం మాట్లాడినా ఈ సైకో జైలు పాలు జేస్తున్నాడు. ఎన్నిసార్లు సుప్రీం మొట్టికాయలు వేసినా ఈ ముఖ్యమంత్రి మారలేదు. రాజధాని అంశాన్ని ఇంకా లాగుతూనే ఉన్నాడు. రాజ్యాంగంలోని అన్ని హక్కులను హరిస్తున్నాడు. అందుకే అందరూ సైకో అని పిలుస్తున్నారన్నారు. జగన్‌పై సిబిఐ విచారణ చేసినప్పుడు ఎన్నోసార్లు పరిశీలించి, మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని నిర్ధారించుకున్న తర్వాత రిమాండ్‌కు పంపారు. అదే సిబిఐ ఇప్పుడు మన రాష్ట్రంలో సరిగా పని చేస్తోందా? అవినాష్ రెడ్డిని వివేకా హత్య కేసులో అరెస్టు చేయడానికి కర్నూలు వచ్చినప్పుడు ఆసుపత్రిలో దాచిపెట్టి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఇలాగే ప్రభుత్వాలు నడుస్తాయా. చట్టాలు ఎవరికీ చుట్టాలు కాదు. మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం అందరి ధర్మం. మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయ్ కూడా జైలుకు వెళ్లి వచ్చారు. చంద్రశేఖర్ కూడా జైలుకెళ్లొచ్చాక ప్రధాని అయ్యారు. 16 నెలలు జైల్లో ఉండి బెయిల్‌పై వచ్చిచట్టాన్ని ఎలా చుట్టంగా మార్చుకోవాలో నేర్పిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి ఇది మంచిదికాదు. గతంలో అచ్చెన్నాయుడును అరెస్టు చేయించి కరోనా తగిలించి పైల్స్ ఆపరేషన్ కూడా చేయించుకోనీయలేదు. ప్రస్తుత ప్రభుత్వాలు ఆఖరి దశకు వచ్చాయి. మళ్లీ మీరు ఉంటారని మేము నమ్మడం లేదు. ఇప్పుడైనా కనీసం రాగద్వేషాలకు అతీతంగా పని చేయాలి. టిడిపిని ఎన్టీఆర్ తెలుగు వారి కోసం స్థాపించారు. తెలుగు ప్రజల కోసం టిడిపి ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందని అశోక్ గజపతి రాజు స్పష్టం చేశారు.

## చంద్రబాబుకు ఇంటి నుంచి భోజనం కల్తీ చేసి పంపుతున్నారా ?: సజ్జల



**విజయవాడ,అక్టోబరు13, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు ఆరోగ్యవంతంగా ఉన్నారని, బరువుకుడా పెరిగారని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి వెల్లడించారు. వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆహారం విషయం లో విషప్ర చారం చేస్తున్నారన్నారు.ఆయనకు రోజు ఇంటి నుంచే భోజనం పంపిస్తున్నారు. టీడీపీ వారి అభియోగాలను ఈ భోజనాన్ని పరీక్షించాల్సి న అవ సరం ఉందన్నారు. ఆయనకు ప్రత్యేకంగా జైలులో వైద్యసేవలు అందుతు న్నాయన్నారు. ఆరోగ్య విషయంలో ఆయన కుమారుడు నారా లోకేష్ అత్యంత నీచంగా వ్యవహరిస్తు న్నారన్నారు. రెండురోజులుగా ఆయన ఢిల్లీలో చేసిన నాటకాలు చూస్తుంటే దిమ్మ దిరిగి పోయిందని వ్యాఖ్యానించారు.ఆయనకు వంత టీడీపీ నాయకులు చేస్తున్న ప్రచారం వింతగా ఉందన్నారు.వీళ్ళు నాటకాలు ఒక్కో సారి పరాకాష్టకు చేరుతుందన్నారు. ఒక్కోసారి బేలగా కిందపడతారని వివరిం చారు.వీళ్ళు ఎలాగైనా మార తారన్నారు. ఒక్కోసారి మీసం మెలేసి తొడ కొట్టి మాట్లాడతారన్నారు. ఒక్కోసారి కాళ్ళు పట్టుకుని పైరవీలు చేస్తుంటారని వివరిం చారు. నిన్న ఢిల్లీలోపల అమిత్‌షాతో ఎం మాట్లాడారోగాని,బయటికొచ్చి చిట్‌చాట్ పేరిట పేర్కొన్న విషయాలు ఆశ్చ ర్యం కలిగిస్తున్నాయన్నారు. అమిత్‌షా ఆయనను పిలిపించుకుని మాట్లాడినట్లు చెప్పారన్నారు.చంద్రబాబు అరెస్ట్ వెనుక బిజెపి ఉందనే అపవాదును తొలిగిం చుకునేందుకు ఆయన తనను పిలిపించుకున్నారనే రీతిలో లోకేష్ మాటలు ఉన్నాయన్నారు.జైలులో చంద్రబాబు అన్ని సదుపాయాలు న్నాయన్నారు. ఆయనకు ఇంటి భోజనం అందుతుందన్నారు. ఆయనకు ఆ భోజనంలో ఏదో కలిపి ఇంటిసభ్యులే పంపుతున్నారా అని అనుమానంగా ఉందన్నారు. చవకబారు ప్రచారాలను టీడీపీ నాయకులు మానుకోవాలన్నారు.

వార్త

మాట మానవత్వానికి ప్రతీక,
నిశ్శబ్దత దైవత్వానికి సంకేతం.
-థామస్ కార్లైల్

# కమ్ముకొస్తున్న కాలుష్యమేఘాలు

కాలుష్యనివారణకై పాలకులు ఆచరణ యోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ సమస్యను రోజురోజుకు జటిలంచేస్తున్నారు. ఫలితంగా దేశంలో ఎన్నో నగరాలు, పట్టణాల్లో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. కోట్లాది మంది పౌరులు అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఒక నిర్దిష్టమైన విధానం లేకపోవడం, ఉన్న చట్టాలను అమలు చేయలేకపోవడంతో కాలుష్యం అంతకంతకు పెరిగిపోతున్నది. రానురాను మనిషి మనుగడకే ప్రమాదం తీసుకొచ్చే పరిస్థితులు ముంచుకొస్తున్నాయని పర్యావరణ ప్రేమికులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా మానవుడు ప్రకృతిపై చేస్తున్న విధ్వంసం అంతకురెట్టింపు స్థాయిలో తిరగబడి ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. తమలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనట్లంటా అన్నట్లుగా ప్రకృతి వ్యవహరిస్తుండడంతో పరిస్థితి రాను రాను దారుణంగా తయారవుతున్నది. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా అటు వాయుకాలుష్యం, ఇటు నీటికాలుష్యం అంతకంతకు విజృంభిస్తున్నది. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో కీలకపాత్ర వహించే అడవులపై మానవుడు చేస్తున్నవిధ్వంసం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా పరిశీలించినా దాదాపు రెండు వందల కోట్ల మందికిపైగా అటవీ వనరులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. భూతాపాన్ని పెంచే కార్బన ఉద్గారాలను పన్నెండు నుంచి ఇరవైశాతం తగ్గించడంలో అడవుల పాత్ర కీలకం వహిస్తున్నదనేది వాస్తవం. ప్రాణవాయువు అధికశాతం అందించడంతోపాటు ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తున్న అడవుల విస్తీర్ణం నానాటికీ తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. మొత్తం ప్రపంచంలోని అటవీ విస్తీర్ణం దాదాపు ఐదువందల తొంభైకోట్ల హెక్టార్లలో యేటా పది, పదిహేనుకోట్ల హెక్టార్ల అటవీ ప్రాంతం కోతలతోపాటు రకరకాల కారణాలతో తగ్గిపోతున్నది. భారతదేశానికి సంబంధించి 1952 నివేదిక ప్రకారం దేశభూభాగంలో ముప్పైమూడు శాతం విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ఎత్తైన పీఠభూమి ఉన్న ప్రాంతాల్లో అరవై శాతం మైదానా భూముల్లో ఇరవైశాతం ఖచ్చితంగా ఉండాలనే నిబంధనలు ఘోషిస్తున్నాయి. కానీ ఈశాన్య భారతంలో మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గడ్, అండమాన్ నికోబార్ ప్రాంతాల్లో కొంతమేరకు ఈ లక్ష్యాలకు అనుగుణంగా అడవులు విస్తరించి ఉన్నాయి. కానీ దేశవ్యాప్తంగా చూస్తే 2019 నాటి నివేదిక ప్రకారం దేశంలో అటవీ విస్తీర్ణం 21.67 శాతానికి తగ్గిపోయింది. తెలంగాణలో కేవలం 18.36శాతం కాగా ఆంధ్రప్రదేశ్‌లో 17.78 శాతం మాత్రమే ఉంది. కేరళలో మొత్తం 54.42 శాతం, అరుణాచల్‌ప్రదేశ్‌లో 79.63 శాతం, మేఘాలయలో 76.33శాతంతో ఉన్న ఆయా రాష్ట్రాలు ముందున్నాయి. మొత్తం మీద దేశవ్యాప్తంగా పరిశీలిస్తే అడవుల విస్తీర్ణం రానురాను తగ్గిపోతున్నది. దీంతో భూతాపం పెరిగిఅధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవే పరిస్థితులు కొనసాగితే వాతావరణంలో అతిభయంకరమైన మార్పులు చోటు చేసుకుంటాయని ఒక్క మానవుడికే కాదు మొత్తం ప్రాణకోటి మనుగడకే ప్రమాదం సంభవించే పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్తులను దృష్టిలో ఉంచుకొనే ముందు ముందు తీసుకోవాల్సిన చర్యలు చర్చించేందుకే ఐక్యరాజ్యసమితి ఎన్నోసార్లు ప్రపంచస్థాయిలో సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నది. 2015 పారిస్‌లో జరిగిన వాతావరణ ఒప్పంద సదస్సులో సగటున ఉష్ణోగ్రతల పెరుగుదల, పారిశ్రామికీకరణకు ముందుకంటే రెండు డిగ్రీలు సెంటిగ్రేడ్ తక్కువ ఉండేలా ప్రపంచదేశాలు పట్టుదలతో కృషి చేయాలని నిర్ణయించాయి. ఈ ఒప్పందం ప్రకారం భారత్‌లో 2030 నాటికి మూడువందల కోట్ల టన్నులబొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు. అందుకు దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరో పన్నెండు శాతం పెరిగి ముప్పైమూడు శాతానికి చేరాలి. కానీ ఆ స్థాయిలో చర్యలు లేవు. తగ్గడం లేదు. 2015 నుంచి 2019 నాటికి అటవీ విస్తీర్ణం కేవలం 0.33 శాతమే నమోదైంది. మరొకపక్క అడవుల నరికివేత యధేచ్ఛగానే జరుగుతున్నది. ముప్పైమూడు శాతానికి ఎప్పటికి చేరుకుంటుందో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఒకపక్క కోట్లాది మొక్కలు నాటుతూ విస్తీర్ణం పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన మేరకు ప్రయోజనం చేకూర్చడం లేదు. ఇక నగరాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. ప్రపంచ జనాభాలో దాదాపు సగానికిపైగా నగరాల్లోనే ప్రస్తుతం నివసిస్తున్నది. 2050నాటికి నగరాల జనాభా మరో మూడువందల కోట్లమంది జమపడతారని అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం సుమారు రెండు శాతమే అయినప్పటికీ ఆర్థిక రథానికి కావలసిన చోదకశక్తిని ఆ నగరాలే అందిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా స్థూలదేశీయోత్పత్తిలో దాదాపు అరవై శాతం కేవలం ఆరేడువందల పట్టణ కేంద్రాల్లోనే జరుగుతుందంటే నగరాలు, పట్టణాల ప్రాంతాలు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థంచేసుకోవచ్చు. మరొకపక్క అరవై నుంచి డెబ్బైశాతం వరకు ఇంధన వనరులన్నీ వినియోగించుకోవడంతోపాటు కర్బన ఉద్గారాలలో 75శాతం దాకా నగరాలే వెలువరిస్తున్నాయి. అందుకే ఆ నగరాల్లో ఊపిరి అందని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భారతదేశంలో పట్టణీకరణ ఊహించనివిధంగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణాలప్రాంతాల్లో జనాభా 28.61 కోట్లు కాగా ఇప్పుడది దాదాపు నలభై కోట్లకుపైగా చేరుకున్నది. రానురాను పరి స్థితి విషమిస్తున్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పటికైనా సమస్యతీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలు ప్రకటించి అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

మానవత్వం విజయం పొందాలంటే సాత్విక శక్తి అవసరం.



బాబా సాహెబ్

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియట్

## ప్రజావాక్కు



### రేషన్ బియ్యం ఇబ్బందులు

**ఆహార** భద్రత కార్డులలో చాలాసంవత్సరాల నుంచి అందులో మరణించిన కుటుంబసభ్యుల పేర్లను రేషన్‌కార్డుల్లో తొలగించకపోవడంవల్ల ప్రతినెల అదనంగా బియ్యం పంపిణీ జరుగుతుంది. దీనికి అడ్డుకట్టవేయడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు ఉన్నవారందరు చౌక ధరలకుదుకాణాల్లో వేలిముద్రలువేసి ఈ-కేవైసీ చేయించుకోవాలని చెప్పడంతో ప్రజలందరూ రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. కొన్ని చోట్ల కుటుంబ సభ్యుల వేలిముద్రలు సరిగా పడడం లేదు. అలాగే ఈ నెలచివరి వరకుమాత్రమే గడువు ఉందని ఈలోగా ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని లేకపోతే రేషన్ కార్డుల్లో పేరుఉండదని, తద్వారా బియ్యం రావనే ప్రచారం జరుగుతుండడంతో ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు. ఆధార్ కార్డుల అప్డేట్ కోసం జనాలు మీ-సేవ కేంద్రాలకు వెళ్తున్నారు. దీన్ని అదునుగా చేసుకొని మీ-సేవ నిర్వాహకులు కొంత మంది ఎక్కువ డబ్బులను వసూలు చేస్తున్నారు.

-కొలిపాక శ్రావణ్, కొండాపూర్

### సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్న దురలవాట్లు!

**అతిచిన్న** వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలోవిచక్షణజ్ఞానం కోల్పోయిచెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీ జనకులకు పుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమ ధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం. ఏదిఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈ అత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు.

-బి.మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

### పెరుగుతున్న నిరుద్యోగం

**నిరుద్యోగం** అనే పెనుభూతంగా విస్తరిస్తోంది. ప్రజల జీవన విధానం మెరుగుపడిందని కొన్ని ఉదాహరణలు చెప్పి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తాను మద్యం సేవించి నలుగురికీ మద్యం ఇవ్వడం అభివృద్ధి అంటా. అలాగే ఖరీదైన వస్తువులు కొని వాడడం కూడా అభివృద్ధి అంటున్నారు. నిరుద్యోగం ఉంటే జీతాలుండవు.

-కె.శశిధర్, విశాఖపట్నం

### ఖరీదైన ప్రజాస్వామ్యం!

**ఈ మధ్య** ఒక జాతీయ ఆంగ్ల పత్రికలో తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో రెండుప్రధాన పార్టీలు దాదాపు 4,500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు, ఎక్కువ నియోజకవర్గాల్లో 25కోట్ల కంటే ఎక్కువ పెడుతున్నట్లు, ఇదివరకే ఈ డబ్బంతా అంతటా చేరినట్లు వార్త వచ్చింది. నిజంగా ఇది చాలా దురదృష్టకరం. ప్రజాస్వామ్యం ఇంతఖరీదుకు వచ్చిందా? రాష్ట్ర శాసనసభలోకి వెళ్లేందుకు ఇంతడబ్బా? అభ్యర్థులు ఓట్లు కొంటున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఓట్‌ను అమ్ముకుంటున్నారు. ప్రతిసారి ఖర్చు పెరుగుతుందనే కానీ తగ్గడంలేదు. ఈ డబ్బుతో ఎన్నో అభివృద్ధి పథకాలు చేయవచ్చు కదా. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు నవ్వులపాలు కావడం లేదా? ప్రపంచంలో మన అత్యంత గొప్ప ప్రజాస్వామ్యం? ఇంత ఖరీదైనప్రజాస్వామ్యం ఈ భూగోళంమీద ఎక్కడైనా ఉందా? 4500 కోట్ల రూపాయలకు జిఎస్టీ ఎంతవస్తుంది? ప్రభుత్వం కొంతఆదాయం కోల్పోయినట్లే కదా?

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

### డబ్బులున్న వారిదే గెలుపు

**డబ్బులున్న** ధనవంతులేరాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతిపనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు. అధికారంలోకి రాగలుగుతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండడంలేదు. ఎంతో మంది ఏకమైనా ఎన్ని పార్టీలు పోటీ చేస్తున్నా గెలుపు వారినే వరిస్తోంది. ఉప ఎన్నికల్లో కూడా వీరిని ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమే లేదని తమని ఎవరూ కదిలించలేరని కొన్ని దశాబ్దాల పాటు అధికారం మాదేనని మంత్రులుగా మేమే ఉంటామని చెప్పుకుంటున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికీ అలాంటి పరిస్థితే రాక మానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించక వదలరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఇల్లలకగానే పండుగ కాదు

**ప్రతిపక్షాల** వారు పాలకులపై కన్నెర్ర చేస్తున్నారు. వారిని ఏదో ఒకటి అంటుంటారు. ప్రతిదాంట్లో వంకలు పెడుతుంటారు. అధికారంలోంచి దింపేయాలని చూస్తుంటారు. తెలుగురాష్ట్రాల్లోనే కాక జాతీయస్థాయిలోను ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు చేస్తున్న పనులుఇవే. ఎన్నికల తరువాత ప్రభుత్వాలు మారి ఈ పార్టీలు అధికారంలోకి వస్తే వారూ ఇలాంటి పనులే చేస్తారు. పాలక పక్షాలను విమర్శలతో ఉక్కిరిబిక్కిరి చేస్తారు. అడుగడుగునా అడ్డుపడతారు.

-బి. శివాని, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంకెంతకాలం ఈ వాచావాత్సల్యం

**రైతులను దగా చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న నకిలీ వ్యాపారాన్ని టాడా వంటి చట్టాలు ప్రయోగించి నిరోధించాలి. రాజకీయాలకు అతీతంగా ఆశ్రితపక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్ట వేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షపాతం అంటూ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలంగడిపితే రైతులకు న్యాయం జరగదు. ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉంటాయి. వ్యవసాయ రంగం సంక్షోభంలోనే కూరుకుపోతూ ఉంటుంది. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననే విషయాన్ని విస్మరించరాదు. రైతుల సంక్షేమం కోసమే చేశామని చెప్పుకుంటున్న చట్టాలే వారిని సంహరిస్తుంటే చూస్తూ ఉండడం భావ్యంకాదు.**

దామెర్ల సాయిబాబా

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాట లేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు ఇందుకు అద్దంపడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడంలేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. ' నీ చేతన్, నా చేతన్ వరమడిగిన కుంతిచేత, వాసవిచేతన్...అరయంగా కర్ణులీడిగే ఆర్యురి చేతన్..' అన్నట్లు రైతుల ఈ దుస్థితికి ఎంతోమంది, మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతిచేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ రైతులపట్ల పగబట్టి పంతంపూని దెబ్బమీద దెబ్బ కొడుతున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో వరదల బీభత్సంతో అల్లాడిపోతే మరికొన్ని చుక్కనీటి కోసం ఆర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టి వరుణదేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి సంగతి దేవుడెరుగు. తాగునీటికి కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈసారి దేశవ్యాప్తంగా దాదాపు ఐదువందల జిల్లాల్లో కరవుఛాయలు కన్పిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో బతకాలని దేశంలో ఏ రైతు కోరుకోవడం లేదు. కోరుకోరు కూడా. వారికి న్యాయబద్ధంగా రావాల్సింది, కావాల్సింది వారికి సకాలంలో అందిస్తేచాలు. కానీ ఆ బాధ్యతను నిర్వహించడంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలుకావడానికి కారణమవుతున్నాయి. ఆ విషయాలన్నీ విస్మరించి ఏదో చేస్తామని అంటూ ప్రకటించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటుధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహార మందులు. మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించాలి. ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులకు చెప్తూనే ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. నాసిరకం విత్తనాల విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోవడంపై తాజాగా మంగళవారం తెలంగాణా హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విత్తనాల కోసం రైతులు ప్రవేటు వ్యాపారులపై ఆధారపడాల్సివస్తుందని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదంటూ అందిన ఒలేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వాజ్యంగా పరిగణనలోకి తీసుకొంది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వి శ్రవణ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. రాష్ట్రంలో రైతులు అధిక దిగుబడులు వస్తాయనే ఆశతో ప్రైవేటు వ్యాపారుల మాటలు నమ్మి విత్తనాలు కొనినష్టపోతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ ఉత్తరంలోని అంశాలను పరిశీలించిన ధర్మాసనం ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి, వ్యవసాయరంగ ముఖ్యకార్యదర్శికి, రాష్ట్ర పోలీసు డెరెక్టర్ జనరల్‌తోపాటు మరికొందరి ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చింది. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రాను రాను తీవ్రరూపం దాల్చుతున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసప్పో చేసి మొత్తం పెట్టుబడిపెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, లేక నకిలీవో అని తేలితేరైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీ పెట్టుబడికి అప్పుతెచ్చే మార్గంలేక మరోతోవలేక ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకోలేక, అన్నదాతలు బలవన్మరణాలకు గురవుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు దేశవ్యాప్తంగా వేలాది మంది నేలతల్లిని నమ్ముకున్న

**ఒక్క మాట**

హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఇప్పుడు ఈ ప్రభుత్వాలు వచ్చినతర్వాత మొదలు కాలేదు. గత రెండుమూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తుంది తప్ప తగ్గడం లేదు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తిరైతులు, మిర్చిరైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్నిరకాల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యవసాయాన్ని ఇంతగా సంక్షోభంలోకి నెడుతున్న ప్రధాన కారణాల్లో ఒకటైన ఈ నకిలీ విత్తనాలను నిర్మూలించేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులు పెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపంఉంది. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టి వేయలేం. వాస్తవంగా ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనా సేకరించి పరీక్షిస్తే తప్ప విత్తనాల అక్రమ వ్యాపారం బయటపడే అవకాశం లేదు. అవసరం మేరకు ప్రయోగశాలలు లేకపోవడం, అవినీతి చోటుచేసుకోవడంతో క్షేత్ర స్థాయిలో సమస్యలు పీడిస్తున్నాయి. విత్తన నాణ్యత నిర్ధారణ పరీక్షలు మొక్కుబడిగా మారాయి. కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికి విఘాతం కల్పించే 'హెర్బిసైట్ టాల రెంట్' (హెచ్‌టి) పత్తివిత్తనా లను తెలంగాణ, ఎపి, గుజరాత్, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో యధేచ్ఛగా అమ్ముతున్నారు. ఈ విత్తనాలు విత్తిన తర్వాత కలుపు మొక్కలు లేకుండా చేయడానికి 'గ్లైఫోసెట్' అనే విషపూరిత రసాయనాన్ని వాడడంతో ఆ ప్రాంతంలో 'హెచ్‌టి' పత్తిమొక్కలు తప్ప మిగతా అన్నిమొక్కలు నల్లగామారి కనుమరగవుతాయి. ఈ రసాయనాన్నివాడితే పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తుందనే ఉద్దేశ్యంతో హెచ్‌టి పత్తివిత్తనాలను కేంద్రప్రభుత్వం అనుమతించడం లేదు. అయినా కొన్ని ప్రైవేట్ కంపెనీలు ఏదోఒక పేరుపెట్టి అమ్ముకుంటున్నారు. యేటా లక్షలాది ఎకరాల్లో సాగవుతున్నా పట్టించుకునేవారు లేరు. ఇకపోతే అన్నింటికంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటుధర. వ్యవసాయరంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్ ధర వ్యవసాయరంగంపై తీవ్రప్రభావం చూపుతున్నది. గతంలోగంటకు ట్రాక్టర్‌కు దుక్కిదున్నేందుకు ఆరేడువందల నుండి ఇప్పుడు పద్నాలుగు వందల వరకు చేరిపోయింది. కూలీల రేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. గ్రామీణ ఉపాధి హామీపథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో ఎంతో కష్టపడి సాగుచేసినా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతుధరకు అమ్మినా ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. సాగు చేస్తే నష్టంవస్తుందనే ఆలోచనలతో వ్యవసాయానికి మంగళంపాడుతున్నారు. కాడి కిందపెడుతున్నారు. ఇక నిషేధించిన ఎన్నో క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. కేసులు పెట్టినా చట్టంలోని లొసుగులను ఆసరా చేసుకొని ఈ కేసుల నుంచి సులభంగా బయటపడుతున్నారు. అందుకే చట్టమన్నా, అధికారులన్నా నకిలీ వ్యాపారుల్లో భయంభక్తి లేకుండాపోతున్నది. ఇందులో కొందరి రాజకీయ నాయకుల హస్తం ఉండడంతో అధికారులు కూడాచర్యలు తీసుకోవడానికి వెనుకా ముందు ఆలోచించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విత్తన చట్టాన్ని మరింత పటిష్టంచేస్తూ రూపొందించిన ప్రతిపాదనలు ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాదాపు అటకెక్కించారనే చెప్పొచ్చు. అది పార్లమెంటు ఆమోదం పొంది చట్టరూపం దాల్చకుండా ఈ నకిలీ వ్యాపారులే అడ్డుపడుతున్నారనే ప్రచారానికి బలం చేకూరేలా పాలకపెద్దల ధోరణులు ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్రం ఈ విత్తన చట్టానికి విముక్తి కల్పించాలి. రైతులను దగా చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న నకిలీ వ్యాపారాన్ని టాడా వంటి చట్టాలు ప్రయోగించి నిరోధించాలి. రాజకీయాలకు అతీతంగా ఆశ్రితపక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్ట వేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షం అంటూ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలంగడిపితే రైతులకు న్యాయం జరగదు. ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉంటాయి. వ్యవసాయ రంగం సంక్షోభంలోనే కూరుకుపోతూ ఉంటుంది. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననేవిషయాన్ని విస్మరించరాదు. రైతుల సంక్షేమం కోసమే చేశామని చెప్పుకుంటున్న చట్టాలే వారిని సంహరిస్తుంటే చూస్తూ ఉండడం భావ్యంకాదు. ●

# ప్రమాణాల అమలుపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచ లేదా అంతర్జాతీయ ప్రమాణాల దినోత్సవం ప్రతిసంవత్సరం అక్టోబరు 14న నిర్వహించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజినీర్స్ (ఎఎస్‌ఎంఈ) ఇంటర్నేషనల్ ఎలక్ట్రో టెక్నికల్ కమిషన్ (ఐఈసి) ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్‌ఓ) ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజినీరింగ్ టాస్క్‌ఫోర్స్ (ఐఈటిఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధిసంస్థలలో వినియోగదారులు, నియంత్రకాలు, పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ రోజు ఉద్దేశ్యం. వేలాది మంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపుకుంటారు. 1946 అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. దానికి గుర్తుగా అక్టోబరు 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపబడుతుంది. ఒకసంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రామాణిక సంస్థ ఏర్పడినప్పటికీ 1970 వరకు మొదటి ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపుకోలేదు.




ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలున్నాయి. ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారులలో అవగాహన పెంచుతారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేర్వేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014 అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజు ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది. 1947లో భారతదేశంలో బ్యూరోఆఫ్ ఇండియాన్ స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసనబద్ధమైన సంస్థగామార్చారు. అప్పటినుంచే ఐఎస్‌ఐ ముద్ర ప్రకటితమైనది. ఈముద్రగల వస్తువులు నాణ్యతకలిగినది. 1947లో భారతీయ ప్రమాణాలసంస్థ మొదటి రెండు విభాగాలను ఏర్పాటుచేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజినీరింగ్‌కు సంబంధించినది. ఈసంస్థ నిర్ణయించిన తొలి ప్రమాణి ఏమిటో తెలుసా! మన జాతీయ పతాకం ఎంతపొడవు, వెడల్పు ఉండాలన్నది ఈసంస్థ నిర్ణయించింది. 1951లోఆనాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూసంస్థ కార్యాలయంలో స్వీకరించారు. అంతే కాదు మెట్రిక్ విధానాన్ని దేశంలో1955లో ప్రవేశపెట్టారు. తర్వాత తూనికలు, కొలతల పరిమాణాన్ని, చట్టాన్ని ఆమోదించింది. కాలక్రమంలో టెలికమ్యూనికేషన్స్, టీకాలు, నూనెగింజలు, తాగు నీరు, పాడిపరిశ్రమ వంటివి కూడా ఈసంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్‌ఐ మార్కుసంస్థ అనుమతిలేనిదే ఎవరూ వాడకూడదు. అన్ని సాంకేతిక పరీక్షలు, తనిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్‌ఐలైసెన్స్ ఇస్తుంది. ప్రతి సంవత్సరం రెన్యువల్‌చేసుకోవాలి. ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణసంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి. కనుక ఈరోజున స్టాండర్స్‌డేగా జరుపుకుంటారు. ●

# కార్పొరేట్ విషసంస్కృతికి చరమగీతం పలకాలి..

గడీల సుధాకర్ రెడ్డి

మానవ సమాజ పురోగమనానికై, హేతుబద్ధ అభ్యుదయ జీవనానికై సుఖమయ క్రమబద్ధ జీవనానికై మనం అనేక వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్నాం. ఆర్థిక వ్యవస్థ, విద్యా వ్యవస్థ, వైద్యవ్యవస్థ, రవాణా వ్యవస్థ, వ్యవసాయ వ్యవస్థ, సాంకేతిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ మొదలగునవి ముఖ్యమైనవి. ఏర్పాటు చేసుకున్న వ్యవస్థలన్నీ మానవ జాతి పురోగమనానికే అనేది నగ్నసత్యం. వీటన్నింటిని నడిపించేది రాజ్యాంగం. కింగ్ ఆఫ్ ఆల్ సిస్టమ్స్ ఈజ్ పొలిటికల్ సిస్టమ్. పొలిటికల్ సిస్టమ్ సరిగా నడవాలంటే నైతిక విలువలతో కూడిన విద్య అత్యవసరం. నైతికత లేని ఏ వ్యవస్థ అయినా మానవ జాతి అధోగతికి రహదారులు వేస్తుంది. ఇప్పుడునైతికత లోపం అన్నివ్యవస్థలలోపతాక స్థాయికి చేరుకుని అనేక అంతరాలు, అపసవ్య పోకడలు, వక్రమార్గాలు, అవినీతి, అన్యాయం, దుర్మార్గం, అమానుషత్వం చెలరేగి సగటు మనిషి జీవితం కడు దైన్యస్థితిలో కొట్టుమిట్టాడేలా చేస్తున్నాయి. అనవసరమైన ఆడంబరాల వెంపర్లాటలో భాగంగా బహులాంతస్తుల భవన నిర్మాణాలకై, కార్లు, కలర్ టీవీలు, ఖరీదైన కంప్యూటర్ల కొనుగోలుకు ప్రపంచీకరణ సృష్టిస్తున్న ప్రతి చెత్త వస్తువుల కొనుగోలుకై తహతహలాడుతూ వస్తు, ధన వ్యామోహంలో మునిగి తేలుతూ అక్రమార్జనకు ఆజ్యంపోస్తున్నారు. నిరాడంబర సంతృప్తికర జీవనం వెళ్లదీయాల్సిన చోట అధిక ధనసముపార్జన ఆశలసౌధంలో అసంతృప్తితో అతలాకుతలమవుతున్నాడు సగటు మానవుడు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల అన్నిరంగాలలో అధిక లాభార్జనకై మనిషి నిండు స్వార్థపరుడై మంచినీళ్ల వ్యాపారం, గుడుల, బడుల వైద్యశాలల, రవాణా, రాజకీయ వ్యాపారం మితిమీరిపోయి, కార్పొరేట్ విషసంస్కృతి మనిషి జీవితాన్ని అడుగడుగున ప్రభావితం చేస్తూ అతలాకుతలం చేయడం జరుగుతుంది. మనిషి స్వేచ్ఛ కార్పొరేట్ వ్యవస్థల కబంధహస్తాల్లో చిక్కుకుపోయింది. ఒక అమానవీయ సమాజం నెలకొంది. బహుళజాతి కంపెనీలు కార్పొరేట్ వ్యవస్థలను పెంచిపోషించి శాశ్వతీకరణ దిశలోరాజకీయ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకొని పరిపాలన సాగిస్తోంది. ఇప్పుడు కార్పొరేట్ రాజకీయాలు అనగా పెట్టుబడికి పెద్దపీట వేసే ధనవంతుల రాజకీయాలు నడుస్తున్నాయి. కానీ మనకు కావాల్సినవి గుణవంతుల రాజకీయాలు. గుణవంతులు లేని రాజకీయాల వలన సగటు మనిషి సవాలక్ష సమస్యలతో సతమతమవుతున్నాడు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వైద్యశాలలు పేరున విద్య, వైద్య వ్యాపారానికి తెరలేపి సగటు మనిషిని ఆర్థికంగా అణగతొక్కుతూ, దివాలా తీయించి ఆత్మహత్యలకు దారులు వేస్తున్నారు. విద్య, వైద్య వ్యాపారాలతోపాటు స్వార్థం తలకెక్కి మంచినీళ్ల వ్యాపారం, రవాణా వ్యాపారం, సేద్య వ్యాపారం, ఆఖరుకు భక్తినీ వ్యాపారంగా మార్చి విచ్చలవిడి దోపిడీ సంస్కృతికి దారితీసి అన్నదాతల, చేనేత కార్మికుల, విద్యార్థుల ఆత్మహత్యలకు బలవన్మరణాలకు రాచబాట వేశారు. నైతిక విలువలు శూన్యస్థితికి చేరి అయ్యోపాపం అనేవాళ్లు కరవై సమాజమంతా నైతిక సంక్షోభానికి గురైంది. ప్రజలనుద్ధరించడానికై ఎన్నుకోబడుతున్న పాలకులు కార్పొరేట్‌ల బానిసలుగా వ్యవహరిస్తూ ప్రజలకే ఎసరుపెట్టే ప్రజావ్యతిరేక సంస్కరణలను నిర్బంధంగా ప్రవేశపెడుతూ పేద, ధనిక అంతరాలను పెంచి పోషిస్తున్నారు. రాజకీయులు జీతభత్యాలు పెంచుకోవడం నూటికి నూరుశాతం వ్యాపార రాజకీయ సంస్కృతే. ఎన్నికల్లో విపరీతంగా పెట్టుబడి పెడుతూ ధన వ్యామోహాలు, ప్రజాపీడకులు రాజకీయరంగ ప్రవేశం చేయడం సర్వసాధారణమైపోయింది. ప్రజలతో మమేకమై తిరగాల్సిన నాయకమణులు వ్యక్తిగత సెక్యూరిటీ లేక తిరగలేని దుర్మార్గ రాజకీయాలు ప్రజల సొమ్ముతో ప్రజలనే వంచిస్తున్నాయి. అడుగడుగున మనిషి మౌళికావసరాలన్ని వ్యాపారమయమై ఫైలాక్‌ల సంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వస్తోంది. మిడాస్ లాగా ధనదాహంతో ఎవరికి వారే జీవనానికి కారకుడవుతున్నాడు. వ్యాపార చదువులు మనిషిని మృగంలా మార్చేస్తున్నాయి. ఆటపాటలు లేని చదువులు అన్ని అనర్థాలకు కారణమవుతున్నాయి. అన్ని రంగాలలో యాంత్రికత చోటు చేసుకుని చివరకు మనిషే యంత్రంలాగా పనిచేస్తున్నాడు. సహజ సిద్ధ భావనలన్నీ శుష్కించిపోయి తోటి మనుషులపై చూపాల్సిన కరుణ, జాలి, ప్రేమ, అనురాగం సహకారం భావన అడుగంటిపోయినాయి. ధనవ్యామోహంలోయాంత్రిక జీవనంలో ఆవిరైపోయినాయి. అనేకానేక అవలక్షణాలతోపైకి నీతులు చెప్తూ గోతులు తవ్వేమేడిపండు చందంగా పైన పటారం, లోన లొటారంగా మనిషి జీవితం తయారైంది. ఎవరేమనుకుంటే మనకేంది అనే ధోరణి మనిషి మెదడును ఆవరించింది. వైద్య వ్యాపారం సగటు అమానుషత్వాన్ని వ్యాపార వైద్యంపెంచి పోషిస్తుంది. శవాలను కూడా వదలకుండా లక్షల రూపాయలను లాగేస్తున్న కార్పొరేట్ వైద్యవిధానం నేడు నెలకొన్నా అడిగే నాథుడే లేడు. పాలకులనే విద్యావైద్య వ్యాపారులు శాసిస్తున్న పాలనలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. కార్పొరేట్ పన్నాగాలతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయినాయి. పోతూనే ఉన్నాయి. సహజ ఆహారం, సహజ సిద్ధమైన మంచినీళ్లులేని దైన్యస్థితి. అంతా కల్తీ. పండ్లు, ఆకుకూరలు కూరగాయలు, పాలు, ఔషధాలు అన్నీ కల్తే. కల్తీపెరిగిన నుండే కార్పొరేట్ హాస్పిటల్స్ రోగులతో కళకళలాడడం నేటి అభివృద్ధి. పర్యావరణ విధ్వంసం నేటిఅభివృద్ధి. కల్తీ కూడు తిని రోగాలపాలవ్వడమే నేటిఅభివృద్ధి. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, ఆర్థికసరళీకరణ విధానాల వికృత చేష్టలకు మనిషనేవాడు గల్లంతు కావడమే వాళ్ల నిరంతరం ఊదరకొడుతున్న అభివృద్ధి. ధనకేంద్రీకరణ అభివృద్ధి, రైతుల విద్యార్థుల ఆత్మహత్యలు బలవన్మరణాలు అభివృద్ధి ఇంకా అనేక వికృతరూపం దాల్చిన అభివృద్ధి 99.9 శాతాన్నిదోచి 0.1శాతానికి పెట్టడమే గతమూడున్నర దశాబ్దాలఅభివృద్ధి. అన్ని వ్యవస్థల ప్రక్షాళనకై నేటి యువత ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైంది. రాజకీయ వ్యాపారులను తిరస్కరించి ప్రజాసేవకులకు పెద్దపీట వేసేలా రాబోయే ఎన్నికల్లో ఆలోచించి ఓటువేయాలి ఓటర్లు. నిరాడంబర రాజకీయాలకు పెద్దపీటవేస్తేనే ప్రజల సొమ్ము ప్రజాభివృద్ధికి తోడ్పడుతుంది. అటువైపుగా రాజకీయాలను నడిపించేశక్తి ప్రజలఐకమత్యంతోటే సాధ్యం. ●



## ఆ సైరన్ల శబ్దం ఇంకా చెవుల్లో మార్మోగుతోంది
## ఇజ్రాయెల్ నుంచి భారత్‌కు తొలి బ్యాచ్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఇజ్రాయెల్ సేనలు, హమాస్ ఉగ్రవాదుల మధ్య భీకర పోరు కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను వెనక్కి తీసుకొచ్చే 'ఆపరేషన్ అజయ్' ప్రారంభమైంది. ఇందులో భాగంగా 200 మందికిపైగా భారతీయుల్ని తీసుకుని టెల్ అవీవ్ నుంచి ప్రత్యేక విమానం శుక్రవారం తెల్లవారుజామున ఢిల్లీ చేరుకుంది. యుద్ధ కల్లోలం నుంచి బయటపడి క్షేమంగా స్వదేశానికి చేరుకోవడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇజ్రాయెల్ నుంచి స్వదేశానికి వచ్చిన భారత పౌరులకు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్వాగతం పలికారు. వారిని ఆప్యాయంగా హత్తుకున్నారు. తొలి బ్యాచ్‌లో మొత్తం 212 మంది భారతీయులను వెనక్కి తీసుకున్నారు. వీరిలో కొందరు విద్యార్థులు కూడా ఉన్నారు. 'ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్' ఆధారంగా వీరిని స్వదేశానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా యుద్ధం సమయంలో ఎదుర్కొన్న భయానక అనుభవాలను వారు పంచుకున్నారు. 'అక్కడ సాధారణ పరిస్థితులనేవే లేవు. ఆ రోజు ఎయిర్ రెయిడ్ సైరన్ల మోతతో మేం నిద్రలేచాం. ఏం జరుగుతుందో తెలిసేలోపే కొన్ని చోట్ల రాకెట్ల వర్షం కురిసింది. దీంతో ఇజ్రాయెల్ అధికారులు మమ్మల్ని సమీపంలోని షెల్టర్లలోకి వెళ్లమన్నారు. ప్రజలు భయం గుప్పిట్లో బతుకుతున్నారు. మేం బయల్దేరే సమయంలో కూడా సైరన్లు మోగుతూనే ఉన్నాయి. ఆ సైరన్ల మోత ఇంకా మా చెవుల్లో మార్మోగుతూనే ఉంది. ఆ భయానక పరిస్థితులను వర్ణించలేం. మమ్మల్ని క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అని వారు పేర్కొన్నారు. భారత రాయబార కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం, ఇజ్రాయెల్‌లో దాదాపు 18వేల మంది భారతీయులున్నారు. వారిలో దాదాపు 14 వేల మంది కేర్‌టేకర్లే. వీరితో పాటు విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు, వజ్రాల వ్యాపారులు తదితరులున్నారు. వీరిని వెనక్కి తీసుకొచ్చేందుకు భారత్ 'ఆపరేషన్ అజయ్' ప్రారంభించింది. వీరి ప్రయాణ ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరించనుంది.

# 24 గంటల్లో గాజాను వీడండి.. పౌరులకు ఇజ్రాయెల్ ఆదేశాలు

**జెరూసలెం, అక్టోబరు 13:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. తమ దేశంలో హమాస్ మిలిటెంట్లు సృష్టించిన మారణకాండకు ప్రతిగా గాజాపై విరుచుకుపడుతోన్న ఇజ్రాయెల్ సైన్యం, రాబోయే రోజుల్లో వీటిని మరింత తీవ్రం చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలో ఉన్న 11 లక్షల మంది పాలస్తీనా పౌరులు 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని వీడాలని ఐడీఎఫ్ ఆదేశాలు జారీచేసింది.



అయితే ఆ ఆదేశాలపై ఐక్యరాజ్య సమితి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పరిణామాలు దారుణమైన మానవతా సంక్షోభాన్ని సృష్టిస్తాయని ఆందోళన వ్యక్తంచేసింది. ఉత్తర గాజాలో హమాస్ ఉగ్రవాదులు టన్నెళ్లలో దాక్కొన్నారని, వారిని పట్టుకునేందుకే ఈ రీలొకేషన్ ఆదేశాలు జారీచేశామని ఐడీఎఫ్ వెల్లడించింది. 'ఉత్తర గాజాలో ఉన్న పౌరులు తమ వ్యక్తిగత భద్రత కోసం తక్షణమే దక్షిణ ప్రాంతానికి తరలిపోవాలి. 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయండి. మిమ్మల్ని కవచాలుగా వాడుకోవాలని హమాస్ ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారు. వారి నుంచి దూరంగా వెళ్లండి. రాబోయే రోజుల్లో గాజా నగరంలోని హమాస్ నెట్‌వర్క్‌పై ఐడీఎఫ్ దాడులు పెంచనుంది. అమాయక పౌరులకు ఎలాంటి నష్టం కలగకూడదని మేం కోరుకుంటున్నాం' అని ఐడీఎఫ్ తమ ప్రకటనలో వెల్లడించింది. అటు, ఐక్యరాజ్యసమితికి ఇజ్రాయెల్ ఈ సమాచారాన్ని అందించింది. అయితే ఈ ఆదేశాలపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తంచేసింది. 'ఇలా రీలొకేషన్ జరిగితే అత్యంత దారుణమైన మానవతా సంక్షోభం నెలకొంటుంది. గాజాలో స్కూళ్లు, క్లినిక్‌లు నడుపుతున్న ఐక్యరాజ్యసమితి కేంద్రాలు, సిబ్బంది కూడా అక్కడి నుంచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. ఈ ఆదేశాలను వెనక్కి తీసుకోండి' అని ఐక్యరాజ్యసమితి సూచించింది. ఈ పరిణామాలు చూస్తుంటే గాజాలో ఇజ్రాయెల్ గ్రౌండ్ ఆపరేషన్ చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. తమ దళాలు గాజాలో క్షేత్రస్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయని ఇప్పటికే ఐడీఎఫ్ కూడా ప్రకటించింది. అయితే దీనిపై ఇజ్రాయెల్ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.



### బందీలను విడిపించేందుకు ఇజ్రాయెల్ సైన్యం డేరింగ్ ఆపరేషన్

హమాస్ మిలిటెంట్ల దాడి తర్వాత గాజాపై ఇజ్రాయల్ సైన్యం విరుచుకుపడుతోంది. ఇప్పటికే 1,500 మందికిపైగా మిలిటెంట్లను మట్టుబెట్టినట్లు ప్రకటించింది. గాజాకు నీరు, విద్యుత్, ఇంధన సరఫరాలు నిలిపివేసి హమాస్ స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ సైనికులు హమాస్‌తో ఏ విధంగా పోరాటం చేస్తున్నారో తెలిపే వీడియోను ఇజ్రాయెల్ ఫ్రంట్ ఫోర్స్ (ఐఎఫ్ఎఫ్) తమ ఎక్స్‌లో షేర్ చేసింది. 'శనివారం ఇజ్రాయెల్‌పై దాడిచేసి 250 మందిని హమాస్ బందీలుగా చేసుకొంది. గాజా సరిహద్దుల్లో వారిని బంధించిందనే సమాచారంతో ఇజ్రాయెల్ రక్షణ దళాలు హమాస్ మిలిటెంట్ స్థావరాలపై దాడి చేసి, బందీలను సురక్షితంగా విడిపించాయి. ఈ దాడిలో 60 మంది ఉగ్రవాదులను ఐడీఎఫ్ మట్టుబెట్టింది. హమాస్ దక్షిణ నేవీ కమాండర్ మహమ్మద్ అబు అలీని మా దళాలు అదుపులోకి తీసుకున్నాయి' అని ట్వీట్‌లో పేర్కొంది. వీడియోలో ఐడీఎఫ్ దళాలు ఉగ్రవాదులు నక్కి ఉన్న గదుల్లోకి తూటాల వర్షం కురిపించాయి. అనంతరం వారిని బయటకు రప్పించేందుకు గ్రెనేడ్‌తో దాడి చేసి బంధించాయి. దాడిలో పాల్గొన్న ఓ ఇజ్రాయెల్ సైనికుడి బాడీ కెమెరాలో ఈ దృశ్యాలన్నీ రికార్డయ్యాయి. ఈ వీడియోను ఇజ్రాయెల్ సైన్యం సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంతో వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా, హమాస్ చెరలో ఇంకా దాదాపు 150 మంది ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులు బందీలుగా ఉన్నట్లు తెలుస్తోంది. వారిని టన్నెళ్లలో బంధించినట్లు సమాచారం. వారిని విడిపించడం కోసం ఇజ్రాయెల్ సైన్యం గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే గాజాలోని పౌరులకు ఇజ్రాయెల్ సైన్యం తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. 24 గంటల్లో ఉత్తర గాజాలో ఉన్న 11 లక్షల మంది పౌరులు ఆ ప్రాంతాన్ని వీడాలని ఐడీఎఫ్ ఆదేశాలు జారీచేసింది. హమాస్ మిలిటెట్లు వారిని కవచాలుగా వాడుకోవాలని ప్రయత్నిస్తున్నారని, రాబోయే రోజుల్లో గాజా నగరంపై ఐడీఎఫ్ దాడులు పెంచనుందని, ఇందులో అమా యకులైన పౌరు లకు నషటనం కలగకూడదని కోరుకుంటున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది.

### ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతలు ఢిల్లీలో హైఅలర్ట్

ఇజ్రాయెల్-హమాస్ ధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలో సఘ విద్రోహ శక్తులు ఆందోళనలకు పాల్పడే అవకాశాలున్నాయని నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. దీంతో సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం, యూదుల మతపరమైన ప్రదేశాల వద్ద భారీగా పోలీసులు మోహరించారు.

అటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో నివసిస్తున్న ఇజ్రాయెలీ పౌరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాల్లోనూ భద్రతను పెంచారు. ఇజ్రాయెల్ దౌత్యవేత్తలు, సిబ్బంది, పర్యాటకులకు రక్షణ కల్పించాలని మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, గోవా తదితర రాష్ట్రాల అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో ఇప్పటికే అమెరికా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాల్లో పాలస్తీనీయన్లకు మద్దతుగా ఆందోళనలు చోటు చేసుకున్నాయి. యూదులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగే ముప్పు పొంచి ఉండడంతో ఆయా దేశాల్లోనూ భద్రతను పెంచారు. తమ దేశంలోకి చొరబడి నరమేధానికి పాల్పడిన హమాస్ ఉగ్రవాదులపై ఇజ్రాయెల్ సైన్యం విరుచుకుపడింది. ఉగ్ర నెట్‌వర్క్‌కు కేంద్రమైన గాజాలో వైమానిక దాడులు కొనసాగిస్తోంది. మరోవైపు ఉగ్రవాదులను సమూలంగా ఏరిపారేసేందుకు గ్రౌండ్ ఆపరేషన్‌కు కూడా సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలోని పాలస్తీనా పౌరులు 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీచేసింది.

### ఇజ్రాయెల్ దాడుల్లో 13 మంది బందీలు మృతి:హమాస్

గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో తమ వద్ద ఉన్న 13 మంది బందీలు మృతి చెందినట్లు హమాస్ వెల్లడించింది. ఇజ్రాయెల్ మెరుపు దాడులకు దిగిన హమాస్ మిలిటెంట్లు విదేశీయుల సహా 150 మంది పౌరులను బందీలుగా తరలించుకుపోయిన విషం తెలిసిందే. ఈ క్రమంలోనే వారిని విడిపించుకునే దిశగా ఇజ్రాయెల్ ఇప్పటికే గాజాకు నీరు, విద్యుత్ సరఫరా నిలిపి వేసింది. గాజాపై భీకర వైమానిక దాడులు జరుపుతోంది. అయితే, ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఆయా చోట్ల దాదాపు 13 మంది బందీలు మృతి చెందినట్లు హమాస్ ప్రకటించింది. వారిలో విదేశీలు కూడా ఉన్నట్లు వెల్లడించింది.గత 24 గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు దాడులకు పాల్పడిన అయిదు ప్రాంతాల్లో విదేశీయులతో సహా 13 మంది బందీలు మృతిచెందార్ణు అని హమాస్ మిలిటరీ



విభాగం వెల్లడించింది. అయిఏత వారి జాతీయతను వెల్లడించలేదు. ఇజ్రాయిఎల్‌సైతం ఈ ప్రకటనపై స్పందించాల్సి ఉంది. ఇదిలాఉండగా బందీలను విడిపించుకునేందుకుగానూ ఇజ్రాయెల్ ప్రస్తుతం గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతోన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఉత్తర గాజలో ఉన్న11 లక్షల మంది పాలస్తీనా పౌరులు 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని వీడాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఆదేశాలను ఐరాస ఖండించింది.

## బలమైన అభ్యర్థుల ఎంపికే టార్గెట్‌గా సిఇసి మీటింగ్

**భోపాల్, అక్టోబరు 13:** అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశాన్ని నిర్వహించింది. శుక్రవారంజరిగిన ఈ మీటింగ్‌కి ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యనేతలు అధిర్ రంజన్‌చౌదరి, అంబికాసోనీ, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమల్‌నాథ్ తదితర నేతలు పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తరఫున బరిలో దిగే నాయకులను ఎంపిక చేయడమే టార్గెట్‌గా మీటింగ్ జరిగింది. ఫైనలైజ్ అయిన అభ్యర్థుల లిస్టును త్వరలో ప్రకటించనున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు.




మధ్యప్రదేశ్‌లోని మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 17న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది. గతవారం సిఇసి సమావేశంలో మధ్యప్రదేశ్‌తో పాటు చత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు వీలుగా చర్చలు జరిగాయి. చత్తీస్‌గఢ్‌లో నవంబర్ 7,17 తేదీల్లో రెండో దశల్లో పోలింగ్ జరగనుంది. తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడిస్తారు.



## హాలీవుడ్ హీరో మైఖేల్ డగ్లస్‌కు సత్యజిత్‌రే అవార్డు

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** హాలీవుడ్ నటుడు, నిర్మాత మైఖేల్ డగ్లస్‌కు అరుదైన గౌరవం దక్కింది. సత్యజిత్‌రే జీవిత సాఫల్య పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు. 54వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ఈ పురస్కారాన్ని అందచేయనున్నారు. కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్‌సింగ్ థాకూర్ దీనిపై ప్రకటన చేశారు. మైఖేల్ డగ్లస్ భార్య క్యాథరీనా జీటా జోన్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. భారత సినీ నిర్మాత శైలేంద్రసింగ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఈ విషయాన్ని పోస్టు చేస్తూ డగ్లస్ ఫ్యామిలీకి కేంద్ర మంత్రి స్వాగతం తెలిపారు. భారతీయ వైవిధ్య సంప్రదాయాన్ని డగ్లస్ ఇష్టపడుతారని మంత్రి పేర్కొన్నారు. 1999లో సత్యజిత్‌రే జీవిత సాఫల్య అవార్డును ఏర్పాటు చేశారు. సినీ రంగంలో అసాధారణ సేవలు అందించిన వారికి ఈ అవార్డును అందచేస్తారు. అద్భుతమైన ప్రతిభ ఉన్న మైఖేల్ డగ్లస్ ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆయనకు ఆస్కార్ అవార్డులు దక్కాయి. అయిదు సార్లు గోల్డెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకున్నాడు. ఓసారి ఎమ్మీ అవార్డు దక్కించుకున్నాడు. వాల్‌స్ట్రీట్, బేసిక్ ఇన్‌స్టింక్ట్, ఫాలింగ్ డౌన్,ద అమెరికన్ ప్రెసిడెంట్, ట్రాఫిక్, బిహాండ్ దక్యాండలెబ్రా చిత్రాల్లో ఆయన నటించారు.

వన్ ఫ్లూ ఓవర్ దకొకూస్ నెస్ట్, ద చైనా సిండ్రోమ్, ద గేమ్ లాంటి చిత్రాలకు నిర్మాతగా చేశారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పామ్‌డియర్ గౌరవ పురస్కారాన్ని అందుకున్నారు.

## తల్లి గర్భాన్ని చీల్చి .. బిడ్డను పొడిచి.. హమాస్ నరమేధానికి ప్రత్యక్ష సాక్ష్యమిది!

**జెరూసలెం, అక్టోబరు,13:** ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఉగ్రవాదులు పాల్పడిన అకృత్యాలు యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. హృదయాలను ద్రవింపజేస్తున్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ దారుణం.. హమాస్ నరమేధానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలించింది. ఇజ్రాయెల్‌లోని అష్‌దోద్ ప్రాంతానికి చెందిన యోసి లాండ్.. జాకా అనే సంస్థలో వాలంటీర్‌గా పనిచేస్తున్నారు. ప్రమాదాలు, ప్రకృతి విపత్తుల సమయంలో అసహజ మరణాలు సంభవించినప్పుడు ఈ సంస్థలో వాటంటీర్‌గ ఆపనిచేస్తున్నారు. ప్రమాదాలు, ప్రకృతి విపత్తుల సమయంలో అసహజ మరణాలు సంభవినప్పుడు ఈ సంస్థ అక్కడి మృతదేహాలను సేకరిస్తుంటుంది. గత 33 ఏళ్లుగా ఇదే పని చేస్తున్న యోసి లాండొ. తాజాగా జరుగుతున్న యుద్ధంలోనూ విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని దశాబ్దాలపాటు భయానక రీతిలో ఛిద్రమైన ఎన్నో శరీరాలను దగ్గర్నుంచి చూసినప్పటికీ తాజాగా మారణహోమంలో శవాల దిబ్బలను చూసి అతని గుండె బద్దలైంది.. హమాస్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఓ గర్భిణి మృతదేహాన్ని చూసి అతడికి కన్నీళ్లు ఆగలేదట. తల్లి పొట్టనుచీల్చి మరీ లోపలున్న బిడ్డనుచంపడం చూసి తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారట..! ఒళ్లు గగుర్పొడిచే ఆ భయానక ఘటనలను అతడు ఓ అంతర్జాతీయ మీడియాకు వివరించారు. 'శనివారం ఉదయం నేను సైరన్ల శబ్దాలు విని ఉలిక్కిపడి లేచా. ఉలికనఇకపడి లేచా. రాకెట్ దాడులు జరుగుతున్నట్లు హెచ్చరికలు రావడంతో క్షణాల్లోనే షెల్టర్లలోకి వెళ్లిపోయాం. అప్పటికే ప్రధాన భూభాగంలోకి హమాస్ మిలిటెట్లు చొచ్చుకొచ్చారని మాకు తెలిసింది. ఈ దాడి జరిగాక మే మృతదేహాలను సేకరించేందుకు మా బృందంతో కలిసి గాజా సరిహద్దుకు బయల్దేరాం. దారిలో మేం చూసిన దృశ్యాలు ఒళ్లు గగుర్పాటుకు గురిచేశాయి.సరిహద్దు సమీప ప్రాంతంలో కార్లు ఎన్నో బోర్లాపడి ఉన్నాయి. ఎన్నోశవాలు చెల్లాచెదరుగా పడి ఉన్నాయి. ఇన్నేళ్లుగా ఇలాంటి దారుణాన్ని చూడలేదు.



ఒక రోడ్డుపై ఉన్న మృతదేహాలను సేకరించేందుకు వెళ్లా ఆరోడ్డుదాటాలంటే 15 నిమిషాల సమయం పడుతుంది. కానీ ప్రతి మృదేహాన్ని బ్యాకుల్లోపెడుతూ మేం ఆ రోడ్డు దాటటానికి 11 గంట సమయం పట్టిందంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అక్కడి నుంచి కిబ్బుట్‌లో బీరీ ప్రాంతానికిచేరా ఇది గాజాకు కేవలం 5కి.మీ. దూరంలో ఉంటుంది. అక్కడ మొదట ఒక ఇంట్లో ఓ మహిళ మృతదేహాన్ని చూగగానే నాకూ,మా బృందానిక సహనం కోల్పోయాము. ఆమె పొట్టను చీల్చి అందులో బిడ్డ ఉంది. ఇంకా బొడ్డుతాడు తెగని బిడ్డను పొడిచి చంపారని కన్నీటిపర్యంతరమయ్యారు. కొందరు పౌరులను వెనక్కికట్టి వారిని హింసించి చంపిన ఆనవాళ్లున్నాయని లాండొ తెలిపారు. కొందరు యువతలపై లైంగి తాడులలకు పాల్పడ్డారని పేర్కొన్నారు.100 పైగా ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కొల్పోయారు. ఈప్రాంతానికి సమీపంలోని సూపర్‌నోవా మ్యూజిక్ ఫెష్టివల్‌పై హమాస్ జరిపిన మారణహోమంలో270 మంది ప్రాణాలు కొల్పోయారు.

## నైజీరియా వైమానిక దాడుల్లో 100 మందికిపైగా బందిపోట్లు మృతి

**కానో, నైజీరియా, అక్టోబరు 13:** నైజీరియా వాయువ్య ప్రాంతంలో బందిపోటు మిలిషియా సమూహంపై ఆ దేశ సైనిక జెట్ విమానాలు వైమానిక దాడులు జరిపగా దాదాపు 100 మంది సాయుధులను కాల్చి చంపాయని రెండు సైనిక దళాలు, స్థానికులు తెలిపారు. దేశంలోని వాయువ్య ప్రాంతంలోని జంఫారా స్టేట్‌లో మంగళవారం బాంబుదాడులు జరిగినట్టు నైజీరియా వైమానిక దళం ధ్రువీకరించిందని, అయితే కచ్చితంగా ఎంతమంది చనిపోయారనే విషయమై తాను స్పష్టం చేయలేనని వైమానికదళ అధికార ప్రతినిధి తెలిపారు. చాలా యేళ్ల నుంచి వాయువ్య, సెంట్రల్ నైజీరియర్ రాష్ట్రాల ప్రజలను స్థానికంగా బందీపోట్లు వ్యవహరించే గూండాలు గ్రామాలపై దాడులకు తెగబడి గ్రామస్థులను చంపడమో, అపహరించుకుపోవడం ద్వారా బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో ఈ గూండాలు కాలేజీలు, పాఠశాలల నుంచి కిడ్నాప్‌లకు పాల్పడుతున్నారు. అపహరించి తెచ్చిన విద్యార్థులను దాచిపెట్టేందుకు ఈ బందీపోట్లు, గూండాలు జంఫారా, కట్సినా, కదునా, నైజేల్ రాష్ట్రాల్లోని విశాలమైన అటవీ ప్రాంతాలను ఎంచుకుంటున్నారు.

కాగా, ఈ వైమానిక దాడుల్లో పాల్గొన్న సైనికాధికారుల్లో ఒకరు మాట్లాడుతూ.. యుద్ధ విమానాలతో నిర్వహించిన ఈ వైమానిక దాడుల్లో వంద మందికిపైగా బందిపోట్లు మృతి చెంది ఉంటారని, అంతకు రెండు రెట్లు తీవ్రంగా గాయపడి ఉంటారని అన్నారు. సమయానికి తమకు నిఘా విభాగం నుంచి అందిన కచ్చితమైన సమాచారం మేరకు బందిపోట్ల కదలికలపై నిర్ధారణ చేసుకున్నాకే ఫైటర్ జెట్‌లతో వైమానిక దాడులు జరిపామని ఆయన అన్నారు.

## ప్రాణ ప్రతిష్ఠ రోజు అయోధ్యకు రావొద్దు
### విజ్ఞప్తి చేసిన శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు

**ఉత్తరప్రదేశ్ , అక్టోబరు,13:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో జనవరి 22న జరిగే రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి గవర్నర్లు, ముఖ్యమంత్రులు విదేశీ రాయబారులు హాజరు కావద్దని శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు విజ్ఞప్తి చేసింది. ఆయోధ్యలో వారందరికీ తాము తగిన ఏర్పాట్లు చేసే అవకాశం లేనందునే ఇలా కోరుతున్నామని వివరించింది. స్థానిక అధికార యంత్రాంగం కూడా ప్రొటోకాల్ పాటించే పరిస్థితి లేదని ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. జనవరి26తరువాత దేశం నుంచే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామభక్తులను ఆయోధ్యకు ఆహ్వానిస్తున్నామన్నారు. వారంతా రామ్‌లాలాకు పూజలు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. శీతాకాలంలో వచ్చే ఇబ్బందులను దక్షిణ భారత యాత్రికులు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.



దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులను వివిధ సమయాల్లో ఆహ్వానించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు చంపత్ రాయ్ వెల్లడించారు. అలా వచ్చివారికి వసతి, ఆహార సదుపాయాలు ఏర్పాట్లు చేస్తామన్నారు.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధవేళ.. ఫ్రాన్స్ స్కూల్‌లో ఉగ్రదాడి

**పారిస్, అక్టోబరు,13:** హమాస్ ఉగ్రసంస్థను లక్ష్యంగా చేసుకుని గాజాలో ఇజ్రాయెల్ బాంబులతో విరుచుకుపడుతోంది. అయతే ఈ దాడులను వ్యతిరేకిస్తూ పాస్తీనాకు మద్దతుగా పలు దేశాల్లో ఆందోళనలు జరుగుతున్నా. దీంతో ఇతర దేశాల్లోయూదులపై దాడులు జరగొచ్చనే అనుమానాలు వ్యక్తంమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్‌లోని స్కూల్‌లో దుండగుడు కత్తితో దాడి చేయడం కలకలం రేపింది. ఉగ్రఘటన అయి ఉండొచ్చని పోలీసుల అనుమానిస్తున్నారు. ఉత్తర ఫ్రాన్స్‌లోని ఆరాస్ నగరంలోని ఓ స్కూల్‌లో శుక్రవారం ఓ దుండగుడు దాడికి పాల్పడ్డారు. పాఠశాలలోని చొరబడి కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఈ ఘటనలో ఓ టీచర్ ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని దుండగుడిని



అరెస్టు చేశారు.నిందితుడు ఆ స్కూల్లో పాత విద్యార్థి అయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అతడి దాడిలో ఫ్రెంచ్ లాంగ్వేజ్ భోధించే టీచర్ మృతి చెందగా.. మరో ఇద్దరు ఉపాధ్యాయులు గాయపడ్డారు. ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు అతడి సోదరుడిని కూడా అరెస్టు చేశారు. దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఉగ్రవ్యతిరేకంగానే ఈ దాడికి జరిగిందా? అనే దానిపై స్పష్టత లేదు. ఇటీవల పాలస్తీనాకు మద్దతుగా ఫ్రాన్స్‌లో ఆందోళనలు జరిగాయి. దీంతో అప్రమత్తమైన మేక్రాన్ సర్కారు. ఈ ర్యాలీలపై నిషేధం విధించింది. అయినప్పటికీ కొందరు నిరసన కారులు గురువారం ఆందోళనలు చేపట్టడంతో పోలీసులు వారిపై బాష్పవాయువు ప్రయోగించి చెదరగొట్టారు. కాగా గతవారం ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన మారణహోమంలో 13 మంది ఫ్రెంచ్ దేశస్తులు ప్రాణాలు కోల్పోయారు. దాడిజరిగిన నాటి నుంచి 17 మంది ఫ్రాన్స్ పౌరుల ఆచూకి గల్లంతైంది.

## ఆ వంద లాకర్లలో 500కోట్ల రూ. 50కిలోల బంగారం
## బిజెపి ఎంపి సంచలన ఆరోపణ

**జైపూర్, అక్టోబరు,13:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ రాజ్య సభ కిరోడి లాల్ మీనా సంచనల వ్యాఖ్యలు చేశారు. జైపూర్‌లో ఉన్న ఓ భవం లోని 100 ప్రైవేటు లాకర్లలో రూ.500 కోట్ల నల్లధనంతోపాటు 50కిలోల్లో బంగారాన్ని దాచి వుంచారని ఆరోపించారు. పోలీసులు వచ్చి వాటిని తెరవలాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే ఆ లాకర్లు ఎవరికి చెందినవని వివరాలు మాత్రం ఆయన బయట పెట్టలేదు. పోలీసులు వచ్చి లాకర్లను తెరిచేవరకు తాను అక్కడే కూర్చొని ఉంటానన్నారు. మరోవైపు నవంబర్‌లో జరగనున్న రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కిరోడిలాల్ మీనా సవాయి మాతోపూర్ నుంచి బరిలో ఉన్నారు. ఈ లాకర్లు తెరవనివ్వరన్నారు. జైపూర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా పై విధంగా వ్యాఖ్యలు చేశారు.

## యుద్ధం మరింత విస్తరించే అవకాశం

**జెరూసలెం అక్టోబరు,13:** హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై లెబనాన్, సిరియావైపుల నుంచి కూడా దాడులు ప్రారంభమయ్యాయి. అయితే, ఈ దాడులకు ఇజ్రాయెల్ ధీటుగా బదిలిస్తోంది. ఈ క్రమంలో ఇజ్రెల్ హమాస్ యుద్ధంపై ఇరాన్ సంచనల వ్యాఖ్యలు చేసింది. గాజాపై ఇన్రజాయెల్ దాడులు కొనసాగితే ఈ యుద్ధం మరింత విస్తరించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇప్పటికే ఆ సంకేతాలు కనిపిస్తున్నాయిన లెబనాన్ సిరియావైపు నుంచి జరుగుతున్న దాడులను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తల నేపథ్యంలో గురువారం ఇరాన్ విదేశాంగ మంతరి హుస్సేన్ అమీరబ్దుల్లాహియాన్ లెబనాన్ రాజధాని బీరుట్‌లో హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ లెబనాన్ నేతలను కలిశారు. అనంతరం మీడియా మాట్లాడుతూ.. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధ నేరాలు ఇదే రీతిలోకొనసాగితే యుద్ధం మరింత విస్తరించే అవకాశం ఉంది.

## దేశంలో కరోనా తాజా కేసులు - 37, మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 37 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,510కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,124మంది కోలుకోగా 349మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,037కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,764కి చేరగా,80,23,107మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి : డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి** సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం రాడిసన్ బ్లూ హోటల్లో



గురువారం జరిగిన ఇండియన్ సైబర్ క్రైంకి ఆర్డినేషన్ సెంటర్ మినిస్ట్రీ ఆఫ్ హోం ఆఫైర్స్ ఆధ్వర్యంలో 4వ రీజనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ జాయింట్ సైబర్ క్రైంకి ఆర్డినేషన్ టీం ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ రాజేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూదేశ వ్యాప్తంగా జరుగుతున్న సైబర్ నేరాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సమన్వయంతో పనిచేస్తూ సైబర్ నేరాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి సంవత్సరం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నాలుగవ రీజనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ జాయింట్ సైబర్ క్రైం కో-ఆర్డినేషన్ టీం వర్క్‌షాప్‌ను విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. సైబర్ నేరగాళ్లకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక అందిపుచ్చుకుంటూ సైబర్ నేరాలను సమర్ధవంతంగా ఎదుర్కొనాలన్నారు. ఎంహెచ్ఎ స్పెషల్ సెక్రటరీ శివగామి సుందరీ నందా ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న సైబర్ క్రైం తున్న దీరును తెలిపి వాటిని సమన్వయంతో ఎలా ఎదుర్కొనాలో వివరించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు పూర్తి సమన్వయంతో సైబర్ నేరాలను అదుపు చేయాలని, సైబర్ నేరాలను అదుపు చేయాలని, సైబర్ నేర కేసులు మరింత సమర్ధవంతంగా పరిశోధన చేసి సైబర్ నేరగాళ్లకు శిక్షలు పడేలా చేయాలన్నారు. అదే విధంగా పోగొట్టుకున్న నగదు తిరిగి బాధితులకు అందేలా చేయాలని, మహిళలు, పిల్లలు సంబంధజత క్రైంలకు పూర్తి అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ వర్క్ షాపులో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్‌లతో పాటు ఏపీ, తమిళనాడు, కేరళ, ఒడిశాతో పాటు యూనియన్ టెరిటరీ లక్షదీప్, అండమాన్ నికోబార్, పుదుచ్చేరి, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైకోర్టులో ఉండవల్లి పిటిషన్‌పై విచారణ నాలుగు వారాలు వాయిదా

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి: చంద్రబాబుపై** స్కిల్‌స్కాం కేసును సీబీఐకి అప్పగించాలని మాజీ ఎంపీ,న్యాయవాది ఉండవల్లి అరుణ్‌కుమార్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు నాలుగువారాలు వాయిదా వేసినట్లు సమాచారం.స్కిల్ స్కామ్‌లో సీబీఐ దర్యాప్తుకు ఆదేశించాలని ఉండవల్లి హైకోర్టును తన పిటిషన్‌లో కోరారు.మొత్తం 44 మందిని ప్రతివాదులుగా చేరుస్తూ కేసును సీఐడీ నుంచి సీబీఐ విచారణకు ఇవ్వాలని రిట్‌పిటిషన్‌లో ఉండవల్లి హైకోర్టును కోరారు.జస్టిస్ దుర్గాప్రసాద్, రవీంద్రబాబుల ధర్మాసనంకేసును నాలుగువారాలు వాయిదా వేసింది. ఉండవల్లి పిటిషన్‌పై వాదనలు సీనియర్ కౌన్సిల్ టాగుర్ యాదవ్ వాదించినట్లు సమాచారం.

## చంద్రబాబు ఆరోగ్యంపై టిడిపి శ్రేణుల ఆందోళన

### పార్టీశ్రేణులకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వని జైళ్లశాఖ డిజి

### ఇమెయిల్ ద్వారా వినతిపత్రం పంపిన అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్‌ను కలిసి మాట్లాడేందుకు పార్టీ శ్రేణులు సమయం కోరినా డిజి కార్యాలయం నుంచి అప్పాయింట్‌మెంట్ రాలేదు.. దీంతోరాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు జైళ్లశాఖ డిజికి ఇమెయిన్ ద్వారా వినతిపత్రాన్ని పంపారు. చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తున్న దృష్ట్యా ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని అలాగే ఆయన జైల్లో ఉన్న ప్రాంతాన్ని ఆయన ఆరోగ్యానికి తగ్గట్టుగా ఉంచాలని కోరారు. చంద్రబాబుకు చికిత్స అందించేందుకు ఆయన వ్యక్తిగత వైద్య బృందాన్ని అనుమతించాలని డిజికి పంపిన వినతిపత్రంలో పేర్కొన్నారు.



# తాడేపల్లి ప్యాలెస్ వేదికగా కుట్ర

## - చంద్రబాబుకు ఏదన్నా జరిగితే ఎపి అగ్నిగుండమే

## - రాష్ట్రవ్యాప్తంగా 31వ రోజు నిరసన, ఆందోళనలో టిడిపి శ్రేణుల ఆగ్రహం

**అమరావతి, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:**చంద్రబాబును ప్రజలనుంచి దూరం చేసేందుకే తాడేపల్లి ప్యాలెస్ వేదికగా కుట్ర జరుగుతోందని తెదేపా నేతలు అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు, ర్యాలీఉల, దేవాలయాల్లో పూజలు నిర్వహిచారు.. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ, 73ఏళ్ల చంద్రబాబు ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని అన్నారు. స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న ఆయన్ని 34 రోజులుగా జైల్లో కనీస సౌకర్యాలుకల్పించకుండా ఇబ్బంది పెట్టటమే కాకుండా ఆయన్ని అనారోగ్యంపాటు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు.. డాక్టర్ల పేరుతో జైలు సూపరింటెండెంట్ హెల్త్ రిపోర్టును ఇవ్వటం జగన్‌రెడ్డికుటిల రాజకీయంలో భాగం కాదా అని ప్రశ్నించారు. ఒక తెల్లకాగితంపై మీ ఇష్టమొచ్చినట్టు రాసుకుని సంతకం పెట్టే అథారిటీ జైలు అధికారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్‌రెడ్డిదే బాధ్యత అంటూ నేతలు పేర్కొన్నారు. కాగా శుక్రవారం జరిగిన ఆందోళన, నిరసన కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి.. ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి బొలిలనేని వెంకట రామారావు, ఆదేశాల మేరకు రావులకొల్లు సర్పంచ్ పూసాల వెంగపనాయుడు ఆధ్వర్యంలో షిర్డీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) ఆధ్వర్యంలోఎస్వీఎన్ కాలనీ ఆర్ కన్వెన్షన్‌లో విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కాకినాడు జిల్లా జగ్గంపేటలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ నవీన్ ఆధ్వర్యంలో శ్రీ సర్వకామదాంబ సమేత శ్రీఉమాచంద్రశేఖర స్వాఇ ఆలయంలో పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన చేశారు. రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో నగరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి అమరాతి మంగళగిరిలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన సైకిల్ యాత్రను పరిటాల సునీత, కాలువ శ్రీని వాసులు ప్రారంభించారు.. కదిరి ఇన్‌చార్జి కందికుట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో జో్యతిరావు పూలే విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆమంచర్ల గ్రామంలో సంఘీభావ సదస్సు చేపట్టి చంద్రబాబు అక్రమ అరెస్టు ప్రజలకు వివరించారు. మాజీ మంత్రి నారాయణ ఆధ్వర్యంలోనెల్లూరులోని నవాబు పేట శివాలయంలో పూజలు చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో కళ్యాదుర్గంలో నిరసన, ర్యాలీ చేశారు.. కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. తెనాలిలో మాజీ మంత్రి ఆలపాటి రాజా ఆధ్వర్యంలో చిట్టి ఆంజనేయస్వామి గుడి నాలుగు రోడ్ల కూడలిలో నిరసన చేపట్టారు.. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలతో పాటు యూనిట్‌స్థాయిలో ప్రతిఇంటికీ వెళ్లి చంద్రబాబు ఎలాటి తప్పు చేయలేదని వివరించారు..
జనగానపల్లె మాజీ ఎమెమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడి ఆధ్వర్యంలో శ్రీయాగంటి ఉమామహేశ్వరిస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.. చింతలపూడి నియోజకవర్గం చింతలపూడిలో గంటా మురళీ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన ధర్నానిర్వహించారు.. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందిర్పి మండలంలోని జామియా మసీదు లో మాజీ కోఆప్షన్ సభ్యుడు తాహీర్ బాషా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించార.



## టిడిపి నేత ఎంఎస్.రాజు సైకిల్ యాత్రను ప్రారంభించిన పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేపథయంలో ప్రజాస్వామ్య పరిరక్షణకై టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్.రాజు అనంతపురం నుంచి అమరావతి వరకు చేపట్టిన సైకిల్ యాత్రను శుక్రవారం మాజీ మంత్రి పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు. అనంతపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోశింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి జిల్లా నాయకులు శ్రీధర్‌చౌదరి, ఆదినారాణ, రామలింగారెడ్డి, గాండ్ల విశాలాక్షి, రామ్మోహన్‌నాయుడు, లక్ష్మినరసింహ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈయాత్రను ప్రారంభించిన అనంతరం మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. అనంతపురం నుంచి అమరావతి వరకు సైకిల్ యాత్ర చేపట్టడం మంచి నిర్ణమని, రాజుకి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. మార్గ మధ్యలో మరొకసారి కలిసి ఆయనకు సంఘీభావం తెలుపుతామని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచారని రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అన్నదే లేకుండాపోయిందని అన్నారు. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారని ఆయన క్షేమంగా బయటికి రావాలని ప్రతి గుండె ప్రార్థిస్తోందని అన్నారు. నిన్నటి నుంచి ఆయన ఆరోగ్యం సరిగా లేదని ఇలాంటి పరిస్థితుల్లో సరైన వైద్యం కూడా అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జైలులో వివిధ రకాల వ్యక్తులు ఉనా్నని వారి నుంచే ఆయన భద్రతలకు ముప్పు పొంచి ఉందని అన్నారు.

# ప్రజాక్షేత్రం నుండి చంద్రబాబును దూరం చేసేందుకు కుట్ర

## - చంద్రబాబుకు ఎలాంటి హాని కలిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## - మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త** ప్రతిపక్షనేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైఎస్ జగన్మోహనరెడ్డి కుట్రపన్నారని, ప్రజాక్షేత్రం నుండి చంద్రబాబును దూరం చేసేందుకు కుతంత్రాలు, యుక్తులు వేస్తున్నారని, చంద్రబాబు ఆరోగ్యంపై ఆందోళన కలుగుతోందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆందోళన వ్యక్తంచేశారు. శుక్రవారం వారు వేర్వేరు ప్రకటనల్లో చంద్రబాబును ఇబ్బందిపెట్టేందుకు ఎందుకైనా సాహసిస్తున్నారని, సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో చికిత్స అందించకుండా అక్రమ కేసులు బనాయించి 34 రోజులుగా జైలుకు పరిమితం చేశారని, క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబును ఆరోగ్యపరంగా దెబ్బకొట్టి ప్రజాక్షేత్రంలోని రానివ్వకుండా ఎత్తులు వన్నుతున్నారని ఆరోపించారు. దీర్ఘకాలంగా చర్మ సంబంధిత సమస్యవున్న కారణంగా ఆయనకు వేడి నీళ్ళు అందించమని కోరారని, వైసిపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా అవహేళనచేస్తూ జైలులో విలాసాలు కావాలా అంటూ వైఎస్‌ఆర్‌సిపి నాయకులు దుర్మార్గంగా వ్యాఖ్యానాలు చేస్తున్నారని ఆరోపించారు. డీహైడ్రేషన్ వల్ల అస్వస్థతకు గురయ్యేవరకు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.



తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో ఇదంతా కావాలని చేస్తున్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి సుస్పష్టం అవుతుందన్నారు. చంద్రబాబుకు చేసిన వైద్య పరీక్షల నివేదికను డాక్టర్లు కాకుండా జైలు సూపరింటెండెంట్ ఇవ్వటం దేనికి సంకేతమని ప్రశ్నించారు. 73 ఏండ్ల వయసుగల చంద్రబాబుకు హానీ చెయ్యాలనే పాలకులు కుట్రలు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే దమ్ములేక ఇలాంటి దుర్మార్గాలకు ఒడిగడుతున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబుకు తక్షణమే సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో చేర్చాలని, ఆయన కోలుకునే వరకు ఆసుపత్రిలోనే ఉంచాలని, నిపుణుల బృందంతో నిత్యం పర్యవేక్షణ ఏర్పాట్లు చెయ్యాలని వారు డిమాండ్‌చేశారు.

# జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే సియం జగన్ దే బాధ్యత

## - చంద్రబాబు ఆరోగ్యంపై డాక్టర్లు కాకుండా డిప్యూటీ సూపరింటెండెంట్ ఎలా రిపోర్ట్ ఇస్తారు

## - డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు ఎందుకు బయటపెట్టడం లేదు?

## - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు ఏదైనా జరిగితే సీఎం జగన్ దే బాధ్యత అని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లు కాకుండా డిప్యూటీ సూపరింటెండెంట్ ఎలా రిపోర్టు ఇస్తారని ప్రశ్నించారు. రాజమహేంద్రవరంలో విద్యానగర్‌లోని నారా లోకేష్ క్యాంపు సైట్‌లో యనమల రామకృష్ణుడు శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు ఆరోగ్యం



గురించి జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ అధికారి ఇచ్చిన నివేదికలో ఏముంది. ఏ రిపోర్టులు చూసి ఆరోగ్యం బాగుందని బులిటెన్ బయటకు ఇచ్చారని చేయాల్సిన కనీస పరీక్షలు చేయలేదు. రక్త పరీక్ష కూడా చేయలేదు. ఆరోగ్యం బాగోలేకనే చర్మంపై దద్దుర్లు, అలర్జీ వచ్చిందని చంద్రబాబు ఆరోగ్యంపై మొదటి నుండి ప్రభుత్వం, అధికారులు తప్పుడు సమాచారం బయటకు ఇస్తున్నారని హెల్త్ బులిటెన్ ఇచ్చినప్పుడు సంబంధిత అధికారులు విడుదల చేయాలి కానీ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ విడుదల చేస్తున్నాడని డాక్టర్లు పరిశీలించినట్లుగా ఆరోగ్య బులిటెన్‌లో లేదని చంద్రబాబు ముద్దాయి అన్న పదం వాడారు తప్ప డాక్టర్లు పరీక్షలు చేసినట్లు బులిటెన్‌లో లేదని డిప్యూటీ సూపరింటెండెంట్ తన సొంతంగా లేఖ రాసి బయటకు వదిలారని యనమల ఆరోపించారు. డాక్టర్లు పరీక్షలు చేసిన రిపోర్టులు ఎక్కడున్నాయని డాక్టర్ రిలీజ్ చేసిన మెడికల్ రిపోర్టు బయటపెట్టాలి కానీ పెట్టలేదని జైలులో చంద్రబాబు ఉండే రూము, అక్కడి పరిసర ప్రాంతం సరిగా లేకపోవడం వల్ల అనారోగ్య సమస్య వచ్చిందని ఓవర్ హెడ్ ట్యాంకుకు బోరు నీళ్లు వెళ్తాయని ఆ ట్యాంకు శుభ్రం చేస్తున్నారో లేదో తెలీదని అలాంటి నీళ్లతో చంద్రబాబు స్నానం చేయాల్సి వస్తోందని చంద్రబాబు జాతీయ స్థాయి నేత అని ఆయన గురించి ప్రభుత్వం తప్పకుండా ఆలోచించాలని యనమల అన్నారు. తప్పుడు కేసులు తప్పుడు సాక్ష్యాలతో అకారణంగా చంద్రబాబును ఇరికించారని డాక్టర్లపై ఒత్తిడి తెచ్చి చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ఉన్నది ఉన్నట్లు చెప్పడం లేదని 5 కేజీల బరువు తగ్గారని మరో 2 కేజీలు తగ్గితే కిడ్నీ సమస్య తలెత్తుందని దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఈ వయసులో చంద్రబాబును ఇలాంటి కష్టాలు పెట్టడాన్ని ఖండిస్తున్నామని ఆరోపించారు. చంద్రబాబు వద్దకు వ్యక్తిగత డాక్టర్లును అనుమతించాలని, మెడికల్ రిపోర్టు రాసే అధికారం సూపరింటెండెంట్‌కు ఎవరిచ్చారు. ఆరోగ్య సమస్యపై కోర్టును కూడా ఆశ్రయించి బుద్ధి చెప్తామని చంద్రబాబు ఆరోగ్య పరీక్షలు చేసి డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు ఎక్కడుంది. చంద్రబాబు ఆరోగ్యం పాడైనా పర్వాలేదన్న కక్షపూరిత వ్యవహారంలో ప్రభుత్వం ఉందన్నారు. ఏయే మందులు ఇస్తున్నారో కూడా చూపించడం లేదు. రూల్ ప్రకారం లోకల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జైలును సందర్శించవచ్చు. కానీ అనుమతించడం లేదని రామకృష్ణుడు వ్యాఖ్యానించారు.

# కీచక ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి

## లైంగిక దాడికి పాల్పడిన టీచర్‌పై తల్లిదండ్రుల ఆగ్రహం

**ముత్తుకూరు(నెల్లూరు), అక్టోబర్ 13,ప్రభాతవార్త** సభ్యసమాజం తలదించుకునేలా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే అభంశుభం తెలియని చిన్న పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడిన సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలోని పిడతాపోలూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనపై గ్రామస్తులు మాట్లాడుతూ తెలుగు పండిట్‌గా పనిచేస్తున్న సిహెచ్.కరుణాకర్ పిల్లల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ లైగింక దాడులకు పాల్పడుతున్నారని ఈ విషయాన్ని పిల్లలు ఆలస్యంగా చెప్పడంతో నిలదీసేందుకు స్కూల్‌కి వెళ్లిన తల్లిదండ్రులకు ఆయన సెలవులో ఉన్నారని



గ్రామస్తుల నుంచి సమాచారం తెలుసుకుంటున్న ఎస్సై

ప్రధానోపాధ్యాయులు సమాధానమివ్వడంతో పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఎంఈవో-2 హేమసుందర్ రావు సంఘటనా స్థలానికి చేరుకుని పిల్లల తల్లిదండ్రులతో,విద్యార్థినులతో మాట్లాడుతూ మీ బిడ్డలపై లైగింక దాడులకు పాల్పడుతున్నారని మీరు చెబుతున్నారని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు లిఃత పూర్వకంగా అందజేస్తామని మీడియా ముఖంగా ఆయన తెలిపారు.అయినప్పటికీ తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ముత్తుకూరు ఎస్సై శివకృష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులతో మాట్లాడారు.

పిల్లలు ధైర్యంగా తమను ఇబ్బంది పెడుతున్నారని ఎస్సై ముందుకు వచ్చారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ పిల్లలపై ఇలాంటి ఆహత్యాలకు పాల్పడితే ఎవ్వరినైనా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.తల్లిదండ్రులు అతనిపై పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు.తల్లిదండ్రులు వెంటనే పోలీస్‌స్టేషన్‌కు అతనిపై ఫిర్యాదు చేశారు.



## అందరికీ సాయం చేయాలనే వ్యక్తి ముఖ్యమంత్రి జగనన్న

### స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారు

### - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలమూ ప్రజలకు కష్టాల కన్నీళ్లు లేకుండా చూస్తారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలంలో జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మండల వైద్యాధికారులతోపాటు ప్రత్యేక వైద్య నిపుణులు ప్రతి గ్రామానికి వెళ్లి శిభిరాలు ఏర్పాటు చేసిన ప్రజలకు వైద్య పరీక్షలునిర్వహిస్తారు. తగిన మందులు, మాత్రలు అందజేస్తారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం సిఫార్సు చేస్తారు. ప్రతి నెలా సచివాలయానికి వచ్చి వైద్యులు పరీక్షలు చేస్తారు. ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా ఏదో ఒక పథకం ద్వారా పేదల ఖాతాల్లో డబ్బులు జమా చేస్తున్నారు అని ఎమ్మెల్యే తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో 370 కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నారు అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆరోపణ చేశారు. ఈ కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబును జైలుకు పంపారు. దీనిపై పరిటాల సునీత రాద్ధాంతం చేస్తోంది ఎమ్మెల్యే విమర్శించారు. ఆమె భర్తజైల్లో ఉన్నప్పుడు ఏ రోజు ధర్నా చేయలేదు. చంద్రబాబును అరెస్టు చేస్తే బెయిల్‌కు అప్పీలు చేసుకుని బయటకు రావచ్చు.

# టిడిపివి ప్రయోజనం లేని వ్యూహాలు

## - ఎంపి విజయసాయిరెడ్డి



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 13,ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విడుదల కోసం టీడీపీ ప్రయోజనం లేని వ్యూహాలను పన్నుతోందని వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రీజనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి విమర్శించారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో రెండు రోజుల పాటు నిర్వహించిన ప్రజాప్రతినిధుల సమన్వయకర్తల పరిశీలకుల సమీక్ష సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వినూత్న రీతిలో నియోజకవర్గాల వారీగా స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సామాన్యులకు మరింత చేరువ చేసేందుకు ఈ తరహా సమీక్ష సమావేశాలు దోహదపడతాయని అన్నారు. తమ ప్రభుత్వ పరిధిలోని సీఐటీ అవినీతిపరుడైన చంద్రబాబును అరెస్టు చేసిందని తెలిపారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టు అయిన చంద్రబాబు ఆరోగ్యం బాగోలేదని రాష్ట్రాన్ని నవయువకుడిలా అభివృద్ధి చేస్తాడని చెప్పిన నోటితోనే వయసు పైబడిందని పలు వ్యూహాలను ప్రచారం చేస్తున్నారన్నారు. నారా లోకేష్‌ను అమిత్‌షానే పిలిపించుకున్నారని ట్విట్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ గూండాలు న్యాయస్థానాలను, న్యాయమూర్తులను సైతం వదలడం లేదని ఆరోపించారు. చంద్రబాబుకు మద్దతుగా కేంద్రానికి లేఖ రాసిన పురందేశ్వరి 2024 వరకు బీజేపీలోనే కొనసాగుతారని చెప్పగలరా అని ప్రశ్నించారు. చంద్రబాబు అవినీతిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీలో కొనసాగుతున్న పురందేశ్వరి చంద్రబాబు అవినీతిలో ఎంత వాటా పొందారో చెప్పాలన్నారు. చంద్రబాబుకు తిరుగులేని ఎలర్జీ వచ్చిందని ఎద్దేవ చేశారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో ఎవరు సమర్థులో ప్రజలకు అర్ధమవుతుందన్నారు. 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తి అవినీతిపరుడుగా నిలబడ్డాడని తప్పక శిక్ష పడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ అన్ని సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు.

# మహ్మద్ రఫీ హత్య కక్ష సాధింపు చర్యే!

## -మాజీ శాసన మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్

రాచంద్రాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త: బొప్పరాజుపల్లిలో జరిగిన మహ్మద్ రఫీ హత్య కక్ష సాధింపు చర్యలో భాగమేనని మాజీ శాసన మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్ అన్నారు. శుక్రవారం బొప్పరాజుపల్లిలో రఫీ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. టిడిపి అధికారం చేపట్టాక రఫీ భార్యకు ప్రభుత్వ ఉద్యోగ ం కల్పించేందుకు బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామ న్నారు. అదే విధంగా రఫీ పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తామన్నారు. రఫీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా, కో అప్షన్ సభ్యుడుగానూ పార్టీకి ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. రఫీ సేవలను గుర్తించిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని సిఫార్సుల మేరకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రఫీ కుటుంబానికి అండగా నిలవాలని తనను పంపడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన సిద్ధిక్, ఎర్ర సాహెబ్, ఖాదర్ వల్లీ పాత కక్షలతో కుట్రపూరితంగానే రఫీని మట్టుబెట్టారని ఆరోపించారు. రఫీ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నట్లు దుయ్యబట్టారు. వందకు వందకు శాతం 2024 ఎన్నికలలో టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ముస్లీమ్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మస్తాఖ్ మౌలాలీ, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ఖాజా పీర్, టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, మాజీ ఎంపిపి బింధుమాదవి, నాయకులు చినబాబు, ఉమాపతి నాయుడు, సోము రాయల్, ప్రకాష్ యాదవ్, జనార్ధన్ చౌదరి, మునిరత్నం నాయుడు, తతదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శునకం ఇందుకు గోల్డ్‌మెడల్

## - హోంమంత్రి తానేటి వనిత చేతుల మీదుగా ప్రదానం

**చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పోలీస్ డాగ్ ఇందు' స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించింది. రాష్ట్ర హోమ్‌మంత్రి తానేటి వనిత చేతుల మీదుగా పోలీసు శునకం ఇందు, దాని హ్యాండ్లర్ పిడి అఫ్సర్‌భాషలు ఈ గోల్డ్‌మెడల్‌ను అందుకొన్నారు. ఈ మేరకు మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి పోలీసు జాగిలాలు ఇందు, రోసిలు జిల్లాకు చేరాయి. జిల్లా పోలీసు జాగిలం రాష్ట్ర స్థాయి గోల్డ్‌మెడల్ సాధించడంతో ఎస్పీ రిశాంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. విజయవాడలోని 21వ ఎపి ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ మంగళగిరిలోని సిటిసిలో బేసిక్ కానైన్ అండ్ కెనైన్ శిక్షణ పొందిన ట్రైనింగ్ పోలీసు జాగిలాలు, వాటి హ్యాండ్లర్లకు మిడ్ టర్మ్ పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల్లో చిత్తూరు జిల్లాకు చెందిన పోలీస్ లేబ్రడార్ జాతి డాగ్ ఇందు' గోల్డ్ మెడల్ సాధించింది. ఈ పరీల్లో డాగ్ విధేయత, ట్రైనింగ్‌లోని అన్ని విభాగాల్లో ఇందు మొదటి స్థానం కైవసం చేసుకొంది. అలాగే ఎక్స్‌ప్లోజివ్ విభాగంలో చిత్తూరు జిల్లా నుండి వెళ్ళిన మరో పోలీస్ డాగ్ రోసి లాబ్రాడార్ రిట్రీవర్‌తో పాటు దాని హ్యాండ్లర్ టి.దినేష్ కానైన్ అండ్ కెనైన్ హ్యాండ్లర్ ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసుకొంది. ఈ సందర్భంగా ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా హత్య, దొంగతనం, బాబు పేలుళ్ళ,



టెంపుల్ డ్యూటీలు, విఐపి బందోస్తు తదితరాలు జరిగినప్పుడు జిల్లాకు శిక్షణ పొందిన డాగ్‌లను డిజిపి కెవి రాజేంద్రనాథరెడ్డి ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ ఎస్పీ సుమిత్ సునీల్ గరుడ్ శిక్షణ పొందదానికి పోలీసు డాగ్స్‌ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో అత్యంత ప్రతిభ కనబరచి గోల్డ్‌మెడల్ సాధించి చిత్తూరుకు వచ్చిన ఇందు' దాని హ్యాండ్లర్ అఫ్సర్‌భాషా, ఎక్స్‌ప్లోజివ్ విభాగంలో డాగ్ రోసి' లాబ్రడార్ రిట్రీవర్, దాని హ్యాండ్లర్ టి.దినేష్‌లను ఎస్పీ అభినందించారు.

# ఆలిండియా ఒబిసి చైర్మన్‌తో గిడుగు రుద్రరాజు భేటీ



**విజయవాడ,అక్టోబరు 13, ప్రభాతవార్త :** ఆల్ ఇండియా ఓబిసి చైర్మన్ కెప్టెర్ అజయ్ యాదవ్‌తో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గురువారం భేటీ అయ్యారు. బిసి కుల గణనకు కాంగ్రెస్ అధిష్టానం పూర్తి మద్దతు ప్రకటించిన నేపథ్యంలో.. ఢిల్లీలో జరిగి భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసి కులాల సంఖ్యాపరమైన అంశాలతో పాటు ఆర్థిక, రాజకీయ స్థితిగతుల మీద ఈ భేటీలో చర్చించినారు. సిడబ్లుసి తీర్మానాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చే విధంగా.. ఏపిలో బిసి కులాల జనగణనకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపైన ఇరువురి భేటీలో చర్చ జరిగింది.

# పాఠశాలల తనిఖీలు తప్పనిసరి

## - డిఇఓ, డివైఇఓలు, ఎంఇఓలకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశం

**చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను ప్రతి నెలా తనిఖీలు నిర్వహించి నివేదికలు పంపాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావుతో పాటు డివైఇఓలు, మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శుక్రవారం జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, వార్డు సచివాలయాలను తనిఖీ చేశారు. చిత్తూరులో వరదప్పనాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాల, సంతపేటలో నేషనల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, సంతపేటలోని 48వ వార్డు సచివాలయంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరదప్పనాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆయన 8వ తరగతి విద్యార్థులతో ముఖాముః కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థుల నోట్స్‌ను స్వయంగా తనిఖీ చేశారు. తరగతిలో మొత్తం 37 మంది విద్యార్థులుండగా షోషియల్ సబ్జెక్టుకు సంబంధించి 30 మంది విద్యార్థులు పూర్తి అయిన సిలబస్ నోట్స్ రాయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల నోట్స్‌ను తనిఖీ చేయని పాఠశాల ఉపాధ్యాయుడితో పాటు హెడ్మాస్టర్, డివైఇఓ, డిఇఓలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ మున్సిపల్ పాఠశాలలో ఆయన 4వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఇంగ్లీషు, గణితం, ఇవిఎస్ సబ్జెక్టుల్లో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి నుండి ఆయన సమాధానాలు రాబట్టారు. ఈ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు బాగా పని చేస్తున్నారని వారిని అభినందించి వారితో ఆయన ఫోటో తీసుకొన్నారు. అలాగే చిత్తూరు రూరల్ మండలం మాపాక్షి హైస్కూల్‌లో 6వ తరగతి విద్యార్థుల విద్యా బుద్దులను ఆయన పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థులు సైన్స్ నోట్స్‌లను తెలుగులో రాస్తుండటంతో సంబంధిత టీచర్, హెడ్మాస్టర్లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయేంద్రరావు, డివైఇఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

**గుడిపాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శ్రీరంగంపల్లి, బొమ్మసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శుక్రవారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ విద్యార్థులతో ముఖాముః నిర్వహించారు. విద్యార్థులో ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబులను సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు ట్యాబులను ఉపయోగిస్తున్న తీరును ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకురావాలని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాలు క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయడానికి హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో జరిగిన నాడు-నేడు పనుల తీరును ఆయన అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయేంద్రరావు, డివైఇఓ చంద్రశేఖర్, ఎంఇఓ రామనాయక్, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కురువ సంఘం ఎలక్షన్స్ కమిటీ చైర్మన్‌గా నెమలి వరం ఈశ్వరయ్య ఎన్నిక

## 15న మదనపల్లిలో సమావేశం



రాష్ట్ర కురువ సంఘం ఎలక్షన్స్ కమిటీ చైర్మన్‌గా నెమలి వరం ఈశ్వరయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కురుబ తరపున భవిష్యత్ కార్యాచరణ చేపట్టేందుకు వీలుగా రాష్ట్ర కురువ సంఘం ఎన్నికల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా నెమలి వరం ఈశ్వరయ్యను ఎన్నుకున్నట్లు నిర్వహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు కురుబలు 30 లక్షల జనాభా ఉన్నదని, 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికలలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒక ఎంపి సీటు మూడు ఎమ్మెల్యే సీట్లు ఇ వ్వాని, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒక ఎంపి సీటు మూడు ఎమ్మెల్యేల సీట్లు ఇవ్వాలని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఒక ఎంపి సీటు ఒక ఎమ్మెల్యే సీటు సాధజంచడానికి అన్ని రాజకీయ పార్టీలను అధ్యక్షులను కలసి డిమాండ్ చేయడానికి రాష్ట్ర కురుబల ఎన్నికల కమిటీని ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కురువులపై జరిగే దాడులను ఎదుర్కోవడానికి, తెలంగాణ ప్రభుత్వం తరహాలో 90 శాతం సబ్సిడితో కురుబలకు రుణాలను సాధించడానికి అన్ని రాజకీయ పార్టీల కురుబ రాజకీయ నాయకులను ప్రజాప్రతినిధులను ఒకే వేదిక మీద కలపడానికి రాష్ట్ర కురువ సంఘం ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా ఈశ్వరయ్యను ఏక గ్రీవంగా ఎన్నికున్నట్లుచైర్మన్ ఈశ్వరయ్య కురువ సంఘం సీనియర్ నాయకులు బోరంపల్లి ఆంజినేయులు, ఎలక్షన్ కమిటీ సభ్యులు రిటైర్డ్ లెక్చరర్ నారాయణ, శివానంద, అడ్వకేట్ మురళీ, శ్రీనివాసరావు, కప్పల శ్రీరాములు, వెనుతుర్ల మహేష్, సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర నూతన కమిటీ ఏర్పాటు జీలో జరిగే సమావేశానికి అన్ని జిల్లాల నుంచి ముఖ్య నాయకులు రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ పార్టీలకు చెందిన ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కుల శ్రేయస్సు కోరే వారు హాజరై సలహాలు సూచనలు ఇచ్చి నూతన కమిటీ ఏర్పాటులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఉత్తరాంధ్ర, సీమ అభివృద్ధికి కమిటీ

≫ సీఎస్ సాధారణ పాలనా కార్యదర్శులతో హైలెవల్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.నోడల్ ఏజెన్సీగా ప్రణాళిక విభాగాన్ని నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.ఇందుకు అనుగుణంగా జీవో నెంబరు 2004నను సీఎస్ జవహర్‌రెడ్డి జారీ చేసారు.ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించాల్సి ఉందని ప్రభుత్వం పేర్కొంది.కర్నూలు జిల్లాలోని ఆదోని అభివృద్ధి కోసం ఆదోని ప్రాంత అభివృద్ధి అథార్టీ ఏర్పాటు చేసారు.మంత్రాలయం, ఆదోని,ఆలూరు,ఎమ్మిగనూరు,పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభివృద్ధి కోసం ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం.విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం,అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు,సీఎం జగన్ వాగ్దానాల అమలును అధికారులు నిరంతరం సమీక్షిస్తారు,తదనుగుణంగా తక్షణ చర్యలు చేపడతారు.ఆయా జిల్లాల కలెక్టర్లు,ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తారు.సమీక్షలు చేస్తారు.తప్పనిసరిగా రాత్రి బస ఆయా ప్రాంతాల్లో చేస్తారు.ఆయా జిల్లాల్లో ఇందుకు సంబంధించి ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు అవుతుంది. దీంతో అధికారులు విధిగా ట్రాన్సిట్ అకామిడేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# లోకల్, నాన్‌లోకల్ మధ్య యుద్ధం

≫ ప్రాంతం నుంచి అనేకం రాజకీయ పదవులు అనుభవించి , ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం చేయకపోయినా, కనీసం ఇక్కడ ఉండడానికి కూడా ఇష్టపడటం లేదన్నారు. రామోజీరావుకు ఈ ప్రాంతంతో సంబంధాలు లేవు, రాధాకృష్ణకు ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తికాదు, వీరంతా ఒకప్పుడు సాధారణ జీవనం సాగించే వీరు కోట్లకు పడగలెత్తి ఏపీని దోచుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారన్నారు. అధికారాన్ని దోచుకుని, పంచుకోవడానికి వీరంతా రాజకీయ విన్యాసాలు చేస్తున్నారని మంత్రి విమరి ్శంచారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించినప్పటి నుంచి ఈ రాష్ట్రంలో 87శాతం కుటుంబాలకు మేలు చేసిందని సీఎం ప్రభుత్వమేనని అన్నారు. ఈ సోకాల్డ్ నాయకులు ప్రతిపక్ష నాయకులు అధికారంలో లేకపోతే భూమి బద్దలై పోతుందన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కానీ ప్రజలు వీరి లీలలను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని, వాస్తవాలు తెలుసుకుంటున్నారని మంత్రి చెప్పారు.

టీడీపీకి చెందిన గంటా శ్రీనివాసరావు,వయ్యాపుల కేశవ్ తదితరులు పెద్ద ఎత్తున భూదందాలకు పాల్పడితే అవి ఈ పచ్చ మీడియాకి కనిపించలేదా? అయితే ఇప్పుడు మాత్రం ఏపీలో ఏదో జరిగితోతోందంటూ విషప్రచారం చేస్తున్నారన్నారు. గీతం లో 40 ఎకరాలు కబ్జా జరిగితే ఆ విషయాన్ని మీడియాలో బాహ్య ప్రపంచానికి తెలియలేదని ఆయన అన్నారు. స్టేట్ గెస్టు హౌస్ కడుతుంటే కడుతుంటే , దానిపై అబాండాలు వేస్తున్నారని, సీఎం స్టేట్ గురించి ఆలోచిస్తుంటే, ప్రతిపక్షాలు రియల్‌ఎస్టేట్ గురించి ఆలోచిస్తున్నారని ఆయన ఆరోపించారు. వీరికి అధికారం ఇస్తే స్కాములు చేశారు తప్పా, అభివృద్ధి గురించి ఏమాత్రం ఆలోచించలేదని అన్నారు.

# విజయవాడ ఎసిబి కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకానందపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

## - ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచమల్లు హరినాథ్‌రెడ్డి డిమాండ్

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** విజయవాడ ఏసిబి కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకానందపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని, ప్రజాస్వామ్య వాదులందరూ ఈ దాడిని ఖండించాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ్స వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచమల్లు హరినాథ్‌రెడ్డి డిమాండ్ చేశ్వారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ఫైబర్ నెట్ కుంభకోణం కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పిటి వారెంట్ జారీ చేసేందుకు విజయవాడ ఏసిబి కోర్టు అనుమతించింది, కోర్టులో హాజరుపరచాలని కోర్టు వారు ఆదేశిచడంతో, చంద్రబాబు నాయుడు తరపు న్యాయవాదులు అసహనానికి లోనై, సిఐడి న్యాయవాదిగా ఉన్న స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకానందపై దాడికి న్యాయమూర్తి సమక్షంలోనే పాల్పడటాన్ని చూస్తే అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనే సందేహం కలుగుతుంది. విధి నిర్వహణలో భాగంగా కేసు దర్యాప్తు చేసి, కోర్టుకు ఆధారాలతో చూపిస్తూ చంద్రబాబును అరెస్టు చేసేందుకు పిటి వారెంట్ జారీ చేయమనడం తప్పా.. ఆధారాలు చూపిస్తే దాడులు చేస్తారా దాడులు, దౌర్జన్యాలకు భయపడేది లేదు. పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అనేది ఒక వ్యవస్థ మీరు వ్యవస్థలపై దాడి చేస్తున్నా రనేది గమనించండి. దాడి చేసిన వారు ఎంతటి వారైనా వెంటనే కేసు నమోదు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రజాస్వామ్య వాదులంతా ఈ దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# రేవంత్‌రెడ్డిపై పరువునష్టం కేసు కొట్టివేత

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డిపై మై హోం రామేశ్వరావు వేసిన పరువు నష్టం కేసును హైకోర్టు శుక్రవారం కొట్టి వేసింది. 2014లో మైహోం రామేశ్వరావు భూఆక్రమణలపై ఆధారాలతో సహా పత్రిక సమావేశంలో వివరించారు.

మైహోం రామేశ్వర్‌రావు రేవంత్‌రెడ్డిపై రూ .90 కోట్లకు పరువు నష్టం కోరుతూ హైకోర్టులో దావా వేశారు. రేవంత్ కౌంటర్ కేసు నమోదు చేశారు. ఇంతకాలం కేసు పరిశీలించిన హైకోర్టు కేసు నిరాధా రమైనదని కొట్టివేసింది.

# బాబుపై ఏదో కుట్ర జరుగుతోంది!

## టిడిపి నేత నక్కా ఆనంద్‌బాబు



**అమరావతి, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆరోగ్యపరిస్థితిపై రాష్ట్ర వ్యాప్తంగా వెల్లడవుతున్న ఆందోళనను కప్పిపుచ్చటం కోసం మనుషులనేవారు బయటకు మాట్లాడని విధంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలతో 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవతం పెనవేసుకున్న గొప్ప వ్యక్తి జైల్లో పడుతున్న ఇబ ్బందులు, నేడు విషమించిన ఆయన ఆరోగ్య పరిస్థితిపై తెలుగుదేశం నేతాలుగా తాము, తమ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తే సజ్జలకు ఎందుకు మంట అని అన్నారు. చంద్రబాబు హెల్త్‌బులెటిన్‌పై తాము ప్రశ్నిస్తే, దానికి అరగంటకో గంటకో పోయేవాళ్లకే హెల్త్ బులెటిన్ ఇస్తామని సజ్జల అనటం. ఆతని వాచాలతత్వానికి నిదర్శనం కాదా? అని అన్నారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టు సజ్జల వాఖ్యలున్నాయని అన్నారు..జగన్ సంస్థలో గుమస్తాగా పనిచేసిన వ్యక్తి నేడు ప్రభుత్వ సలహాదారు అయినంత మాత్రాన, దేశం గర్వించే నాయకుడైన చంద్రబాబు గురించి మతిలేకుండా మాట్లాడతారా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత, నైతికతో సజ్జల'కు లేవన్నారు.

'సజ్జల' ప్రభుత్వ సలహాదారా? రాజమహేంద్రవరం జైలుకు సలహాదారా? ఇంటినుంచి తెప్పించుకునే భోజనంలో చంద్రబాబే ఏదో కలిపించుకుని ఉంటాడంటున్న సజ్జల గతంలో అలాగే చేయమని జగన్‌కు, అతని కుటుంబ సభ్యులకు చెప్పారా అని అన్నారు. సజ్జల వ్యాఖ్యలు విన్నాక రాజమహేంద్రవరం జైలు పూర్తిగా ప్రభుత్వ స్వాధీనంలో ఉందని అర్థమైందన్నారు.. జైలులో చంద్రబాబు విషయంలో అధికారులు అనుసరిస్తున్న తీరు, ఆయనకు అందిస్తున్న వైద్యసేవలు చూశాక, సజ్జల వ్యాఖ్యలు విన్నాక ఈ ప్రభుత్వంపై , సిఎంపై అనేక అనుమానాలు కలుగుతున్నాయన్నారు.. ఇటి నుంచి భోజనం తెపి ్పంచుకుంటున్న చంద్రబాబే తనకి ఏదో అవ్వటానికి అనారోగ్యం కలిగేలా చేసుకుంటున్నారన్న సజ్జలకే గతంలో అలా చేసిన అనుభవం మెండుగా ఉన్నటుందని అన్నారు.. జగన్ జైలులో ఉన్నపుడు అలాగే చేయమని సజ్జల ఖైదీనెం 6093 కుటుంబ సభ్యులకు చెప్పినట్టు ఉన్నారన్నారు. చంద్రబాబుకు ఇంటి నుంచి భోజనం పంపించమని న్యాయస్థానమే చెప్పిందని, సజ్జలో, ఈ సైకో ముఖ్యమంత్రో చెప్పలేదన్నారు.. చంద్రబాబు వచ్చే భోజనాన్ని జైలు అధికారులు పరిశీలించాకే లోపలికి పంపిస్తున్నారని అన్నారు.. అలా తనిఖీ చేసేటపుడు ఈ ప్రభుత్వమే దానిలో ఏదైనా స్లోపాయిజన్ లాంటిది కలుపుతుందేమో అనే అనుమానం కలుగుతోందన్నారు.. అలా చేసి చివరకు చంద్రబాబుని, ప్రజల్లోకి రాకుండా చేయాలనే కుట్రలు చేస్తున్నారేమో అనే సందేహం ఉందన్నారు.. ఎందుకంటే ఎన్నికల కోసం, గెలుపుకోసం జగన్‌రెడ్డి, సజ్జల ఆయన పార్టీ ఇలాంటి దుష్టపన్నాగాలే పన్నుతుందన్నారు.. గతంలో ఇలానే కోడికత్తి , బాబాయ్ హత్యలాంటి ఘటనలు చూశాం కదా అని అన్నారు.

చంద్రబాబుకు స్నానానికి వేడినీళ్లు.. తాగటానికి మంచినీరు కూడ ఇవ్వరా? చంద్రబాబు విషయంలో ప్రభుత్వం కావాలనే జైల్లో ఆయనకు ఎలాంటి కనీస సౌకర్యాలు కూడ కల్పించటం లేదని ఆనంద్‌బాబు ఆవేదన్న వ్యక్తం చేశారు.. అఖరికి స్నానానికి వేడినీళ్లు ఇవ్వటం లేదన్నారు.. తాగటానికి కలుషిత నీరు ఇస్తున్నారని, జైల్లోని ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రంగా ఉంచటం లేదన్నారు.. ఇలాటి కనీస అవసరాలు కూడ ఇవ్వకుండా చంద్రబాబుని వేధిస్తున్నారంటే .. ఏదో కుట్రతో చేస్తున్నట్టు కాదా? అని ప్రశ్నించారు.. జైలు నుంచి బయటకు వచ్చేసరికి చంద్రబాబు పూర్తిగా కృంగి కుశించిపోవాలనే దుష్ట ఆలోచనలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి వస్తే తమకు పుట్టగతులుండవనే భయం జగన్, సజ్జలకు ఉందన్నారు.. జగన్‌రెడ్డి, అతని ప్రభుత ్వం ఎంతగా ఇలాంటి కుట్రలు చేసినా.. చంద్రబాబును టిడిపిని ఏమీ చేయలేరన్నారు.. చంద్రబాబు లక్ష్యంగా జగన్ చేసే కుట్రలన్నీ తిరిగి ఆయనకు అమలవుతాయని అన్నారు. చంద్రబాబును ఆపాలనుకోవటం, అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని అడ్డుకోవటం లాంటిదేనని జగన్‌రెడ్డి, సజ్జల తెలుసుకోవాలన్నారు. జగన్‌రెడ్డి గతంలో చంచల్‌గూడ జైలులో అత్తారింటో మాదిరి సకల భోగాలు అనుభవించారని, తన బతకుబండారం చంద్రబాబు భయటపెడుతున్నారే అక్కసులో జగన్ ఉన్నారన్నారు. అధికారం కోసం బాబాయ్‌ని దారుణంగా చంపిన జగన్,, దేనికైనా తెగిస్తారని, జగన్ మనస్థత్వం, వ్యక్తిత్వం బాగా తెలుసుకాబట్టే ఆయన తల్లి, చెల్లి వారి దారి వారు చూసుకున్నారన్నారు. జైలు అధికారులను ఎందుకు మారుస్తారని, కేవలం 30 రోజుల్లోనే ఇద్దరు జైలు ఇన్‌చార్జిలను ఎందుకు తప్పించారని ఆనంద్‌బాబు ప్రశ్నించారు. అడ్డంగా మీడియా ముందుకొచ్చి ఏదిపడిదే అది మాట్లాడటం తప్ప, సజ్జలకు, మంత్రులకు ఏం తెలుసు ? అని ఆనంద్‌బాబు నిలదీశారు.

# కారుపై దాడి చేయించిన మంత్రి రోజా

## - రానున్న రోజుల్లో టిడిపి ఉగ్రరూపం చూస్తారు: గాలి భానుప్రకాష్

**నగరి, అక్టోబరు 13 ప్రభాతవార్త:** నగరి ఏరియా ఆస్పత్రి వద్ద గాలి భానుప్రకాష్ కారుని వైసీపీ కార్యకర్తలు అడ్డుకుని దాడి చేసి కారుపై దాడి కారు అద్దాలు, కారు ధ్వంసం చేశారు. బాబుతో నేను కార్యక్రమం, కార్యకర్తల పరామర్శలు అనంతరం జనసేన కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో జరగనున్న రైతులకు అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతున్న సమయంలో ఈ దాడికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్పడ్డారని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ వాపోయారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం స్పీడ్ బ్రేకర్ వద్ద కాపు గాచి కారుపై దాడి చేసి వైసీపీ గూండాలుగా ప్రవర్తించారన్నారు. క్షణాల్లో సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంత్రి రోజా ఇంటిపై దాడికి యత్నించిన తెలుగుదేశం శ్రేణులని గాలి భానుప్రకాష్ వారించారు. ఓంశక్తి ఆలయం వద్ద నగరి తెలుగుదేశం శ్రేణులను వెళ్ళనీయకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఒక్కసారిగా వేలాదిగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు దూసుకురావడంతో పోలీసులు చేతులెత్తేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డుపై కూర్చుని ధర్నా చేసి దాడి చేసిన వారిపై కేసు పెట్టారు. అనంతరం గాలి భానుప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ సిగ్గు లేని రోజా ఉన్న మాటలు అంటే ఉలికిపాటుతో అభివృద్ధి చేయడం చేతగాక ఈ రోజు నా కారుపై దాడి చేయడం దుర్మార్గం. రోజా ఇంటి నుంచి నా ఇంటికి ఎంత దూరమో... నా ఇంటి నుంచి రోజా ఇల్లు అంతే దూరం.. అది గుర్తించుకునఇ మలుచుకుంటే మంచిది. ఈ రోజు ఒక్క క్షణం కనుసైగ చేసుంటే రోజా ఇల్లు మా తెలుగుదేశం కార్యకర్తలు తగులపెట్టేసుంటారని వ్యాఖ్యనించారు.

చేతనైతే ఈ మూడు నెలల్లో అభివృద్ధి ఏమైనా అభివృద్ధి చేయాలని, అంతే కాని ప్రతిపక్షాలపై దాడులు చేస్తుంటే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. టీడీపీ శ్రేణులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు.

# రాచపాళెం సాహిత్య సభ నేడు

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** ఈ నెల 14వ తేది శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్ట్ ్స కళాశాల డ్రామా హాల్‌లో రాచపాళెం రచించిన రెండు పుస్తకాలను ప్రముఖులు ఆవిష్కరించనున్నారు. అలాగే ఆయన సాహిత్య జీవతంపై ఇతరులు రాసిన ప్రత్యేక సంచిక విమర్శ పున్నవరం పుస్తకావిష్కరణ సభ ఉంటుంది. మధ్యాహ్నాంజరిగే సాహితీ సభకు ముఖ్య అతిథిగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి హాజరవుతారు. ప్రముఖ సాహితీ వేత్తలు డా. జూలూరు గౌరీశంకర్, ప్రొ. కొలకలూరి మధుజ్యోతి, బండి నారాయణస్వామి, డా. శాంతి నారాయణ, అట్టాడ అప్పలనాయుడు తదితరులు హాజరవుతారు.



# భద్రత, సమయపాలనతోనే ప్రయాణికులకు మెరుగైన సేవలు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రైళ్లను సురక్షితంగా నడిపేందుకు భద్రతా విధానాలను కచ్చితంగా పాటించాలని ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ అన్నారు. భద్రత, సమయపాలతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శుక్రవారం భద్రత, సమయపాలన, సరుకు రవాణా పనితీరుపై జీఎం సమీక్ష నిర్వహించారు. అలాగే విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ అంకిత భావంతో విధులు నిర్వర్తించిన 12 మంది ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ద మంత్ అవార్డులను వర్చువల్‌గా అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ అవార్డులు భద్రతా విధానాలను అనుసరించడంలో ఇతర ఉద్యోగులను ప్రేరేపిస్తాయన్నారు. అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కూడా ఎంతగానో సహాయ పడుతుందని పేర్కొన్నారు.

**ద.మ.రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్**

రైలు భద్రత కార్యకలాపాల్లో నిమగ్న మైన సిబ్బందికి ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ సెషన్‌తో పాటు సురక్షితమైన, సత్వర పని పద్ధతులను పాటించాలన్నారు. రైళ్ల సురక్షితంగా నడిపేందుకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేయడంపై దృష్టి సారిం చాలని సూచించారు. పని ప్రదేశాల్లో భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉండేలా తరచుగా క్షేత్ర స్థాయి తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సిమెంట్, ఆహార ధాన్యాలు, బొగ్గు ఇతర వస్తువుల లోడింగ్‌పై వివరణాత్మక సమీక్షను నిర్వహించిన జీఎం కాలానుగుణ డిమాండ్‌ల దృష్ట్యా బొగ్గు, ఆహార ధాన్యాలు, ఎరువులకు సంబంధించిన లోడింగ్ కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికా రులను ఆదేశించారు. డివిజన్ల వారీగా రైలు కార్యకలాపాల సమయపాలన, గణాంకాలపై కూడా పరిశీలించిన ఆయన ట్రాఫిక్ బ్లాక్‌లు, సాంకేతిక యంత్రాల వైఫల్యాలు మొదలైన సమయంలో మానవ శక్తిని సరైన రీతిలో వినియోగించడానికి సమయపాలనను మెరుగుపరచాలనీ, అలాగే, క్రియాశీల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు.

# పూల పండుగకు ముస్తాబైన తెలంగాణ

## నేటి నుంచి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పూల పండుగకు తెలంగాణ ముస్తాబైంది. పూలనే ప్రకృతిగా కొలుస్తూ తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు ఆడంబరంగా జరుపుకునే బతుకమ్మ పండుగ శనివారం ప్రారంభం కానుంది. చిన్నా పెద్దా అంతా కలసి బతుకమ్మను పేర్చి ఆట పాటలతో సందడి చేసే అందమైన పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగనుంది. శనివారం మహాలయ అమావాస్య నాడు ఎంగిలి పూలతో ప్రారంభమై...సద్దుల బతుకమ్మతో ముగియనుంది. బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణలోని పల్లెలు మొదలు నగరాల దాకా సంబరాలు అంబరాన్ని అంటుతాయి. అత్తారింటికి వెళ్లిన ఆడపడచులు పుట్టింటికి వచ్చి స్వయానా బతుకమ్మను పేర్చడం తెలంగాణ సంప్రదాయం. పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ అందమైన రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టూ లయబద్ధంగా ఆడతారు. ఈ పాటల సందర్భంగా ఆడపడచులు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, అన్నదమ్ముల మధ్య ఆప్యాయత వంటి ఎన్నెన్నో అంశాలను వివరిస్తారు. తమ ఇంటి ఆడపడచులు బతుకమ్మను పేర్చేందుకు పురుషులు ఉదయాన్నే గ్రామాల్లోకి వెళ్లి తంగేడు, మందారం, బంతి, సీతాజడలు, తామర పూలతో పాటు ఇంకా ఎన్నో పూలను తెస్తే మహిళలు అందంగా బతుకమ్మలను పేరుస్తారు. తొమ్మిది రోజుల పాటు సాగే సంబురాలలో భాగంగా బతుకమ్మకు ఒక్కో రోజు ఒక్కో నైవేద్యం సమర్పిస్తారు. తొమ్మిది రోజులు మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసలు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, బెల్లం, పాలతో చేసిన ప్రసాదాలను నైవేద్యంగా సమర్పిస్తారు. బతుకమ్మ సంబురాలలో చివరిదైనన సద్దుల బతుకమ్మ రోజు పెరుగన్నం, పులిహోర, కొబ్బరన్నం, నువ్వులన్నం చేస్తారు. ఇక, బతుకమ్మ పండుగలో భాగంగా ఆరో రోజు ఎలాంటి నైవేద్యాలు ఉండవు. ఆ రోజు బతుకమ్మ అలుగుతుందనీ, అందుకే ఆ రోజు బతుకమ్మను చేయరని పెద్దలు చెబుతుంటారు.



తొమ్మిది రోజుల పాటు అనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగను ఒక్కోరోజు ఒక్కో పేరుతో పిలుస్తారు. తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు వాన బయ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్లబియ్యం బతుకమ్మగా పూజిస్తారు. ఆరో రోజున అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మగా పిలుస్తారు. ఇక చివరి రోజైన ఆశ్వయుజ అష్టమి నాడు సద్దుల బతుకమ్మగా పూజించి గౌరమ్మను పాటలతో భక్తి శ్రద్ధలతో సాగనంపడంతో తొమ్మిది రోజుల సంబురాలు ముగుస్తాయి.

# గోపీచంద్ 32 మిలాన్ షూటింగ్ షెడ్యూల్ కంప్లీట్

మ్యాచోస్టార్ గోపీచంద్ హీరోగా శ్రీనువైట్ల కొత్త దర్శకత్వంలో చిత్రాలయం స్టూడియోస్ ప్రొడక్షన్ నెం1గా హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది.. మాస్, ఫ్యామిలీస్‌ను సమానంగా మెప్పించే యాక్షన్, కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను అందించటంలో సిద్ధహస్తుడైన శ్రీను వైట్ల, గోపీచంద్‌ను ఇంతకుముందు చేయని పూర్తివిభిన్నమన పాత్రలో ప్రజెంట్ చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో లావిష్‌గా రూపొందుతునన ఈచిత్రం మిలాన్ షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది..



ఇటలీ, మిలాన్‌లోనికొన్ని అద్భుతమైన లొకేషన్స్‌లో హీరో గోపీచంద్‌తోపాటు ఇతర తారాగణంపై సన్నివేశాలను చిత్రీకరించారు. స్టార్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ నేతృత్వంలో ఓ గ్రాండ్ సాంగ్‌ను కూడ ఈ షెడ్యూల్‌లో పూర్తిచేశారు. సినిమాలో చాలా భాగం విదేశాల్లో కొని అద్భుతమైన లొకేషన్లలో చిత్రీకరించనున్నారు. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ , ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి ఈచిత్రాన్ని చిత్రాలయం స్టూడియోస్‌పై భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.

# తెలంగాణ మంత్రిచే 'కెసిఆర్' మూవీ టైటిల్ రిలీజ్

గ్రీన్ టీ ప్రొడక్షన్స్ ఆద్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై రాకింగ్ రాకేష్ హీరోగా పరిచయం అవుతున్నారు. అంజి ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. తెలంగాణ ప్రాంతం బంజారా (తాండ) నేపథ్యంలో రూపొందుతున్న ఈచిత్రానికి కెసిఆర్ అనేటి పవర్‌ఫుల్ టైటిల్‌ను లాక్ చేశారు.. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి చేతులమీదుగా మల్లారెడ్డి యూనివర్సిటీలో 50 అడుగుల కటౌట్‌తో



50వేల మంది స్టూడెంట్స్ సమక్షంలో టైటిల్ లాంచ్ ఈవెంట్ జరిగింది.. తెలంగాణ రాష్ట్ర భాషా , సాంస్కృతిక శాఖ సలహాదారు డాక్టర్ మామిడి హరికృష్ణతోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈచిత్రంలో అనన్య హీరోయిన్‌గా నటిసోత ంది.. సీనియర్ నటుడు తనికెళ్ల భరణి, కృష్ణభగవాన్, ధనరాజ్‌తోపాటు తాగుబోతు రమేష్, రచ్చ రవి, జోర్దార్ సుజాత తదితరులు నటిస్తున్నారు. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు..

**రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నచిత్రం టైగర్ నాగేశ్వరరావు.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలోమయాంక్ సింఘానియా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈనెల 20న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నటి రేణుదేశాయ్ మీడియాతో మాట్లాడారు.**

**హేమలత లవణం పాత్ర గురించి చెప్పండి?**
హేమలతాలవణం గారిది లార్జర్ దేన్ లైఫ్ పర్సనాలిటీ.. ఆ రోజుల్లోనే చంబల, భుందేల్ ఖండ్ వెళ్లి అక్కడ డెకాయిట్‌లను కలిసి అనేక రిఫార్మ్స్ చేశారు.. అలాగే జోగిని వ్యవస్థపై అంతరానితనంపై పోరాటం చేశారు.. హేమలత లవణంగారు ఈసినిమా ద్వారా యంగర్ జనరేషన్ ఆడియెన్స్‌లో స్ఫూర్తిని నింపుతారు. ఇలాంటిగొప్ప పాత్ర చేయటం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. టైగర్ నాగేశ్వరరావు బిగ్‌మూవీ దర్శకుడు వంశీ ఈసినిమాతో నేషల్‌లెవల్‌కు వెళ్తారు.. అభిషేక్ గారి నిర్మాణంలో పనిచేయటం, రవితేజగారితో స్క్రీన్ పంచుకోవటం కూడ గొప్ప గౌరవంగాభావిస్తున్నాను. ఈచిత్రంలో ఈ పాత్రను పొందటం నా అదృష్టంగా భావిస్తున్నా.

## నా పూర్వజన్మ సుకృతం:



**మీ పాత్ర చేయటానికి ఎలా ప్రిపేర్ అయ్యారు?**
ఆవిడ గురించి తెలుసుకోవటానికి కొంత మందిని కలిశాను.. లవణం గారి మేనకోడలు కీర్తిగారిని విజయవాడలో కలిశాను.. ఆవిడ గురించి చలా సమాచారం ఇచ్చారు.. ఈ పాత్ర చేసినపుడు అవన్నీ సభాయపడ్డాయి.. సహజంగా నేను మాట్లాడేటపుడు నా తల ఎక్కువగా కదులుతుంది.. కానీ హేమలత లవణంగారు చాలా స్థిరంగా హుందాగా ఉంటారు.. .అలా స్థిరంగా ఉండే బాడీలాంగ్వేజ్‌పై వర్క్‌చేశాను.. అలాగే తెలుగుని కూడ స్పష్టంగా ప్రిపేర్ అయ్యాను. అమెలా కన్పించానికి చాలా నిజాయితీగా ప్రయత్నించా... ఈ పాత్ర నాకు చాలా తృప్తి నిచ్చింది.

**ఈ పాత్ర మీలో ఎలాంటి మార్పులు తీసుకొచ్చింది?**
చాలా మార్పులు తెచ్చింది.. సామాజికపరంగా ఇప్పటి వరకూ చేసింది...చిన్నపిల్లలు ఎవరూ ఆకలితో వుండకూడదనే నా లక్ష్యం ఎంతవరకూ కుదిరితే అంత ఆ దిశగా పనిచేయాలి

**రవితేజతో వర్క్ ఎలా అన్పించింది?**
రవితేజగారితో పనిచేయటం కచ్చితంగా గొప్ప అనుభూతి,, ఆయన గుఇరంచి ఈసినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లోమరింత చెబుతాను.. దీని కోసం ప్రత్యేకంగా ఒక స్పీచ్ కూడ ప్రిపేర్ అయ్యాను..

**నటనకుచాలా విరామం ఇచ్చారు కదా?**
నాకు నటించాలనే ఉంది... కానీ కథ, పాత్ర , దర్శకుడు, నిర్మాత ఇవన్నీ కలిసి రావాలి... టైగర్ నాగేశ్వరరావుకు మూడు కలిసొచ్చాయి... మంచి పాత్రలు వస్తే తప్పకుండా నటిస్తాను.

**ఈ సినిమా విషయంలో ఇప్పటి వరకు మీరు అందుకున్న బెస్ట్‌కాంప్లిమెంట్?**
ట్రైలర్ చూసిన మా అమ్మాయి ..వయసుకు తగ్గ పాత్ర చేసినందుకు చాలా గర్వంగా ఉందమ్మా... అని చెప్పింది.. ఇది నాకు బిగ్గెస్ట్ కాంప్లిమెంట్ప

**అకీరా హీరోగా ఎప్పుడుపరిచయం అవుతారు?**
హీరోగా చేయాలనే ఆసక్తి అకీరాకు ఈ క్షణం వరకూ లేదు.. అకీరాది చాలా భిన్నమైన వ్యక్తిత్వం ..పియానో నేర్చుకున్నాడు.. అలాగే ఫిల్మ్ ప్రొడక్షన్ గురించి కూడ నేర్చుకున్నాడు.. యోగా, మార్షల్ ఆర్ట్స్, కిక్ బాక్సింగ్..ఇవన్నీ నేర్చుకున్నాడు.. తనకి రైటింగ్ ఇష్టం.. ఒక స్క్రిప్టు తయారు చేశాడు.. అయితే ఇప్పటి వరకు నటుడిని అవుతానని మాత్రం చెప్పలేదు.. తను హీరో అవ్వాలని డిసైడ్ అయితే అందరికంటే ముందు నేనే ప్రకటిస్తా.

**నటన కొనసాగిస్తారా?**
నాకు నటన ఎపుడూ కొనసాగించాలనే ఉంటుంది.. నా వయసుకు తగ్గ పాత్రలు వస్తే తప్పకుండా చేస్తాను.



న్యూ ఫోటో షూట్ జాన్వీకపూర్

# 'వృషభ' ముంబైలో కొత్త షెడ్యూల్

టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ మేకా, మోహన్‌లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ 'వృషభ'.. శనయకపూర్, జహ్రాఖాన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలీఫిల్మ్స్, ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తంగా ఈసినిమాను నిర్మిస్తున్నారు. నంద కిశోర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ వ్యాస్, విశాల్ గుర్నాని , జహి పరేఖ్ మెహతా ,



శ్యామ్‌సుందర్,ఏక్తాకపూర్ ,శోభాకపూర్, వరుణ్ మథూర్, సౌరభ్ మిశ్రా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఏకకాలంలో తెలుగు,మలయాళీ భాషల్లో తెరకెక్కిన ఈమూవీని హిందీ,కన్నడ, తమిళ భాషల్లోకి రిలీజ్ చేయబోతున్నారు. కొత్త షెడ్యూల్ ముంబైలో ప్రారంభమైంది. అక్టోబర్, నవంబర్ మాసాలోల ఈ భారీషెడ్యూల్‌ను చిత్రీకరించేలా మేకర్స్ సన్నాహాలుచేశారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దసరా సందర్భంగా ఈమూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్‌చేయబోతున్నట్టు తెలిపారు.

# 'జోరుగా హుషారుగా షికారు పోదమ' నుంచి సాంగ్....



సంతోష్ శోభన్, ఫల్గుణి ఖన్నా హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా షికారు పోదమ. స్టోరీ క్యాబ్ ఎంటర్‌టైన్ మెంట్స్, ఎస్.ఒరిజినల్స్ అసోసియేషన్ విత్ ఎంఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై సుభాష్ చంద్ర దర్శకత్వంలో ప్రవీణ్ నంబారు, సృజన్ ఎరబో లు నిర్మిస్తున్నారు.. శుక్రవారం ఈచిత్రం నుంచి హ్యాపీ జర్నా.. అనే సాంగ్‌ను విడుదల చేశారు.. ర్యాప్ మిక్స్ చేసిన ఈ పాట జీవితం అనే జర్నీ గురించి అందులో ప్రేమ, భావోద్వేగాల గురించి వివరిస్తుంది.. పాట ఆహ్లాదక రంగా మనసుకు హత్తుకునేలా ఉంది. వెంగి రాసిన ఈ పాటను కార్తీక్ ఆలపించారు.. లవ్, ఎమోషన్స్ కలయికలో ప్రేక్షకులను మె ప్పించే గా ఉంటుందన్నారు. ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

# ఆర్జీవీ 'వ్యూహం' ట్రైలర్ లాంచ్

రాజకీయ కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని ప్రజా ఆశీర్వాదంతో సిఎంగా ఎదిగిన జగన్ రాజకీయ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రతిభింభిస్తూ వ్యూహం సినిమాను ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ రూపొందిస్తున్నారు.. ఈసినిమాను రామదూత క్రియేషన్స్ బ్యానర్‌లో దాసరి కిరణ్‌కుమార్ నిర్మిస్తున్నారు.. ఈసినిమాలో వైఎస్ జగన్ పాత్రలో అజ్మల్ నటిస్తున్నారు. వైఎస్ భారతి ఆపత్రలో మానస నటిస్తోంది.. ఈచిత్రాన్ని నవంబర్10న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.. ట్రైలర్‌ను శుక్రవారంలాంచ్‌చేశారు. ఈసందర్భంగా రామగోపాల్ వర్మ మాట్లాడారు.. తాను డైరెక్టుచేసిన సినిమాలన్నింటిలో 80శాతం ఏదో ఒక ఇన్సిడెంట్ ఇన్‌స్పిరేషన్ తోనే రూపొందిస్తానని తెలిపారు. పదేళ్ల క్రితం దివంగత సిఎం వైఎస్ఆర్ మృతిచెంది నపుడు జరిగిన యదార్ధ సంఘటలను నాకూ ఈ సినిమా చేసేందుకు స్ఫూర్తినిచ్చాయన్నారు..వైఎస్ మృతి నుంచి





నేటి వరకు జరిగిన ముఖ్యసంఘటనలు ఉంటాయన్నారు. అయితే అవి ప్రజలందరకీ తెలిసిన విషయాలు కావని అన్నారు. ఇన్‌సైడ్ జరిగిన విషయాలన్నీ చూపిస్తున్నామని తెలిపారు. నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, మేము వంగవీటి అనే సినిమాను రూపొందించినప్పటి నుంచి ఏదైనా గ్రేట్ మూవీ చేయాలని అనుకుంటున్నామని, మేం చేసిన రీసెర్చ్‌లో దేశంలో ఒక సిఎం కుటుంబం నుంచి వచ్చి 9 ఏళ్లు కష్టపడిన వ్యక్తిని చూడలేదని, ఏ సిఎం కొడుకు అన్ని కష్టాలు పడలేదన్నారు. మాకు ఆయన లైఫ్ కంటే ఇంట్రెస్టింగ్ కథ మరేదీ అన్పించలేదన్నారు. వ్యూవహం సినిమాలో ప్రజలకు తెలియని ఎన్నో గొప్ప ఇన్సిడెంట్స్ , విషయాలు ఉంటాయన్నారు. అవన్నీ ప్రజలకు ఒక సినిమా రూపంలో ఆకట్టుకునేలా చూపిస్తే బాగుంటుందని భావించి వ్యూహం మొదలుపెట్టామన్నారు. సమయానుకూలంగా చేస్తేనే ఏపనైనా బాగుంటుందని, ఇది వ్యూహంకు రైట్‌టైమ్ అనుకుంటున్నానని అన్నారు. ఇది జగన్ బయోపిక్ కాదన్నారు. ఆయన రాజకీయ జీవితంలో కొంత పిరియడ్ ఆఫ్ టైమ్ తీసుకుని ఆ టైమ్‌లో జరిగిన సంఘటనలు చూపిస్తున్నామని అన్నారు. కాగా వ్యూహంతోపాటు 'శపథం' అనే మరో సినిమాను కూడ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ రూపొందిస్తున్నారు. జనవరి 25న రిలీజ్ చేస్తున్నారు.

**నందమూరి బాలకృష్ణ హీరోగా, సక్సెస్‌పుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న చిత్రం భగవంత్ కేసరి.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించింది. శ్రీలీల కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం దసరా కానుకగా ఈనెల 19న విడుదల కానుంది. ఈనేపథ్యంలో శ్రీలీల మీడియాతో మాట్లాడారు.**

# పెద్దబాధ్యతగా భావిస్తున్నా



**'భగవంత్ కేసరి' డాటర్ రోల్ చేయటం ఎలా అన్పించింది?**
భగవంత్ కేసరి కథ నాకు చాలా నచ్చిది.. గ్లామర్ రోల్స్ చేయటానికి చాలా సినిమాలు ఉంటాయి.. ఒక ఎమోషనల్ డ్రైవ్, నటనకు ఆస్కారం ఉండే సినిమా ఇది.. నటనని నిరూపించుకునే సినిమాలా అన్పించింది.. ఇపుడు కాకపోతే మరో కొంతకాలం తర్వాత ఇలాంటి పాత్ర చేయ లేను.. ఈ పాత్ర చేయటానికి ఇదే సరైన సమయం. శ్రీలీల అనగానే ప్రేక్షకుల మనసులో డ్యాన్స్ అనే ముద్రపడిపోయిది.. ఇది చాలా పాజిటివ్ అయినప్పటికీ ఒక నటిగా నన్ను నేను నిరూపించు కోవాలని ఉంటుంది.. ఈసినిమాతో నాకు ఆ అవకాశం దొరికిందని అన్పించింది.

**బాలకృష్ణ తొలిసారిగా ఈ చిత్రం షూటింగ్ సెట్‌కు వచ్చినపుడు మీ రియాక్షన్ ఏంటి?**
మొదట షాట్ ట్రైలర్‌లో చూపించిన టైమింగ్ నేను పుష్అప్స్ చేయాలి... కానీ చేయలేకపోతుంటాను.. ఆయన పట్టుబట్టి చేయిస్తుంటారు.. షాట్ అయిన తర్వాత నిజంగా నీకు పుష్ అప్స్‌చేయటం రాదా? అని అడిగారు.. డైరెక్టర్‌గారే అలా చేయమన్నారని చెప్పాను. (నవ్వుతూ).. నిజానికి నాలోకొంచెం నెర్వస్ ఫీలింగ్ ఉంది.. ఆయన్ని కలిసినపుడు ఒక భయం ఉంది. అయితే ఆయన్ని కలిసిన మరుక్షణమే ఆ భయం పోయింది.. నిజంగా ఆయనకి యాప్ట్ పేరు పెట్టారు.. ఆయనది పసిమనసు ..చాలాస్వీట్.

**అనిల్ రావిపూడి సినిమాల్లోని హీరోయిన్స్‌కి ఒక ప్రత్యేక స్టైల్ ఉంటుంది. ఇందులో మీ పాత్రకు అలాంటి స్టైల్ ఇచ్చారా?**
ఈసినిమాతో అనిల్ రావిపూడిగారు కూడ ఒక డిఫరెంట్ స్టైల్‌కి వచ్చారు. మీర గమనిస్తే ప్రమోషనల్ మెటీరియల్ అన్నింట్లో ఆ డిఫరెన్స్ కన్పిస్తుంది.. ఇందులో నేను చేసిన విజ్జి పాత్ర కూడ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. విజ్జిపాప భయపడే అమ్మాయి.. అదే సమయంలో చలాకీగా ఉంటుంది.

**కాజల్‌తో వర్క్ గురించి?**
కాజల్‌ఆరు బ్యూటీ విత్ బ్రెయిన్.. అమేజింగ్ యాక్టర్.. చాలా స్వీట్ హార్ట్..ఆమె టైమిర్ అద్భుతం.. చాలా మంచి సలహాలు ఇచ్చారు. లా విషయాలు నేర్పారు.. కాజల్‌గారితో వర్క్‌చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ఆమెతో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి.. ఆమె కామెడీ టైమింగ్ నాకు చాలా నచ్చింది.. ఆమె నుంచి చాలా విషయాలు నేర్చుకోవాలి.

**ఇంత త్వరగా దాదాపుగా డజను సినిమాలకు చేరువైపోయారు? ఎలా అన్పిస్తోంది?**
చాలా ఆనందంగా ఉంది.. దేవుడికి, నాకు మొదట అవకాశం ఇచ్చిన రాఘవేంద్రరావుగారికి, నాపై నమ్మకం ఉంచిన ప్రతి దర్శకుడికి ధన్యవాదాలు.. నిజానికి ఇది పెద్ద బాధ్యతగా భావిస్తున్నాను.

# 'ఉపేంద్రగాడి అడ్డా' సాంగ్ చిత్రీకరణ

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆరోయన్ సుభాస్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచు యతరావు నిర్మిస్తున్నచిత్రం ఉపేంద్రగాడి అడ్డా.. ఈచిత్రం టైటిల్‌సాంగ్ చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది.. ఈపాటను హీరో కంచర్ల ఉపేంద్ర, వందమంది జూనియర్ ఆర్టిస్టులు , ఇరవైమంది డ్యాన్సర్లపైన భారీగా చిత్రీకరిస్తున్నారు.. ఊటిలోని అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరించటంతో షూటింగ్ పార్ట్ పూర్తవుతుంది.. ఈవిషయాన్ని నిర్మాత మీడియాకు తెలిపారు. సినీ హీరో కవాలన్న మా అబ్బాయి ఉపేంద్ర ఆసక్తిని గమనించి తనతో ఒకేసారి అయిదు సినిమాలు తీస్తున్నానని అన్నారు. అయిదు సినిమాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈనెల 29 మా అబ్బాయి పుట్టిన రోజు సందర్భంగా ఈసినిమాను బహుమతిగా ఇవ్వాలని అనుకుం టున్నట్టు తెలిపారు కార్యక్రమంలో దర్శకుడు ఆర్యన్ సుభాస్ ఎస్‌కె., హీరో కంచర్ల ఉపేంద్ర తదితరులు మాట్లాడారు.



## వచ్చెను బతుకమ్మ



అప్పుడే వచ్చెను ఉయ్యాలో
బతుకమ్మ పండుగ ఉయ్యాలో
బంగారు నగలు ఉయ్యాలో
బంగారు గాజులు ఉయ్యాలో
గుమ్మడీ పూలు ఉయ్యాలో
గునుగూ పూలు ఉయ్యాలో
వరుస వరుసలతోటి ఉయ్యాలో
వరుసగా పేర్వగా ఉయ్యాలో
అప్పుడే వచ్చిది ఉయ్యాలో
మా ఆడబిడ్డలు ఉయ్యాలో
ఆటలు ఆడంగ ఉయ్యాలో
పాటలు పాడంగ ఉయ్యాలో
పసుపూ కుంకుమలు ఉయ్యాలో
సత్తూ సద్దులు ఉయ్యాలో
గంగశివులతోటి ఉయ్యాలో
మెప్పులు పొందంగ ఉయ్యాలో
ఆటలు ఆడంగ ఉయ్యాలో
బతుకమ్మ పాటలు ఉయ్యాలో
కలకాలం పాడెదము ఉయ్యాలో
బతుకమ్మ ఆటలు ఉయ్యాలో
కలకాలంం ఆడెదము ఉయ్యాలో..

– లక్ష్మీ

## చెలి చిట్కా

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.



# తెలుగు ఆడపడుచుల 'బతుకమ్మ'



**తెలుగువారి సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతి బింబించేటటువంటి మహా పర్వదినం బతుకమ్మ పండుగ. తెలంగాణ ప్రాంతాలలో ఇటు బతకమ్మ పండుగ జరుగుతుంటే, అటు ఆంధ్రప్రాంతలో దసరా ఉత్సావాలు, దేవీశరన్నరాత్రులు ఎంతో ఉత్సాహంగా చేసుకుంటారు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరూ ఇరురాష్ట్రాలను కూడా పెద్ద పండగే విజయ దశమి పర్వదినాలు. బతుకమ్మ అనగానే తెలంగాణ పల్లెలు గుర్తుస్తాయి. ఇది తెలంగాణలోని ఆడపడుచులు వేడుకగా నిర్వహించుకుంటారు.**

సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగ నెలలు. ఈ నెలలలో రెండు పెద్ద పండుగలు జరుపు కుంటారు. ఈ పండుగలకు కనీసం పదిహేనురోజులు అటువైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయికలతో నిండిపోయుంటుంది. ఈ పండుగలలో ఒకటి బతుకమ్మ పండుగ. మరొకటి దసరా. అయితే బతుకమ్మ పండుగ మాత్రం తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పండుగ. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక ప్రతీక పండుగ. రంగురంగుల పూలతో త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలి పువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ ఇలా దేని ప్రత్యేకత దానిదే. తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఈ పండుగ తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి.

వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకంగా పూలను పేర్చి బతుకవమ్మా, బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో పాటల వెనుక ఉండే మర్మం ఇదే. ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలిరోజుల్లో వస్తుంది. అప్పటికే వర్షాలతో చెరువులన్నీ మంచినీటితో నిండి ఉంటాయి. రకరకాల పువ్వులు రంగురంగులలో ఆరుబయలులో పూసి ఉంటాయి. వీటిలో గునుగుపూలు, తంగేడుపూలు బాగా ఎక్కువగా పూస్తాయి. బంతి, చేమంతి, నందివర్ధనంలాంటి పూలకు కూడా ఇదే సమయం. సీతాఫలాలు కూడా ఈ కాలంలో ఒక పెద్ద ఆకర్షణ. అలాగే జొన్నపంట కోతకు సిద్ధంగా ఉంటుంది. వీటన్నింటి నేపథ్యంలో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిసౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమతమ అస్థిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరుణంలో బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది.



తొమ్మిదిరోజులపాటు సాగే బతుకమ్మకు ప్రతిరోజు ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ అంటారు. మహా అమావాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెద్దల అమావాస్య అంటారు. ఈ రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. తరువాత రోజు అటుకుల బతుకమ్మ, ఆ తర్వాత ముద్దపప్పు బతుకమ్మ, నానిన బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ ఇలా తొమ్మిది రోజు ఒక్కోరోజు ఒక్కో పేరుతో బతుకమ్మకు నైవేద్యం చేస్తారు. తొమ్మిదోరోజు సద్దుల బతుకమ్మ అంటారు. ఆశ్వయుజ అష్టమినాడు జరిపే బతుకమ్మ పండుగ అదే రోజు దుర్గాష్టమి కూడా జరుపుతారు. ఈ రోజు అయిదురకాల నైవేద్యాలు పెడతారు. తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు. ఈ పండుగ రోజుల్లో ఆడపడుచులు అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూలపండుగ జరుపుకుంటారు. చివరిరోజు చేసే సద్దుల బతుకమ్మ పండుగ అత్యంత మనోహరంగా ఉంటుంది. ఆ రోజు తంగేడు, గునుగు పూలను భారీగా తెచ్చి ఇంటిల్లిపాది కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారుచేస్తారు. ఇందులో గునుగుపూలు, తంగేడు పూలు ముఖ్యభూమికను పోషిస్తాయి. ఈ పూలను ఒక పళ్లెంలో వలయాకారంగా, రంగులు మార్చుకుంటూ పేరుస్తారు. ముందుగా తంగేడు ఆకులు, పూలు పళ్లెంలో పేర్చుతారు. ఆపై తంగేడు పూలతో కట్టలుగా కట్టిన కట్టలను పేర్చుతారు. మధ్య మధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. ఈ అమరిక ఎంత పెద్దదిగా ఉంటే అంత అందంగా ఉంటుంది. తెల్లని గునుగుపూలను రంగులతో అద్ది పెడతారు. పేర్చడం అయ్యాక పసుపుతో చేసిన గౌరిని పెడతారు. ఇలా పేర్చిన బతుకమ్మను ఇంట్లో పూజామందిరంలో పెట్టి దీపం, ధూపంతో అలంకరిస్తారు. సాయంకాలం అందరూ తమ తమ బతుకమ్మలతో ఒకచోట చేరి వాటిని మధ్యలో పెట్టి చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరీదేవిని కీర్తిస్తారు. ఆ తరువాత నీళ్లలో నిమజ్జనం చేసి పళ్లెంలో తెచ్చిన నీటితో వాయనాలు ఇచ్చిపుచ్చుకుంటారు. నైవేద్యాలను ఒకరికొకరు ఇచ్చుకుని ఇళ్లకు చేరుతారు.



– బి.మీనాక్షి

**బతుకమ్మను ఆడేటటువంటి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలను సమర్పిస్తారు.**

**1వ రోజు** – నువ్వులు, బియ్యపిండి, చక్కెర, మొక్కజొన్న (ఎంగలిపూల బతుకమ్మ)పండిని కలిపి సత్తుపిండిని నివేదిస్తారు.

**2వరోజు** - నానబియ్యం, బెల్లం, అటుకులు (అటుకుల బతుకమ్మ)

**3రోజు** - శనగపప్పు, బెల్లం, పాలు (ముద్దపప్పు బతుకమ్మ)

**4వరోజు** - నానబియ్యంలో బెల్లం, పాలు కలుపుతారు (నానబియ్య బతుకమ్మ)

**5వ రోజు** – అట్లు (అట్ల బతుకమ్మ )

**6వ రోజు**– అలిగిన బతుకమ్మగాం ఆడరు.

**7వ రోజు** – సకినాల పండిని వేపకాయ పరిమాణంలో చేసి నూనెలో వేయిస్తారు.(వేపకాయ బతుకమ్మ)

**8వ రోజు** – బెల్ల దంచి, నువ్వులు, వెన్న కలుపు తారు, వాటి ముద్దలు చేస్తారు (వెన్నముద్దల బతుకమ్మ)

**9వ రోజు** – దద్దొజనం, చింతపండు పులహోర, నిమ్మకాలో చేసిన పులిహోర, పల్లీలు, నువ్వులా కొబ్బరి, పుట్నాలను పొడి చేసి అన్నంలో కలుపుతారు. (సద్దుల బతుకమ్మ)

ఇవేకాకుండా మలిద ముద్దలను కూడా చేస్తారు. బియ్యం పిండిలో గాని, సజ్జలపిండితోగాని పంచదార లేదా బెల్లం కలిపి రొట్టెలు చేస్తారు. ఇలాంటి వాటితోపాటు పెరుగతోసద్దిచేసి అయిదు లేదా 9 రకాల సద్దులను (నైవేద్యాలను) నివేదన చేస్తారు.

## నూడుల్స్ సూప్

కావలసినవి : నూడుల్స్– 150 గ్రాములు, తరిగిన ఉల్లిపాయలు–పావు కప్పు, బీన్స్–ఐదారు, క్యారెట్–ఒకటి, క్యాబేజీ తురుము–పావు కప్పు, స్ప్రింగ్ ఆనియన్స్–రెండు (గార్నిష్ కోసం), కొత్తిమీర–ఒక కట్ట, స్వీట్ చిల్లీసాస్–మూడు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు–రెండు, సోయాసాస్–రెండు టీస్పూన్లు, నూనె–రెండు టీస్పూన్లు, జీలకర్ర పొడి–అర టీస్పూన్, గరం మసాలా–పావు టీస్పూన్, ఉప్పు–రుచికి తగినంత, కూర గాయల రసం– నాలుగు కప్పులు.



**తయారీ విధానం :** ముందుగా నూడుల్స్‌ని ఉడికించి పక్కన పెట్టుకోవాలి. బీన్స్, క్యారెట్, కొత్తిమీరను తరిగి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై వెడల్పాటి పాన్ పెట్టి నూనెవేసి వేడి అయ్యాక తరిగిన ఉల్లిపాయలు, దంచిన వెల్లుల్లి వేసి వేయించాలి. ఉల్లిపాయలు వేగిన తరువాత కట్‌చేసి పెట్టుకున్న బీన్స్, క్యారెట్, క్యాబేజీ తురుము వేసి తగినంత ఉప్పువేసి కలుపుకోవాలి. కాసేపు ఉడికిన తరువాత గరంమసాల, స్వీట్ చిల్లీసాస్, సోయా సాస్ వేసి కలియబెట్టుకోవాలి. ఇప్పుడు కూరగాయల రసం పోయాలి, చిన్నమంటపై ఐదు నిమిషాలు మరిగించాలి. అవసరమైతే కొన్ని నీళ్ల కలుపుకోవచ్చు. తరువాత తరిగిన కొత్తిమీర వేసి మరో ఐదు నిమిషాలు మరిగించాలి. చివరగా నూడుల్స్ వేసి, జీలకర పొడి వేసి కలియబెట్టుకోవలి. చిన్న మంటపై రెండు, మూడు నిమిషాలు ఉంచి దింపు కోవాలి. స్ప్రింగ్ ఆనియన్స్‌తో గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి. ❑

## చెడు కొవ్వును కరిగించేందుకు ..

**ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఉదయం వెళ్తే సాయంత్రం వరకు ఆఫీసులో కుస్తీ పడుతూ పని భారంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ తీరిక లేని జీవితంలో సమయానికి తినక పోవడం, జంక్ ఫుడ్ తినడం లాంటివి చేస్తున్నారు. ఫలితంగా నేటి యువతలో చాలా మంది స్థూలకాయులుగా మారుతున్నారు. మళ్లీ ఆ చెడు కొవ్వును కరిగించేందుకు జిమ్‌లో ఆప సోపాలు పడుతున్నారు. అవును ఇది నిజమే.. తగ్గేందుకు కొన్ని చిట్కాలు..**

▸ **రోజూ వ్యాయామం చేయాలి :** వ్యాయామానికి ఒక్కరోజు కూడా విరామం ఇవ్వకూడదు. ఎందుకంటే చెమట చిందిస్తేనే మీరనుకున్నది సాధించగలరు. మిమ్మల్ని మీరు స్థిమితపరచుకోండి. క్రమశిక్షణగా జిమ్‌కు వెళ్తూ కసరత్తులు చేయడం ద్వారా క్రమంగా బరువు తగ్గుతారు. మీ మనసులో ఫిట్ నెస్ అనేది ముందు వరుసలో ఉండాలి.

▸ **వారానికి సరిపడా డైట్ ఛార్ట్ పెట్టుకోండి :** సరైన సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలి. పోషకాలుండే ఆహార మేంటో పక్కాగా వారానికి సరిపడా ఛార్ట్‌ను తయారు చేసుకోవాలి. అందుకు సరిపడా ముడి సురుకులను వారానికి సరిపడా తెచ్చుకుంటే మంచిది.



▸ **కోరికలను నియంత్రించు కోండి :** ఆకలిని పూర్తిగా నియంత్రించు కోమని చెప్పం. మీ కిష్టమైన జంక్ ఫుడ్, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తినే సమయంలో కొంచెం కోరికలు కంట్రోల్ చేసుకోండి. అన్నిసార్లూ అవే తినే బదులు కొన్నిసార్లు తింటే చాలు అని అనుకొని

▸ **మీకు మీరు బహుమతి ఇచ్చుకోండి :** మీరు ఏదైనా కోరుకుంటే దాన్ని మీకు మీరు బహుమతిగా ఇచ్చుకోండి. మీకు నచ్చిన దుస్తులు లేదా ఎక్స్ బాక్స్ మిషన్ను కొనుక్కోండి. అయితే ఈ విధంగా ఎప్పుడు చేయాలంటే మీ శరీరంలో బరువు తగ్గినట్లు మీకు అనిపించిన పుడు మాత్రమే చేయండి. అప్పుడే మీకు ప్రేరణ కలుగుతుంది.

**రాత్రి త్వరగా తినండి:** ఎంతో మంది నిపుణులు మొదటగా చెప్పేది రాత్రుళ్లు త్వరగా తినమని. అంతేకాకుండా త్వరగా నిద్రించాలని కూడా చెబుతారు. అవును డిన్నర్‌ను త్వరగా పూర్తిచేస్తే జీర్ణం త్వరగా అవుతుంది. అంతేకాకుండా రాత్రుళ్ల మంచి నిద్రకూడా పడుతుంది.

▸ **ఉదయాన్నే ఇలా చేయండి :** ఉదయాన్నే చేయాల్సిన మొదటి పని వేడి నీటిలో నిమ్మరసం కలిపి ఆ ద్రావణాన్ని తాగడం అలవర్చుకోండి ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే కాఫీకి దూరంగా ఉంటే మంచిది. ❑

## దీంతో చర్మం తేమగా..



**వయసు పెరుగుతున్న కొద్దీ ముఖంపై ముడతలు, గీతలు ఏర్పడి ముఖం కళ తప్పుతుంది.** అలా జరగకుండా ఉండా లంటే రోజూ ఫేస్ సీరమ్ రాసుకోవాలి. అలా చేస్తే చర్మం కాంతిమంతంగా తయారవు తుంది. సరిపోయేంత నిద్ర లేనప్పుడు ముఖం డల్‌గా, అలసి పోయినట్టు కనిపిస్తుంది. అప్పుడు ఫేస్ సీరమ్ (మాయిశ్చరైజర్ కన్నా తేలికగా ఉండే జెల్ లేదా లిక్విడ్) రాసుకుంటే ముఖం కాంతిమంతంగా మారుతుంది. ఫేస్ సీరమ్ చర్మం లోపలి కణాల్లోకి వెళ్లి, చర్మానికి మృదుత్వాన్ని ఇస్తుంది. దీనిలోని రెటినాల్, కాపర్ పెప్టైడ్ ముఖం మీది ముడతలను తగ్గించి, చర్మాన్ని యవ్వనం ఉట్టిపడేలా మారుస్తాయి. ఫేస్ సీరమ్ ప్రధాన ఉపయోగాల్లో ఒకటి చర్మాన్ని తేమగా ఉంచడం. దీనిలోని హాయిలురోనిక్ యాసిడ్ చర్మానికి తేమను అందిస్తుంది. ❑

## నవరాత్రికి ఉపవాసం ..

**దేశవ్యాప్తంగా రేపటి నుంచి శరన్నవరాత్రులు ప్రారంభం అవుతాయి. ఈ నేపథ్యంలో ఉపవాసాలు ఉండేవారికి కొన్ని చిట్కాలు. భారతదేశపు అతిపెద్ద పండుగలలో విజయదశమి ఒకటి. విభిన్న ఆచారాలు, సంప్రదాయాలకు నిలయమై భారత్‌లో విజయదశమిని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలిచినా.. నవరాత్రి ప్రత్యేకత మాత్రం చెక్కు చెదరనిది. ఉపవాసాలు చేయచున్న వారికి కొన్ని సూచనలు:**

ఉపవాసం చేయు నేపథ్యంలో రోగ నిరోధక శక్తిని కాపాడుకోవడం అత్యంత ఆవశ్యకం. అయితే ఉపవాసాలు దగ్గర పడుతుంటంతో ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. ఉపవాసాలప్పుడు ఏం తినాలనేదానిపై కచ్చితంగా దృష్టి సారించాలి. తొమ్మిది రోజులపాటు ఆహారం ఏమి తీసుకోకుండా నిష్టగా ఉపవాసం ఉండి.. తర్వాత ఆహారం తీసుకుంటే దానికి మన శరీరం ఎలా సహకరిస్తుందనేది సందేహమే. అయితే కొత్తగా ఉపవాసం చేసేవాల్లు కొన్ని జాగ్రత్తలు తీసుకుని దేవి నవరాత్రులను నిష్టగా పాటించొచ్చు.


▸ కఠినంగా ఉండే ఉపవాసాలు చేయకపోవడమే మంచిది. అంటే కొంతమంది నీల్లుకూడా ముట్టుకోకుండా వ్రతం చేస్తారు. అయితే కొత్తగా చేసే వాళ్లు అలా చేయడం మంచిది కాదు. ఈ సమయంలో దానిని చేయకపోవడమే ఉత్తమం. ఈ. రోగనిరోదక శక్తిని కాపాడుకోవడం ఎంతో అవసరం. అందుకే మన బాడీని డీ హైడ్రేడ్ కాకుండా చూసుకోవాలి.

▸ పొడి గింజలు పోషక విలువలున్న ఆహారం. అవి మన బాడీకి ఎంతో శక్తినిస్తాయి. ఉపవాసం సమయంలో వీటిని తినొచ్చు. రోజూవారి **మీరు తీసుకునే ఆహారంలో..** బాదం, వాల్నట్, ఎండు ద్రాక్ష వంటివి ఉండేలా చూసుకోండి.

▸ వ్రతం చేసే సమయంలో కుట్టు కేరళ, తమిళనాడులో ఫేమస్ వంటకం) సాయిదానాతో చేసిన పదార్థాలను తీసుకోండి. అందులో ఉండే హై క్యాలరీలు మీకు ఆకలి కాకుండా నిలువరిస్తాయి.

▸ ఆకలేస్తుందేమోననే భయంతో అంతా ఒకేసారి తినేయొద్దు. తక్కువ పరిమాణంలో ఎక్కువ సార్లు తినేలా చూసుకోవడం ఉత్తమం.

▸ సహజ పానీయాలు తీసుకోండి. మజ్జిగ, లస్సీ, షెర్బత్ లేదా పండ్ల రసాల వంటివి తీసుకుంటే బాడీ డీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. అంతే గాక వరీరానికి అవసరమయ్యే వక్తి కూడా అందుతుంది. ❑





## జుట్టుకీ, చర్మానికీ, గ్లిజరిన్ !

**.వర్షాకాలంలో చర్మ పొడిబారడం, జుట్టు మెరుపును కోల్పోవడం చూస్తుంటాం. ఫలితమే.. యాక్నే, అలర్జీ, ఇన్ఫెక్షన్లు, వీటికి గ్లిజరిన్‌తో పరిష్కారం చెప్పేయొచ్చు..**



▸ ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టికి రెండు టేబుల్ స్పూన్ల రోజ్‌వాటర్, అర స్పూను గ్లిజరిన్ కలిపి ముఖానికి పట్టించాలి. 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడంతోపాటు మెరిపిస్తుంది.

▸ అరటిపండు గుజ్జులో స్పూన్ అలొవెరా గుజ్జు, అరచెంచా గ్లిజరిన్, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరిపాలు కలిపి తలకు పట్టించాలి. ఇరవై నిమిషాల తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో కడిగేస్తే సరి. జుట్టును కుదుళ్ల నుంచి చివరి వరకూ తేమనందించి ఆరోగ్యంగా ఉంచుతుంది.

▸ రోజ్‌వాటర్, కొబ్బరినూనె అరకప్పు చొప్పున, అలోవీరా గుజ్జు, బాదం నూనెలను పావు కప్పు చొప్పున తీసుకుని, వీటికి ఒక టేబుల్ స్పూన్ చొప్పున గ్లిజరిన్, ఇ విటమిన్ ఆయిల్ చేరక్చి బాగా కలపాలి. దీన్ని రోజూ రాత్రిపూట మాయిశ్చరైజర్‌గా రాసుకుని చూడండి. చర్మానికి తేమను అందిం చడంతోపాటు యౌవ్వనంగా కనిపించేలానూ చేస్తుంది. ❑

## పిల్లల్లో రేచీకటి

ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 30%** మంది పిల్లలు రేచీకటితో బాధపడుతున్నారు. ఇది విటమిన్ 'ఎ' లోపం వల్ల వస్తుంది. దీన్నే నైట్ బ్లైండ్‌నెస్, నిక్టాలోపియా అని అంటారు. ఇండియాలో ప్రతి ముగ్గురిలో ఒకరు విటమిన్ 'ఎ' లోపంతో బాధపడుతున్నారు.

విటమిన్ 'ఎ' ని రెటినాల్ అంటారు. ఇది కంటి ఆరోగ్యానికి ఇమ్యూనిటీకి, మెటబాలిజమ్‌కి, కణాల వృద్ధికి, చర్మానికి, ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడుతుంది. విటమిన్ 'ఎ' ఎక్కువగా లివర్, పాలు, గ్రుడ్లు, చేపనూనె, మాంసం, క్యారట్స్, గుమ్మడి, చిలగడ దుంపలు, మామిడి, క్యాబేజీ వంటి కూరగాయలు, పాలకూర సోయా, బచ్చలి వంటి ఆకుకూరలు, ఛీజ్, ఆరెంజ్ వంటి పండ్లలో ఉంటుంది.

**కారణాలు :** తల్లిపాలు త్రాగే పిల్లల్లో విటమిన్ 'ఎ' లోపం ఏర్పడుతుంది. అలాగే అన్నంలో కూడా విటమిన్ 'ఎ' తక్కువగా ఉండడం వల్ల ఊడా విటమిన్ లోపం వస్తుంది. పేదరికం వల్ల పోషకాహారలోపం ఏర్పడురతుంది. దగ్గరి దృష్టి లోపం (మయోపియా' ఉన్నవారిలో, సలియాక్ డిసీజ్, క్రోన్స్ డిసీజ్, గియార్డియాసిస్, సిస్టిక్ ఫైబ్రోసిస్, లివర్ సిర్రోసిస్ వంటి వ్యాధులున్నప్పుడు, ప్రెగ్నెన్సీలో విటమిన్ 'ఎ' లోపం ఉన్నప్పుడు, రెటినైటిస్ పిగ్మెంటోసా, యుషర్స్ సిండ్రోమ్ వంటి జెనిటిక్ వ్యాధులున్నప్పుడు పుట్టుకతో విటమిన్ 'ఎ' లోపం వల్ల రేచీకటి వస్తుంది.



**ఇది రెండు రకాలు వస్తుంది.** మైల్డ్ రకం: ఆహారంలో విటమిన్ 'ఎ' లోపంచడం వల్ల వస్తుంది. విటమిన్ 'ఎ' ని ఆహారంలో తీసుకుంటే తగ్గిపోతుంది.

**తీవ్ర రకం :** జెనిటిక్ జీర్ణకోశ లోపాల వల్ల పుట్టుకతో కాని, పుట్టిన 5 సంవత్సరాల లోపు వస్తే ఆహారంతో పాటు మందులు, కంటి అద్దాలు, ఆపరేషన్ ద్వారా కొంత వరకు నయం చేయవచ్చు.

**వ్యాధి లక్షణాలు :** కండ్లు పొడారిపోయి ఏడ్చినా కన్నీళ్ళు రాకపోవడం, చూపు మసకగా ఉండడం, రాత్రిళ్ళు చూపు కన్పించకపోవడం, కంటిలో త్రికోణాకృతిలో గుండ్రటి తెల్లటి బీటాట్ మచ్చలు ఏర్పరడం, కార్నియల్ జిరోసిస్, కెరటోమలేషియా కళ్లను నిరంతరం రుద్దడం, కాంతికి ఎక్కువ సున్నితత్వాన్ని ప్రదర్శించడం, కళ్ళు ఎర్ర బడడం, నీరు కారడం, కనుగ్రుడ్డు అసాధారణ కదలికలు, జుట్టు రాలడం, ఎదుగుదల లోపం జుట్టుపొడిబారి ఉండడం, చర్మం పొడారిపోయి గుల్లలు గుల్లలుగా ఉండడం (జిరోప్తాల్మియా) దురదలు, గాయాలు త్వరగా మానకపోవడం, మొటిమలు వంటి గుల్లలు రావడం, గొంతు, ఛాతీ ఇన్ఫెక్షన్స్ తరుచురావడం, గ్యాస్ట్రో ఎంటిరైటిస్ వల్ల విరేచనాలు, అరుగుదల లోపం వంటి వ్యాధి లక్షణాలు కల్గుతాయి.

**రిస్క్ :** నెలలు నిండకుండా, బరువు తక్కువగా ఉన్న పిల్లలు, దయాబెటిస్, పుట్టుకతో లోపాలున్నవారిలో, దృష్టిలోపాలున్నవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** గొంతు శ్వాసకోశ, చర్మం వ్యాధులు, తరుచు ఇన్ఫెక్షన్స్ రావడం, విరేచనాలు, రోగ నిరోధక శక్తి తగ్గడం, అంధ్యతం, కార్నియల్ అల్సర్‌వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. ❑

# నేడే దాయాదుల సమరం



**అమ్మదాబాద్ నరేంద్రమోడీ స్టేడియంలో ఇండియా -పాకిస్థాన్ మ్యాచ్**

**మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభం**

**మ్యాచ్ వీక్షించనున్న కేంద్రహోం మంత్రి అమిత్‌షా, పలువురు ప్రముఖులు**

**అమ్మాదాబాద్:** వన్డేప్రకంచకప్ 2023లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడేందుకు టీంఇండియా సిద్ధమైంది. ఈమేగా టోర్నిలో భాగంగా శనివారం అహ్మేదాబాద్ వేదికగా భారత్ -పాకిస్థాన్ అమీ తుమీ తేల్చుకోనున్నాయి. మధ్నాహ్నం 2గంటలకు ప్రారంభమయ్యే మ్యూచ్‌కోసం నరేంద్రమోదీ స్టేడియంలో ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. మ్యాచ్ టికెట్లు ఇప్పటికే పూర్తిగా అమ్ముడు పోయాయి. దీంతో ఈహైవోల్టేజ్ మ్యాచ్‌కోసం అభిమానులు ఎంతో అతృతంగా ఎదురుచూస్తు న్నారు. ఇప్పటికే అహ్మేదాబాద్ చేరుకున్న ఇరు జట్లు తమ ప్రాక్టీసు ముమ్మరం చేశాయి. కాగా వన్డే వరల్డ్‌కప్ చరిత్రలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా భారత జట్టు పాకిస్థాన్ చేతిలో ఓటమి చెందలేదు. ప్రపంచకప్‌లో ఇప్పటివరకు ఇరుజట్లు 7సార్లు ముఖాముఖి తలపడగా టీంఇండియానే 7సార్లు విజయం సాధించింది. ఇప్పుడు ఎనిమిదోసారి కూడా పాకిస్తాన్‌ను చిత్తు చేయాలని భారతజట్టు వ్యూహాలు రచిస్తుంది.

**మ్యాచ్ తిలకించన్ను అమిత్‌షా ..పలువురు ప్రముఖులు**


శనివారం అహ్మేదాబాద్ నరేంద్రమోడీ స్టేడియంలో జరిగే ఇండియా -పాకిస్థాన్ మ్యాచ్‌కు కేంద్రహోం శాఖ మంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. దీంతో స్టేడియం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మ్యాచ్ ఆరంభానికి ముందు జరిగే వేడుక లకు తన కుటుంబసభ్యులతో కలిసి హాజరవుతారని తెలుస్తుంది. అలాగే అమిత్‌షా కొడుకు జైషా కూడా బిసిసిఐ కార్యదర్శి హోదాలో ఇందులో పాల్గొం టారు. మ్యాచ్ ప్రారంభం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో సూపర్‌స్టార్ రజినీకాంత్, అమితాబచ్చన్, బ్యాటింగ్ లెజెండ్ సచిన్ టెండుల్కర్‌లు పాల్గొననున్నారు.




## న్యూజిలాండ్ హాట్రిక్ విజయం

### బంగ్లాదేశ్‌పై 8 వికేట్ల తేడాతో గెలుపు

**చెన్నై:** వన్డేవరల్డ్‌కప్‌లో న్యూజిలాండ్ హ్యాట్రిక్ విజయం సాధించింది. ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌ను మట్టికరిపించిన కివీస్ ..రెండో మ్యాచ్‌లో నెదర్లాండ్‌ను చిత్తు చేసింది. తాజాగా బంగ్లాదేశ్‌తో శుక్రవారం నాటి మ్యాచ్‌లో 8వికేట్ల తేడాతో విజయభేరి మోగించింది. బంగ్లాదేశ్ విధించిన 246 పరుగుల లక్ష్యాన్ని రెండు వికెట్లు కోల్పోయి 42,5 ఓవర్లలో ఛేదించింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యచేధనలో కివీస్ బ్యాట్స్‌మెన్ మొదట్లోనే రవీంద్ర (9), నిరాశపరచగా, తర్వాత డెవాన్ కాన్వే (45) పర్వాలేదనిపించారు. ఇక కేన్ విలియమ్స్ (78), మిచెల్ (89) పరుగులతో కివీస్ విజయతీరాలకు చేర్చారు. బంగ్లా బౌలర్లు షకీబ్ అల్ హసన్, ముస్తాఫిజుర్ రెహమాన్ తలా ఓవికెట్ తీశారు.




ఉప్పల్ స్టేడియం వద్ద నామినేషన్‌పత్రాలతో జగన్మోహన్‌రావు ప్యానెల్

## హెచ్‌సిఎ ఎన్నికల్లో జగన్మోహన్‌రావు

## అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు

### మాజీ క్రికెట్ నోయల్ డేవిడ్ సహా వివాదరహితులతో ప్యానెల్

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీ చేసేందుకు అర్శనపల్లి జగన్మోహన్‌రావు, అతడి ప్యానెల్ సభ్యులు నామినేషన్ దాఖలుచేశారు. శుక్రవారం ఉదయం ఉప్పల్ స్టేడియంలో నామినేషన్లు సమర్పించిన అనంతరం జగ న్మోహన్‌రావు తమప్యానెల్‌పేరును ప్రకటించారు. యునై టెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సిఎ ప్యానెల్‌నుంచి అధ్యక్షుడిగా జగన్మోహన్‌రావు, ఉపాధ్యక్షుడిగా పి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.హరినారాయణ, సహాయ కార్యదర్శిగా నోయల్‌డేవిస్ (మాజీక్రికెటర్), కోశాధికారిగా సి.జెశ్రీని వాస్, కౌన్సిలర్‌గా అన్సర్‌ఖాన్ పోటీ చేస్తున్నారు.

**క్రికెట్ అభివృద్ధికోసం ..**

జాతీయ హ్యాండ్‌బాల్ సంఘంలో గ్రూపురాజకీయాలకు, అక్రమాలు, అవినీతికి స్వస్తి చెప్పి తన నాయకత్వ లక్షణాలతో ఆక్రీడావృద్ధికి కృషి చేసిన జగన్మోహన్‌రావు ఇప్పుడు క్రికెట్ పురోగతి కోసం హెచ్‌ఎసిఏ ఎన్నికల సంగ్రామంలో బరిలోకి దిగారు. వివాదాలు ,కోర్టు కేసులతో హెచ్‌సిఏ పరువు మసుకబారుతుండటంతో అసోసియేషన్‌ను గాడిన పెట్టేందుకు దేశ క్రీడారంగంలో ఇప్పటికే తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న జగన్మోహన్‌రావును బిఆర్‌ఎస్ ముఖ్యనేతలే బరిలో దింపినట్లు తెలుస్తుంది.

## ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు

### ఆమోదం తెలిపిన అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ

**న్యూఢిల్లీ :** ఎట్టకేలకు క్రికెట్‌ను ఒలింపిక్స్‌లో చూసే అవకాశం దక్కింది. అయితే వచ్చే ఏడాది (పారిస్) ఒలిపింక్స్‌లో కాకుండా ..లాస్ ఏంజెలెస్ వేదికగా జరగనున్న 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను కూడా చేరుస్తూ అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ(ఐఓసి), నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఆసియా క్రీడల్లో క్రికెట్ విజయవంతం కావడం..చాలా ఏళ్లుగా మెగా ఈవెంట్‌లోనూ ఈక్రీడను చేర్చాలనే డిమాండ్ల నేపథ్యంలో ఐవోసి కమిటీ తాజాగా దీనికి ఆమోద ముద్ర వేసింది.

ఐవోసి ఆమోద ముద్ర వేసిన నిర్ణయాలను ఒలింపిక్ ప్రోగ్రామ్ కమిషన్ (ఓపిసి) సమీక్షించి ఓటింగ్ ద్వారా అధికారికంగా క్రికెట్‌లో చేర్చుతుంది. ఇప్పటికే వరల్డ్‌కప్, ఆసియా కప్, దీంతో ఛాంపియన్స్‌ట్రోఫీ వంటి టోర్నిలను వీక్షించే అభిమానులకు ఒలింపిక్స్ రూపంలో మరో మెగా సంబరం ఆస్వాధించే అవకాశం కలిగినట్లవుతుంది. అయితే టీ20ఫార్మాట్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌తోపాటు బేస్‌బాల్, ఫ్లాగ్‌పుట్‌బాల్, లాక్రోసి, స్కాష్ క్రీడలకు కూడా చోటు కల్పించేందుకు ఆమోదం తెలిపినట్లు ఐవోసి ట్విట్ చేసింది.

## వ్యక్తిగత రుణాలు పెరిగితే ప్రమాదమే..

**ముంబై, అక్టోబరు 13:** భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థలో రిటైల్ అన్‌సెక్యూర్డ్ లోన్‌లు (వ్యక్తిగత రుణాలు) గణనీయంగా పెరుగుతున్నాయి. మితిమీరిన అప్పులివ్వడమే ఇందుకు కారణమని యుబిఎస్ అభిప్రాయపడింది. దేశంలో కరోనా మహమ్మారి తర్వాత కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి తగ్గడంతో, గత కొన్ని నెలల నుంచి దేశీయంగా బ్యాంకులు తమ అన్‌సెక్యూర్డ్ రుణ పోర్ట్‌ఫోలియోలను విపరీతంగా పెంచాయి. ఈ క్రమంలోనే గతవారం భారతీయ రిజర్వ్ బ్యాంకు బ్యాంకింగ్ రంగంలో రిటైల్ అన్‌సెక్యూర్డ్ లోన్‌లు పెరగడం వల్ల ఆర్థిక స్థిరత్వం రిస్క్‌లో పడుతుందన్న ఆందోళననువ్యక్తం చేసింది. కాబట్టి భారత బ్యాంకింగ్ రంగం అన్‌సెక్యూర్డ్ రుణాలపై నియంత్రణను మరింత కఠినతరం చేయాలని యుబిఎస్ సూచించింది. రిటైల్ రుణాలు తీసుకునేవారి సంఖ్య వృద్ధి చెందడమే కాకుండా రిస్క్




కలిగిన ఖాతాదారుల రుణాల వాటా పెరగడం ఎక్కువ ఆందోళన కలిగించే అంశం. ఆర్‌బిఐ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ యేడాది ఆగస్టు 25 నాటికి క్రెడిట్ కార్డుల నుంచి బ్యాంకులకు రావాల్సిన బకాయిలు 2.18 లక్షల కోట్ల రూపాయలుకు పెరిగాయి. గతేడాది ఇదే సమయంలో ఈ బకాయిలు 1.68 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. ఇదే కాలంలో వ్యక్తిగత రుణాల బకాయిలు 26 శాతం పెరిగాయి. వివిధ రకాల రిటైల్ రుణాలు తీసుకున్న వారు 2017-18లో 3.9శాతం ఉండగా, 2022-23లో 9.3శాతానికి చేరిందని యుబిఎస్ పేర్కొంది.

## వాటా తగ్గించుకున్న హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి !

**ముంబై, అక్టోబరు 13:** భారతదేశంలోని మూడవ అతి పెద్ద ఫండ్ హౌస్ అయిన హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్ మెంట్ కంపెనీ లిమిటెడ్ పెర్సి స్టెంట్ సిస్టమ్స్ లిమిటెడ్‌లో 2శాతం కంటే ఎక్కువ వాటా ను విక్రయించ డం ద్వారా 905 కోట్ల రూపాయలు వచ్చినట్లు ఎక్ఛేంజ్ ఫైలింగ్ వెల్లడించింది. ఈ విక్రయం 5 బిలియన్ డాలర్ల పుణెకు చెందిన ఐటి సంస్థలో హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి తన వాటాను 3.06శాతానికి తగ్గించుకుంది. దేశంలోని అగ్ర ఫండ్ మేనేజర్లు జూన్ చివరి నాటికి 35 విభిన్న పథకాల ద్వారా పెర్సిస్టెంట్ సిస్టమ్స్‌లో 23.5శాతానికిపైగా కలిగి ఉన్నారు. మ్యూచువల్ ఫండ్స్ గత సంవత్సరంలో పెర్సి స్టెంట్ సిస్టమ్స్‌లో తమ నికర మొత్తం హోల్డింగ్‌ను పెంచుకున్నాయి. 13 అక్టోబరు 2022 నుంచి కంపెనీ షేరు ధర యేడాది కనిష్టస్థాయి నుంచి 39శాతం పెరిగిఆంది. రూ.3,502 ఉంచి రూ.5,775 పెరిగింది. రాబోయే వారాల్లో పెట్టుబడిదారులు మరింత ప్రాఫిట్ బుకింగ్ ఉండవచ్చు. గత కొన్ని సంవత్స రాలుగా ఫండ్ మేనేజర్‌లలో పెర్సిస్టెంట్ సిస్టమ్స్ అగ్ర ఎంపికగా ఉంది. ఇది సాధా రణ లాభాలను అంది స్తోంది. ప్రస్తుతం కోటాక్ ఎమర్జింగ్ ఈక్విటీ పథకం పెర్సిస్టెంట్ సిస్టమ్స్‌లో 4.36శాతం కలిగి ఉండగా, యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, మోతీలాల్ ఓస్వాల్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్, నిప్పాన్ లైఫ్ ఇండియా ట్రస్టీ లిమిటెడ్, హెచ్‌ఎస్ బిసి స్మాల్ క్యాప్ ఫండ్ 3.42 శాతం, 2.32 శాతం, 1.42శాతం, 1.45శాతం కలిగి ఉన్నాయి. డిసెంబరు 2021లో హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి సంస్థలో 2.06శాతం వాటాను విక్రయించడం ద్వారా ఇదేవిధమైన లాభాలను బుక్ చేసింది. దాని మొత్తం హోల్డింగ్‌ను 5.14శాతానికి తగ్గించింది. హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి జూన్ చివరి నాటికి రూ.5.2లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉంది. సెప్టెంబర్ త్రైమాసికంలో నికరలాభం సంవత్సరానికి 20శాతం పెరిగి రూ.436.5 కోట్లకు చేరుకుంది.




## ఒక్కో షేరుకు ఇన్ఫోసిస్ రూ.18 డివిడెండ్!

**ముంబై, అక్టోబరు 13:** ఇన్ఫోసిస్ అర్హులైన షేర్‌హోల్డర్లకు ఒక్కో షేరుకు రూ.18 చొప్పున డివిడెంట్లు కూడా ప్రకటించింది. 2025 అక్టోబరు 25న రికార్డు డేట్‌గా నిర్ణయించింది. అయితే ఈ విడిడెండ్ ప్రకటనతో బ్రిటన్ పిఎం రిషి సునాక్ సతీమణి అక్షతా మూర్తి సంపద 100కోట్లకుపైగా పెరగనుంది. 2023లో మొత్తం ఇన్ఫోసిస్ డివిడెండ్ కారణంగా ఆమె సందప రూ.138 కోట్ల వరకు పెరగనున్నట్లు తెలుస్తోంది. షేర్‌హోల్డింగ్ ప్యాటర్న్ ప్రకారం చూస్తే ఏప్రిల్-జూన్ త్రైమాసికం వరకు అక్షతా మూర్తి ఇన్ఫోసిస్ లో 3,89,57,096 షేర్లు ఉన్నాయి. ఈమె ఒక ప్రమోటర్ కూడా. స్వయంగా ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తెనే అక్షతా అని తెలిసిందే. ఈ 3 కోట్లకుపైగా షేర్లు ఇన్ఫోసిస్‌లో దాదాపు 1.05 శాతం




వాటాకు సమానం. ప్రస్తుతం కూడా దాదాపు అన్నే షేర్లను ఆమె కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇన్ఫోసిస్ షేరుపై రూ.18 డివిడెండ్ ప్రకటించగా, ఈ లెక్కన అక్షతా మూర్తి సంపద ఏకంగా రూ.70,12,27,728 పెరగనుంది. ఇక 2023 ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో కూడా ఇన్ఫోసిస్ రూ.17.50 చొప్పున డివిడెండ్ ప్రకటన చేసింది. 2023 జూన్ 2నే ఎక్స్ డివిడెండ్ అవగా ఈ పేమెంట్ అప్పటికే అర్హులైన వారికి సంస్థ చెల్లించింది. అప్పటి డివిడెండ్ ప్రకారం అక్షతా 2023 జూన్‌లోనే సుమారు రూ.68 కోట్లు సంపాదించారు. అప్పుడు రూ.68 కోట్లు, ఇప్పుడు రూ.70 కోట్లకు మొత్తం రూ.138 కోట్ల మేర ఆమె కేవలం ఇన్ఫోసిస్ డివిడెండ్‌తోనే సంపాదించడం విశేషం.

## భారత్ టెక్కీలకు యాక్సెంచర్ షాక్

## వాణిజ్యం




**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** టెక్ కంపెనీలు ఉద్యోగుల ఆశలను అడియాశలు చేస్తున్నాయి. ఈ త్రైమాసి కంలో అయినా తమకు మంచి రోజులు వస్తా యని భావించిన టెక్కీల ఆశలు ఆవిరవుతున్నా యి. ఈ క్రమంలోనే టెక్ దిగ్గజం యాక్సెంచర్ 2023లో భారతదేశం, శ్రీలంకలోని టెక్కీలకు వేతన పెంపులను నిలిపివేసింది. దీనికి తోడు వారికి ఇచ్చే బోనస్, ప్రమోషన్లను కూడా నిలిపి వేసింది. చట్టబద్ధంగా తప్పనిసరి చేసిన చోట లేదా క్లిష్టమైన నైపుణ్యం ఉన్న ప్రాంతాల్లో దానికి కట్టుబడి ఉన్న చోట తప్ప మిగిలిన చోట్ల పెంపులు ఉండవని కంట్రీ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ విజ్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్ వెల్లడించింది. ప్రస్తుతం యాక్సెం చర్ కంపెనీకి భారతదేశంలో 3 లక్షల మంది టెక్ ఉద్యోగులు ఉన్నారు. ఈ రంగంలోని కంపెనీలు వ్యాపారంలో ఎదురుగాలిని ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే మార్చి 2023లో దాదాపు 19వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు యాక్సెంచర్ ప్రకటించింది. 2023 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఊహించిన దాని కంటే చాలా సవాలుగా ఉన్న స్థూల వాతావరణాన్ని కంపెనీ అనుభవించింది. కంపెనీ అంచనా వేసిన దానికంటే కంపెనీ వృద్ధిరేటు తక్కువగా ఉన్నట్లు విజ్ వెల్లడించారు. 2024లో కంపెనీ 16యేళ్ల అత్యల్ప వృద్ధి దారిలో నడుస్తోంది. కంపెనీ గ్లోబల్ వార్షిక బోనస్ ఫండింగ్ మా కంపెనీ పనితీరుపై ఆధారపడి ఉంటుందని అజయ్ విజ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పనితీరు కారణంగా ఇది గత యేడాది కంటే తక్కువగా ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. సంస్థ తన ప్రమోషన్లను కూడా తీవ్రంగా తగ్గిస్తుంది. లెవల్ 1 నుంచి 4 వరకు పనిచేస్తున్న ఉద్యోగుల ప్రమోషన్‌లు జూన్ 2024 వరకు వాయిదా వేయ బడ్డాయి. కంపెనీ తీసుకున్న సంచనల నిర్ణయాలు ప్రస్తు తం ఐటికంపెనీలు చూస్తున్న ప్రతికూల వ్యాపార పరిణా మాలకు అద్దం పడుతోంది. ఇప్పటికే దేశీయ టెక్ కంపెనీలు విప్రో, హెచ్‌సిఎల్ టెక్ తమ ఉద్యోగులకు వేతన పెంపులను దాటవేశాయి.

Government of India
Azadi Ka Amrit Mahotsav
G20

"మన దివ్యాంగ సోదరీమణులు మరియు సోదరులకు సమ్మిళిత, న్యాయబద్ధమైన, సులభ సాధ్యమైన భవిష్యత్ అతి త్వరితంగా అందించే దృఢ సంకల్ప దీక్షతో ముందుకు అడుగులు వేస్తున్నాం."
- గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ, భారత ప్రధాని



సామాజిక అధికారిత శిబిరం ద్వారా సాధికారత
ADIP పథకం క్రింద దివ్యాంగజనులకు, సహాయక ప్రత్యేక పరికరాల పంపిణీ

3 వేల మంది లబ్ధిదారులకు శిబిరాల వద్ద ఉచితంగా సహాయ పరికరాల పంపిణీ
భారత ప్రభుత్వమే మొత్తం వ్యయం భరిస్తోంది
శిబిర ప్రాంగణంలో, కొత్త లబ్ధిదారులకు నమోదు చేసుకొనడానికి కూడా అనుకూలంగా సౌకర్యం

14 అక్టోబరు, 2023 | ఉ॥ 11:00 గం॥లకు ప్రారంభం
రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్

ముఖ్య అతిథి
శ్రీ A. నారాయణస్వామి
గౌరవనీయ సామాజిక న్యాయం మరియు సాధికారత స్టేట్ మంత్రివర్యులు

దివ్యాంగజనుల జీవితాల్లో ఉషోదయ పరిణామాలు
ఇంత వరకు 15,000 శిబిరాల నిర్వహణ
26 లక్షల లబ్ధిదారులకు సహాయ సాధనాలు మరియు సహాయక పరికరాల పంపిణీ, 45,000 దివ్యాంగజనులకు మూడు చక్రాల మోటారు వాహనాల ప్రయోజనం
6,000 మందికి పైగా వినికిడి పరికరాల శస్త్ర చికిత్సల అమరిక

CBC 38117/13/0038/2324

adip.disabilityaffairs.gov.in పై దరఖాస్తు చేసుకొని పొందవచ్చును

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.